Published from Ananthapuramu

PRGI NO:APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

అనంతపురము | సంపుటి:03 | సంచిక:25 | బుధవారం | సెప్టెంబరు 17, 2025 | ఎడిటర్: కె.పురుషోత్తమకుమార్ | పేజీలు :12 | వెల: 3 రూ

ANANTHAPURAMU | Vol.No.03 | Issue No.25 | Wednesday | 17 September 2025 | Editor: K.Purushothamakumar | Pages 12 | Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana



## రైతులు బతకొద్దా?

**పంట ధరల పతనంపై వైయస్ జగన్ ఆందోళన కర్నూలులో కిలో ఉల్లి మూడు రూపాయలేనా! రూపాయిన్నరకే కిలో టమోటానా! బాబుగారూ.. మీ రికార్డులు ఇంకెవ్వరికీ సాధ్యం కావు!: వైయస్ జగన్**

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి: :-

ఆంధ్రప్రదేశ్‌లో రైతన్నలు ఎదుర్కొంటున్న సంక్షోభానికి చంద్రబాబు ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణే కారణమని వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్‌రెడ్డి ఉద్ఘాటించారు. కర్నూలులో కిలో ఉల్లి మూడు రూపాయలేనా! రూపాయిన్నరకే కిలో టమోటానా! ఇవేం ధరలు? రైతు అనేవాడు బతకొద్దా? అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. పంటలకు గిట్టుబాటు ధరలు దక్కని పరిస్థితులను ప్రస్తావిస్తూ చంద్రబాబు కూటమి సర్కార్ తీరును వైయస్ జగన్ ఎక్స్ వేదికగా ఎండగట్టారు. 2లో

# ప్రజలకు సంతృప్తి స్థాయిలో సేవలందించాలి

**❍కలెక్టర్లు చూసే దస్త్రాల నాణ్యతను స్వయంగా పరిశీలిస్తానని సీఎం హెచ్చరిక ❍రెండు నెలల్లో 100% ఫైళ్లు ఆన్‌లైన్‌లో ఉండాలని స్పష్టం**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-




ఎన్ని సార్లు చెబుతున్నా రెవెన్యూ శాఖ ప్రజలకు సంతృప్తి స్థాయిలో సేవలు అందించటం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆక్షేపించారు. కలెక్టర్లు చూసే దస్త్రాల క్వాలిటీ ఎంత ఉందో కూడా తనిఖీ చేస్తానని స్పష్టం చేశారు. రెండు నెలల్లో 100 శాతం అన్ని ఫైళ్లు ఆన్‌లైన్‌లో ఉండాల్సిందేనని తేల్చిచెప్పారు. మానుప్యులేషన్ లేకుండా ఫోరెన్సిక్ ఆడిటింగ్ లాంటివి కూడా తీసుకువస్తామని చెప్పారు. నెక్స్ట్ జెన్ టెక్నాలజీ వైపు మనం ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. అవేర్ ద్వారా 42 రకాల సమాచారం కలెక్టర్లకు అందుతోందని గుర్తు చేశారు.ఆర్టీజీ జిల్లా కేంద్రాలు ఆక్టోబరు చివరినాటికి సిద్ధం అవుతాయని తెలిపారు. జిల్లాలోని అత్యుత్తమ పరిశ్రమ, యూనివర్సిటీ, బ్యాంకు లీడ్ పార్టనర్‌గా ఓ ఎకోసిస్టంను తయారు చేయాలని సూచించారు. టెక్నాలజీ అంశాలపై అక్టోబరు నెలలో మంత్రులు, హెచ్‌ఓడీలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నట్లు సీఎం వెల్లడించారు. సీసీటీవీ అనలటిక్స్, ఆర్టీఐహెచ్ పైనా కలెక్టర్ల సదస్సులో చర్చించారు. నవంబరులోగా డేటాలేక్ పూర్తిగా అందరికీ అందుబాటులోకి వస్తుందని తెలిపారు.

☞2వ పేజీలో



## మెడికల్ కాలేజీల విషయంలో వైసీపీ డ్రామా ఆడుతోంది -సీఎం చంద్రబాబు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

మెడికల్ కాలేజీల విషయంలో, వైసీపీ డ్రామా ఆడుతుందని.. సీఎం చంద్రబాబు అన్నారు. కలెక్టర్ల సదస్సులో ఆయన మాట్లాడుతూ.. 1995 నాటికి 650 మెడికల్ సీట్లు మాత్రమే ఉండేవి, నేను ముఖ్యమంత్రి అయ్యాక 1282 మెడికల్ సీట్లు తేగలిగాం. గతంలో జిల్లాకు ఓ వైద్య కళాశాల పెట్టాం. అది వైద్యారోగ్య రంగంలో గేమ్ చేంజర్‌గా మారింది. ప్రతి ఒక్క కిలోమీటరుకు ఒక ఎలిమెంటరీ స్కూల్, ప్రతి 3 కి.మీ. ఒక అప్పర్ ప్రైమరీ స్కూల్, ప్రతి 5 కి.మీ. ఒక హైస్కూల్, ప్రతి మండలంలో ఒక జూనియర్ కాలేజీ, రెవెన్యూ డివిజన్‌కు ఒక ఇంజనీరింగ్ కాలేజీలు పెట్టాం.

☞2వ పేజీలో

# రైతుల పట్ల మొసలికన్నీరు కారుస్తున్న జగన్ రెడ్డి

**❍రైతాంగం అభివృద్ధిపై చిత్తశుద్ధిలేని జగన్ అబద్ధపు సానుభూతి నటన చేస్తున్నాడని మండిపడ్డ మంత్రి అచ్చెన్నాయుడు❍జగన్ పాలనలో రైతులు కన్నీరు మున్నీరయ్యారని వెల్లడి❍జగన్ కు మద్దతు ధర విధానం తెలుసా అంటూ ప్రశ్నించిన మంత్రి అచ్చెన్న❍రైతులకు అండగా నిలబడటం అంటే డ్రామాలు కాదు, క్షేత్ర స్థాయిలో ఫలితాలు చూపించాలని జగన్ పై ధ్వజమెత్తిన మంత్రి అచ్చెన్నాయుడు**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఉల్లి, టమోటా రైతుల దీనస్థితి అంటూ జగన్ రెడ్డి మొసలి కన్నీరు కారుస్తున్నాడని మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రంగా విమర్శించారు. రైతుల కష్టాలు నిజంగా పట్టించుకునే హృదయం జగన్‌కి ఉంటే తన పాలనలోనే రైతులను దోపిడీకి గురి చేయడమేంటి అని ప్రశ్నించారు. రైతుల పట్ల కనీసం చిత్తశుద్ధి లేని జగన్ ఇప్పుడొచ్చి అబద్ధపు సానుభూతి నటన చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉల్లి, టమోటా రైతుల కోసం ప్రత్యేక చర్యలు తీసుకుని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, మద్దతు ధర చెల్లించిందని గుర్తు చేశారు. మద్ధతు ధరలు, రైతుల గురించి మాట్లాడే అర్హత జగన్ కు లేదని అన్నారు. రైతులకు అండగా నిలబడటం అంటే డ్రామాలు కాదు, క్షేత్ర స్థాయిలో ఫలితాలు చూపించడమేనని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. జగన్ పాలనలో రైతులు కన్నీరు మున్నీరయ్యారు... ఇప్పుడు ఆయన కార్చే కన్నీరు మొసలి కన్నీరు తప్ప మరేదీ కాదన్నారు.



ప్రస్తుతం ఉల్లి రైతులను ఆదుకోవడం లేదని జగన్ అబద్ధపు ప్రచారాలు చేస్తున్నాడని, మార్కెట్ లో ధరలు పెరగడం, తగ్గడం అనేది మార్కెట్ డైనమిక్స్ డిసైడ్ చేస్తాయని, ధరలు తగ్గినప్పుడు వ్యవసాయ ఉత్పత్తులకు మద్ధతు ధరను అందించి రైతులకు న్యాయం చేస్తామని, ధరలు పెరిగినప్పుడు సబ్సీడి రూపంలో వినియోగదారులకు సరసమైన ధరలలో ఉత్పత్తులను అందచేస్తామని తెలిపారు. 2025 లో ఉల్లి ధరలు పతనమవుతున్నాయని ముందస్తు అంచనా వేసి క్వాలిటీతో సంబంధం లేకుండా 1200 మద్ధతు ధరను ప్రకటించామని తెలిపారు. తొలుత మార్క్‌ఫెడ్ ద్వారా ప్రభుత్వమే ప్రత్యక్షంగా రైతులకు ఉల్లి క్వింటాకు 1200 చెల్లించి కొనుగోలు చేసి రైతుబజార్ల ద్వారా అమ్మకాలు చేయడం జరిగిందన్నారు.

## 'ఆరోగ్యశ్రీ' బకాయిలు చెల్లించకుండా కుట్రలు ఎందుకు?..ప్రభుత్వంపై షర్మిల ఫైర్

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆసుపత్రులకు చెల్లించాల్సిన రూ.2,500 కోట్ల బకాయిలను చెల్లించకుండా ఆరోగ్యశ్రీ ఆరోగ్య పథకాన్ని అణగదొక్కిందని APCC చీఫ్ YS షర్మిల ఆరోపించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని ఉద్దేశపూర్వకంగా నిర్వీర్యం చేస్తోందని, పేదల ఆరోగ్య సంజీవనిగా ఉన్న ఈ పథకాన్ని "అనారోగ్యశ్రీ"గా మార్చిందని షర్మిల ఆరోపించారు. నెట్‌వర్క్ ఆసుపత్రులకు గత ఒకటిన్నర సంవత్సరాలుగా దాదాపు రూ.2,500 కోట్ల బకాయిలను ప్రైవేట్ ఆసుపత్రులకు వదిలేసి రాష్ట్ర ప్రభుత్వం ఇంత గొప్ప పథకాన్ని పక్కదారి పట్టించిందని షర్మిల ఆరోపించారు.

ఈ బకాయిలు పథకాన్ని నిష్ఫలం చేసే కుట్రలో భాగమని, దాని స్థానంలో సార్వత్రిక బీమాను ప్రవేశపెట్టడం ప్రజలను మోసం చేయడమేనని ఆమె ఆరోపించారు. ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య బీమాను హామీ ఇచ్చారని గుర్తుచేసుకున్న షర్మిల, ఇప్పుడు దానిని రూ.2.5 లక్షలకు తగ్గించారని, కేవలం 10 శాతం కుటుంబాలకు మాత్రమే ఇది వర్తిస్తుందని ఆరోపించారు. గతంలో ప్రైవేట్ బీమాను అమలు చేసిన 18 రాష్ట్రాల్లో 16 రాష్ట్రాలు తిరిగి ప్రభుత్వ ట్రస్ట్ మోడల్‌కి మారాయని,

☞2వ పేజీలో

## అమరావతిలో జనవరి కల్లా రెండు క్వాంటం కంప్యూటర్ల ఏర్పాటు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-




అమరావతి క్వాంటం వ్యాలీలో ఐబీఎం సంస్థ వచ్చే జనవరి కల్లా రెండు క్వాంటం కంప్యూటర్లు ఏర్పాటు చేయనుందని, 2027 నాటికి మరో మూడు కంప్యూటర్లు ఏర్పాటు చేస్తోందని రాష్ట్ర ఐటీ మరియు ఆర్టీజీ శాఖల కార్యదర్శి భాస్కర్ కాటంనేని వెల్లడించారు. సచివాలయంలో జరుగుతున్న జిల్లా కలెక్టర్ల సదస్సు రెండవ రోజు ఆయన అమరావతి క్వాంటం వ్యాలీ ఏర్పాటుకు సంబంధించి ప్రజంటేషన్ ఇచ్చారు. గ్లోబల్ క్వాంటం డెస్టినేషన్‌గా ఏపీని మార్చాలనే దిశగా పనులు చేపడుతున్నామన్నారు. ఇందుకోసం రెండు దశలుగా రోడ్ మ్యాప్ రూపొందించుకుని ముందుకెళుతున్నామన్నారు. 2030 కల్లా అమరావతి క్వాంటం వ్యాలీ నుంచి ఏటా 5వేల కోట్ల మేర క్వాంటం హర్డ్‌వేర్ ఎగుమతులను సాధించాలన్నదే లక్ష్యమని, దీంతో పాటు ఏటా 5 వేల మందికి క్వాంటం కంప్యూటింగ్‌లో నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నామని తెలిపారు. రూ.వెయ్యి కోట్ల ప్రోత్సహకాలతో క్వాంటం వ్యాలీలో కనీసం 100 అంకుర సంస్థలు (స్టార్టప్‌లు) ఏర్పాటు చేయాలనేది సంకల్పమన్నారు. క్వాంటం వ్యాలీ రాకతో రాష్ట్రంలో విప్లవాత్మక మార్పులు వస్తాయన్నారు.

☞2వ పేజీలో

## దసరా సెలవులు ప్రకటించిన ప్రభుత్వం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

తెలుగు రాష్ట్రాల ప్రజలకు దసరా అతి పెద్ద పండగ. ఈ పండుగ ఎప్పుడెప్పుడు వస్తుందా? ఎప్పుడెప్పుడు సెలవులు ఇస్తారా అని స్కూల్ విద్యార్థులు ఎంతగానో ఎదురు చూస్తుంటారు. వారే కాదు ఉద్యోగులు సైతం చాలా వెయిట్ చేస్తుంటారు.ఈ క్రమంలో వారికి ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. పాఠశాలలకు దసరా సెలవులపై అధికారికంగా ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు ఈ నెల 24 నుంచి వచ్చే నెల అక్టోబర్ 2 వరకు దసరా సెలవులను ప్రకటించింది. మొత్తం 9 రోజుల పాటు స్కూల్ విద్యార్థులకు దసరా సెలవులు ఇచ్చారు.ఇటు తెలంగాణలోనూ ఈ నెల 21 నుంచి అక్టోబరు 3 వరకు దసరా సెలవులు ప్రకటించారు. అధికారికంగా మొత్తం 13 రోజులపాటు పండగ సెలవులిచ్చారు. వచ్చే నెల 4న స్కూల్స్ తిరిగి ప్రారంభం కానున్నాయి.

# 19న వైసిపి ఛలో మెడికల్ కాలేజీ


**❍వైయస్ఆర్ విద్యార్థి, యువజన విభాగాల ఆధ్వర్యంలో కార్యక్రమం ❍వైయస్ఆర్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా పిలుపు**

ప్రజాభూమిప్రతినిధి,తూర్పుగోదావరి జిల్లా:



దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు వారికి అమ్ముకునేందుకు ప్రయత్నం చేస్తున్న చంద్రబాబు ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఈ నెల 19న ఛలో మెడికల్ కాలేజీ కార్యక్రమం చేపడుతున్నట్లు వైయస్ఆర్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా వెల్లడించారు. వైయస్ఆర్‌సీపీ యువజన విభాగం, విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో తలపెడుతున్న ఈ ఆందోళన కార్యక్రమంలో యువకులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా పిలుపునిచ్చారు. మంగళవారం రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్‌లో ఉన్న ఎంపీ మిథున్‌రెడ్డితో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, వైయస్ఆర్‌సీపీ నేతలు, మాజీ ఎమ్మెల్యేలు జక్కంపూడి రాజా, కాటసాని రాంభూపాల్‌రెడ్డి, తదితరులు ములాఖత్ అయ్యారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. జక్కంపూడి రాజా మాట్లాడుతూ..దేశ చరిత్రలో గతంలో ఏ రాష్ట్ర ప్రభుత్వమూ చేయని విధంగా ఏకంగా రూ.8,500 కోట్లతో 17 మెడికల్ కాలేజీల నిర్మాణానికి వైయస్.జగన్ శ్రీకారం చుడుతూ ... ఒకే సంవత్సరం ఐదు ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ఒకే రోజు ప్రారంభిం చారని తెలిపారు. విజయనగరం, రాజ మండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల ఐదు మెడికల్ కాలేజీలను ఒకే రోజు ప్రారంభించిన ఘనత వైయస్ జగన్‌కే దక్కుతుందన్నారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా 17 కొత్త మెడికల్ కాలేజీలను

☞2వ పేజీలో



## నేడు పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఆంధ్రప్రదేశ్‌లో నేడు పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ముఖ్యంగా నాలుగు జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.వివరాల్లోకి వెళితే, రేపు కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ జిల్లాల ప్రజలు, ముఖ్యంగా రైతులు, పశువుల కాపరులు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు.

☞2వ పేజీలో

## హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలను వణికించిన 'క్లౌడ్ బరస్ట్'

**❍హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌ను ముంచెత్తిన భారీ వర్షాలు❍కొండచరియలు విరిగిపడి హిమాచల్‌లో ముగ్గురు దుర్మరణం❍వరద నీటిలో కొట్టుకుపోయిన 20కి పైగా బస్సులు, ఇతర వాహనాలు❍ధ్వంసమైన రోడ్లు, ఇళ్లు, దుకాణాలు.. అస్తవ్యస్తమైన జనజీవనం❍సీఎంలతో మాట్లాడిన ప్రధాని మోదీ, అమిత్ షా.. సహాయక చర్యలు ముమ్మరం❍ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రులు, అధికారులు**



హిమాచల్ ప్రదేశ్: ఉత్తర భారతంలోని హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలను క్లౌడ్ బరస్ట్ వణికించింది. సోమవారం రాత్రి నుంచి మంగళవారం తెల్లవారుజాము వరకు కురి సిన కుండపోత వర్షాలు, ఆకస్మిక వరదలు ఈ రెండు రాష్ట్రాల్లో తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. ఈ ప్రకృతి బీభత్సానికి హిమాచల్ ప్రదేశ్‌లో ముగ్గురు మృతి చెందగా, రెండు రాష్ట్రాల్లోనూ భారీ ఆస్తి నష్టం సంభవించింది. వంతెనలు, రోడ్లు కొట్టుకుపోవడంతో రవాణా వ్యవస్థ స్తంభించి, జనజీవనం పూర్తిగా అస్తవ్యస్తమైంది.హిమాచల్ ప్రదేశ్‌లోని మండీ జిల్లాలో ఈ వర్షాల ప్రభావం అత్యంత తీవ్రం గా ఉంది. జిల్లాలోని నిహ్రీ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడి ఒక ఇంటిపై పడటంతో ముగ్గురు అక్కడికక్కడే మరణించారని, మరో ఇద్దరిని సహాయక బృందాలు సురక్షితంగా కాపాడాయని జిల్లా ఎస్పీ సాక్షి వర్మ తెలిపారు. ఇక ధర్మపూర్ పట్టణంలోని బస్ స్టాండ్ పూర్తిగా వరద నీటిలో మునిగిపోయింది.

☞2వ పేజీలో

ప్రజాభూమి

బుధవారం ,సెప్టెంబరు 17, 2025



# సంపాదకీయం

## రేవంత్@పదేళ్ల సీఎం.. ఇదే జరగనుందా?

'ఆశ' ఒక్కటే సరిపోదు. దానికి 'ఆశయం' తోడు కావాలి. అందుకు తగ్గట్లుగా అదే పనిగా ప్రయత్నిస్తూ ఉండాలి. వీటితో పాటు కాలం కలిసి రావాలి. అప్పుడు మాత్రమే అనుకున్న ఆశ నెరవేరుతుంది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత నుంచి సందర్భం వచ్చిన ప్రతిసారీ పదేళ్ల ముఖ్యమంత్రి కలను ఆవిష్కరిస్తూనే వచ్చారు. మిగిలిన వారికి భిన్నంగా ఆయన పదేళ్ల పాటు మాత్రమే మాట్లాడటం చూసినప్పుడు లక్ష్యాన్నివాస్తవరూపంలో చూసిన కోణం కనిపిస్తుంది. మాంచి స్వింగ్ లో ఉన్న ప్రతి ఒక్క అగ్రనేత.. తాము అధికారంలో పాతికేళ్లు.. ఇరవైఏళ్లు ఇలా చెప్పుకునేళ్లే కానీ.. పదేళ్లు మాత్రమే అని చెప్పినోళ్లు చాలా తక్కువ మంది కనిపిస్తారు. ఆ కోవ లోకే చెందుతారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.భారీ పోటీ.. అంతకు మించిన ప్రతికూలతల నడుమ ముఖ్యమంత్రి కుర్చీని సొంతం చేసుకున్న తర్వాత కూడా రేవంత్ కు సవాళ్లు ఎదురుకావటం తగ్గలేదు. రాజకీయ ప్రత్యర్థులు ప్రతిపక్షంలోనే కాదు స్వపక్షంలో ఉన్నప్పటికి దడవకుండా.. తాను అనుకున్నది అనుకున్నట్లుగా ఎజెండాను అమలు చేస్తూ పాలన సాగిస్తున్నారు. తన మీదా.. తన ప్రభుత్వం మీదా జరిగే ప్రచారాల్ని ఎప్పటికప్పుడు ఎదు ర్కొంటూ ముందుకు వెళుతు న్నారు. ఒక్కొక్క అవాంతరాల్ని అధిగ మిస్తూ.. పదేళ్ల ముఖ్య మంత్రిగా వ్యవహరించేందుకు అవసరమైన గ్రౌండ్ ను ప్రిపేర్ చేసుకుంటున్నారు రేవంత్. మొన్నటివరకు పదేళ్ల ముఖ్యమంత్రి అన్న మాటను ప్రత్య ర్థుల సంగతి తర్వా త.. సొంత పార్టీలోనూ తమ నవ్వులతో సమా ధానం ఇచ్చిన పరిస్థితి. అయినప్పటికీ వాటిని పట్టించుకోకుండా తాను అనుకున్నది అనుకున్నట్లుగా చేసుకుపోయారు సీఎం రేవంత్. కొన్ని సమయాల్లో మార్పునకు కాలానికి మించిన దివ్య ఔషధం ఉండదు. ఆ మాట నూటికి నూరుపాళ్లు నిజమని నిరూపిం చారు. పార్టీలో తన పట్ల విముఖత ఉన్నోళ్లు.. తనను అంతర్గతంగా వ్యతిరేకించే వారిలో ఒక్కొక్కరిని దారిలోకి తెచ్చుకోవటంలో రేవంత్ విజయం సాధించారనే చెప్పాలి. మంత్రులకు తగిన స్వేచ్ఛను ఇవ్వటం.. ఎవరికి వారిని వారి శాఖల్ని స్వతంత్ర్యంగా నిర్వహించుకునే అవకాశంతో పాటు.. మరీ అవసరమైతే తప్పించి వేలు పెట్టకుండా తీసుకున్న జాగ్రత్తలు రేవంత్ కు కలిసి వచ్చేలా చేశాయని చెప్పాలి. రూ.1200 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల నేపథ్యంలో ఉన్నత విద్య కాలేజీలకు నిరవధిక బంద్ ను ప్రకటించిన సంస్థల్ని సోమవారం రాత్రి నాటికి బంద్ నుంచి వెనక్కి తగ్గేలా చేశారు. వారికి ఇవ్వాల్సిన రూ.1200కోట్లలో రూ.600 కోట్లు వారంలో.. మరో రూ.600కోట్లు దీపావళి నాటికి తీర్చేసే ఫార్ములాకు కాలేజీ యాజమాన్యాలు ఒప్పుకోవటంతో బంద్ విజయవంతంగా ముగిసింది. కేవలం రెండు రోజుల వ్యవధిలో ముగిసిన ఈ వ్యవ హారంలో రేవంత్ కు వ్యతిరేకంగా వ్యవహరించేవారు లేకపోలేదు.కళాశాలల బంద్ ఎపిసోడ్ ను చూస్తే.. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.. మంత్రులు శ్రీధర్ బాబు.. ఉత్తమ్ కుమార్ రెడ్డి మినహా తాను సీన్లోకి రాకుండా ఇష్యూను క్లోజ్ చేసేయటం కనిపిస్తుంది. నిజానికి ఇంతటి స్వేచ్ఛను ఏ ముఖ్యమంత్రి మంత్రులకు ఇవ్వరు. ఆ విషయాన్ని మంత్రివర్గ సహచరులు కూడా అర్థం చేసుకుంటున్న పరిస్థితి. తమలో తాము కొట్టుకొని చేతిలోని అధికారాన్ని చిందరవందర చేసుకునే కన్నా.. సీఎంకు తమ పూర్తి మద్దతు ఇస్తే సరిపోతుందన్న లెక్కకు పలువురు మంత్రులు వచ్చినట్లుగా తెలుస్తోంది ఇలా ఒకటి తర్వాత ఒకటిగా ఎదురయ్యే సవాళ్లను.. చిక్కుముడులను ఒక్కొక్కటిగా విప్పుతూ.. ప్రతి సందర్భంలోనూ కొందరిని తనకు సానుకూలంగా ఉండేలా మార్చుకుంటున్న రేవంత్ తీరు చూస్తే.. ఆయన కంటున్న పదేళ్లు ముఖ్యమంత్రి పదవికి అవసరమైన గ్రౌండ్ ను బలంగా నిర్మించుకుంటున్నట్లు చెప్పాలి.



ఓవైపు ప్రత్యర్థుల్ని నియంత్రిస్తూ.. మరోవైపు కేంద్రంతో కావాల్సిన పనుల్ని వెంటబడి చేయించుకుంటూనే. అవకాశం వచ్చిన ప్రతి సందర్భంలోనూ పార్టీ లైన్ కు తగ్గట్లు కేంద్రంలోని పెద్ద తలకాయలపై మాటల దాడి చేయటం.. ఇన్ని చేస్తూనే పార్టీ అధినాయకత్వానికి విశ్వాసపాత్రుడిగా నడుస్తూ.. రాష్ట్రంలోని రాజకీయ పరిణామాలను తనకు అనుకూలంగా మార్చుకుంటున్న వైనం చూస్తే.. రేవంత్ షురూచేసిన పదేళ్ల సీఎం ఆపరేషన్ సక్సెస్ అయ్యేందుకుర అన్ని అవకాశాలు ఉన్నాయన్న మాట వినిపిస్తోంది. ఎవరిని వదలకుండా.. ఎవరికి దూరం కాకుండా అందరికి అందుబాటులో ఉంటూ.. తన ఎజెండా ప్రకారం ముందుకు వెళుతున్నారు. ఇదంతా చూస్తే..తెలంగాణ ముఖ్యమంత్రి పదవి పక్కన రేవంత్ పేరు అంచనాలకు మించిన కాలం కొనసాగే అవకాశం ఉందని చెప్పక తప్పదు.

# ప్రజలకు సంతృప్తి స్థాయిలో సేవలందించాలి

మొదటిపేజీ తరువాయి

వచ్చే కలెక్టర్ల సదస్సు నాటికి జిల్లాలు ఎక్కడ ఇంప్రూవ్ చేసుకోవాలో కూడా రియల్ టైమ్‌లోనే చెప్పేలా వ్యవస్థ ఉండాలని దిశానిర్దేశం చేశారు.బ్యాండ్ విడ్త్‌లేని సమయం నుంచి అత్యధిక బ్యాండ్ విడ్త్‌తో పనిచేసే సమయం వచ్చిందని గుర్తు చేశారు. క్వాలిఫికేషన్ కలిగిన యువ అఖిల భారత సర్వీసు అధికారుల సేవల్ని వినియోగించుకుంటామని వివరించారు.

ఏపీలో టెక్నాలజీ ఎకో సిస్టం క్రియేట్ చేసేందుకు ఐదుగురు యువ అధికారులను నియమించామని తెలిపారు. లాస్ట్ మైల్ వరకూ ప్రయోజనాలు అందేలా టెక్నాలజీ వినియోగించాలని సూచించారు. వచ్చే రెండేళ్లలో ఈ ఫలితాలను కూడా అందుకోవచ్చునని తెలిపారు.ప్రభుత్వ శాఖలు అందించే వివిధ సేవలకు సంబంధించి సర్వీస్ రేటింగ్ చేస్తున్నామని, అన్ని ప్రభుత్వ సేవల్ని రేటింగ్ చేయాలని నిర్ణయించిన్నట్లు వెల్లడించారు. ఐటీ, క్వాంటం వ్యాలీ, వాట్సప్ గవర్నెన్స్, డేటా లేక్, ఆర్టీజీఎస్ లెన్స్, అవేర్ 2.0 అంశాలపై సమీక్ష నిర్వహించారు.

జనవరి నుంచి చెత్త ఎక్కడా కనిపించకూడదు: కలెక్టర్ల సదస్సులో స్వచ్ఛాంధ్ర, అటవీ, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. జనవరి నుంచి చెత్త అనేది ఎక్కడా కనిపించకూడదని స్పష్టం చేశారు. స్వచ్ఛభారత్ కోసం ఏ జిల్లాలో పైలట్ ప్రాజెక్టు చేపట్టినా, అది రాష్ట్రమంతా వర్తింపచేయండని సూచించారు. ఏటి కొప్పాక, కొండపల్లి బొమ్మలు మన సంస్కృతీ సంప్రదాయం, ఆ వృక్షాలు పెంచడానికి కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఎన్ఆర్ఈజీఎస్ కింద ఘన వ్యర్థాల షెడ్లు నిర్మాణానికి కేంద్రానికి లేఖ రాయాలని నిర్ణయించారు.గిరిజన, వెనకబడిన ప్రాంతాల్లో వెదురుతో చేసే ఉత్పత్తుల కోసం ఓ కార్యక్రమాన్ని రూపొందించాలని తెలిపారు. వెదురు ఉత్పత్తులు చేసేవారికి వెదురును సరఫరా చేసేలా చూడాలని కలెక్టర్లకు సూచించారు. చేతివృత్తులు, కులవృత్తులు దెబ్బతినకుండా కాపాడాలన్నారు. సీసీ రోడ్ల నిర్మాణం సమయంలో కాలువల కోసం మళ్లీ తవ్వకుండా పైపులైన్లు పెట్టేలా ఎస్ఓపీ చేయాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అర్బన్ సౌకర్యాలతో మోడల్ పంచాయతీలుగా తీర్చిదిద్దండని ఆదేశించారు. రూరల్ ఏరియా అర్బన్ సౌకర్యాలతో ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్నారు.స్వచ్ఛత అంటే క్లీన్లీనెస్ ఒక్కటే కాదని, ప్రజల ఆలోచన కూడా మారాలన్నారు.

స్వచ్ఛతాహీ సేవ సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 2వ తేదీ వరకూ చేపట్టాలని తెలిపారు. సర్క్యులర్ ఎకానమీ పాలసీలు జరగాలన్నారు. ఐదు జోన్లలో ఐదు సర్క్యులర్ ఎకానమీ పార్కులు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. రాష్ట్రంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సీసీరోడ్లు ఉన్నా డ్రెయిన్లు సరిగ్గా లేవని, మేజిక్ డ్రైన్ల నిర్మాణం చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రాంగణాలు శుభ్రంగా ఉండేలా కలెక్టర్లు చూసుకోవాలని సీఎం సూచించారు. నెట్ జీరో, వేస్ట్ టూ వెల్త్ కాన్సెప్టుతో పని చేయాలన్నారు. 2029కి 39 శాతానికి 2047కి 50 శాతానికి గ్రీన్ కవర్ చేరుకోవాలని ఆదేశించారు.

## 19న వైసిపి ఛలో మెడికల్ కాలేజీ

మొదటిపేజీ తరువాయి

సుమారు రూ.8500 కోట్ల ఖర్చుతో నిర్మించేందుకు సంకల్పిం చారని, అందులో భాగంగా రెండో దశ కింద 2024-25లో పాడేరు, మార్కాపురం, మదనపల్లి, ఆదోని, పులివెం దుల లోనూ, మూడో దశ కింద 2025- 26 విద్యాసంవత్సరం నాటికి పిడుగురాళ్ల, అమలా పురం, బాపట్ల, పెనుగొండ, నర్సీ పట్నం, పాలకొల్లు, పార్వతీపురం లలో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని నిర్ణ యిం చారని చెప్పారు. విద్యా భద్రతతో పాటు, ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించా లన్న లక్ష్యంతో వైయస్ జగన్ అడుగులు వేశారని, ఇవి కేవలం కాలేజీలు మాత్రమే కాదు, ప్రజల ఆరోగ్య భవిష్యత్ దిశగా వేసిన అడుగులగా రాష్ట్ర ప్రజలందరూ భావించారని పేర్కొ న్నారు. ప్రతి వైద్య కళాశాలను 50 ఎకరా లకు పైగా విస్తీర్ణంలోనే ఏర్పాటు చేయడంతో పాటు ఒక్కో కాలేజీ నిర్మాణానికి రూ.500 కోట్లు అంచనా వ్యయంగా నిర్ణయించామని వివరించారు. వైద్య ఆరోగ్య రంగంలో ఇంత గొప్ప ఆలోచన చేస్తే.. దీనిమీద కూటమి పార్టీలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడ్డం దారుణంగా ఉందన్నారు. ఈ కాలేజీలకు సంబంధించిన ఫండ్ టై అప్ కూడా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పూర్తి చేసిందని గుర్తు చేశారు. మిగిలిన పనులు పూర్తి చేయలేక చంద్రబాబు ప్రభుత్వం వీటిని ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టే ఆలోచన చేయడం దుర్మార్గమన్నారు. ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడుతున్నామని, ఈ నెల 19న తలపెట్టిన ఛలో మెడికల్ కాలేజీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జక్కంపూడి రాజా కోరారు.

## నేడు పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు

మొదటిపేజీ తరువాయి

ఇదే సమయంలో, రాష్ట్రంలోని మరో 17 జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడొచ్చని ఆయన పేర్కొన్నారు. అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో పిడుగులతో కూడిన జల్లులు పడేందుకు ఆస్కారం ఉందన్నారు. మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు చెట్ల కింద, బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని అధికారులు సూచించారు.

## హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలను వణికించిన 'క్లౌడ్ బరస్ట్'

మొదటిపేజీ తరువాయి

వరద ప్రవాహానికి 20కి పైగా ప్రభుత్వ బస్సులు, ఇతర వాహనాలు కొట్టుకుపోయాయని, సమీపంలోని వర్క్‌షాప్‌లు, పంప్ హౌస్‌లు, దుకాణాలు కూడా ధ్వంసమయ్యాయని ఉప ముఖ్యమంత్రి ముఖేశ్ అగ్నిహోత్రి ఫేస్‌బుక్‌లో పేర్కొన్నారు. అటు రాజధాని సిమ్లాలోనూ పలుచోట్ల కొండచరియలు విరిగిపడటంతో ప్రధాన రహదారులు మూసుకుపోయాయి.ఇక, ఉత్తరాఖండ్‌లోనూ పరిస్థితి భిన్నంగా ఏమీ లేదు. ముఖ్యంగా రాజధాని డెహ్రాడూన్‌లోని సహస్రధార, రాయ్‌పూర్, మాల్దేవతా ప్రాంతాలు అతలాకుతలమయ్యాయి. సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి సహస్రధార నది ఉప్పొంగి ప్రవహించడంతో హోటళ్లు, దుకాణాల్లోకి వరద నీరు, బురద చేరి తీవ్ర నష్టం వాటిల్లింది. మాల్దేవతా ప్రాంతంలో ఏకంగా 100 మీటర్ల పొడవైన రోడ్డు వరద ప్రవాహానికి పూర్తిగా కొట్టుకుపోయింది. దీంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.ప్రకృతి విపత్తుపై రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు వేగంగా స్పందించాయి. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి మంగళవారం ఉదయం ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించి, అధికారులతో సమీక్షించారు. సహాయక చర్యలు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయని, రహదారులను పునరుద్ధరించే పనులు ముమ్మరం చేశామని ఆయన తెలిపారు. సహస్రధార నదిలో చిక్కుకుపోయిన ఐదుగురిని రాష్ట్ర విపత్తు స్పందన దళం (ఎస్డీఆర్ఎఫ్), పోలీసులు కలిసి రక్షించారని వెల్లడించారు.మరోవైపు, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా మంగళవారం ఉదయం ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామితో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కేంద్రం నుంచి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం రెండు రాష్ట్రాల్లోనూ సహాయక బృందాలు నిరంతరాయంగా పనిచేస్తున్నాయి.

## 'ఆరోగ్యశ్రీ' బకాయిలు చెల్లించకుండా కుట్రలు ఎందుకు?

మొదటిపేజీ తరువాయి

ఇది ఒక భారాన్ని మాత్రమే సృష్టించిందని, ప్రయోజనం కాదని అంగీకరించాయని APCC చీఫ్ గమనించారు. ఆరోగ్యశ్రీని ప్రైవేట్ బీమాతో అనుసంధానించే చర్యను ఎన్డీఏ సంకీర్ణ ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని, ఆసుపత్రులకు రూ.2,500 కోట్ల బకా యిలను చెల్లించాలని, నిరంతరాయంగా ఆరోగ్య సేవలను నిర్ధారించాలని ఆమె డిమాండ్ చేశారు.

## మెడికల్ కాలేజీల విషయంలో వైసీపీ డ్రామా ఆడుతోంది

మొదటిపేజీ తరువాయి

ఇది విద్యా రంగంలో మా ప్రభుత్వం ముద్ర.ఇప్పుడు కొంత మంది తయారు అయ్యారు. మెడికల్ కాలేజీలకు వీళ్ళు ఖర్చు చేసింది, కేవలం 5 శాతం నిధులు మాత్రమే. 5% ఖర్చు చేసి మొత్తం కట్టేశాం అని చెప్తున్నారు. గతంలో వాళ్ళు 50% సీట్లు ఫ్రీ పెట్టారు, ఇప్పుడు కూడా అదే కొనసాగుతుంది. పీపీపీ విధానంలో చేపట్టే మెడికల్ కాలేజీల్లో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలే కొనసాగుతాయి. ఒక పీరియడ్ ఆఫ్ టైం తరువాత, అది ప్రభుత్వ ఆస్తి అవుతుంది. దీన్ని కొందరు రాజకీయం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు.

## రైతులు బతకొద్దా?

మొదటిపేజీ తరువాయి

చంద్రబాబుగారూ.. పంటలకు ధరల పతనంలో మీరు సాధించిన రికార్డులు ఇంకెవ్వరికీ సాధ్యం కావు. కర్నూలులో కిలో ఉల్లి మూడు రూపాయలేనా! రూపాయిన్నరకే కిలో టమోటానా! ఇవేం ధరలు? రైతు అనేవాడు బతకొద్దా?. కొన్ని వారాలుగా రైతులు లబోదిబో మంటున్నా మీరు కనికరం కూడా చూపడంలేదు కదా? ఒక ముఖ్యమంత్రిగా ఉంటూ రైతులను ఆదుకోవడంలో ఇంత నిరక్ష్యం చూపుతారా? ఇక ప్రభుత్వం ఉండికూడా ఏం లాభం? ప్రజలు, రైతులు కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకోని ప్రభుత్వం ఉన్నా లేనట్టేకదా?.. క్వింటా ఉల్లిని రూ.1,200కు కొనుగోలు చేస్తామంటూ మీరు ప్రకటనల మీద ప్రకటనలు చేశారు. కానీ తూతూమంత్రంగా చేసి, అదే కర్నూలు మార్కెట్లో వేలం వేయించారు. ఎవ్వరూ కొనడం లేదు, ఏమీ చేయలేమన్న అభిప్రాయాన్ని కలిగించడానికి మీరు చేసిన ప్రయత్నం కాదా ఇది?. ఉల్లికి అసలు ధరే లేకపోతే ఇప్పుడు బిగ్ బాస్కెట్, ఇతరత్రా స్టోర్ లో ఆన్‌లైన్‌లో నెట్లోకి వెళ్లి చూస్తే స్టోర్‌లో కిలో రూ.29 నుంచి రూ.32కు ఎలా అమ్ముతున్నారు? రైతు బజార్లో కూడా కిలో రూ.25లకు తక్కువ అమ్మడం లేదు కదా? మరి రైతులకు ఎందుకు ధర రావడం లేదు? మీ తప్పు కాదా చంద్రబాబుగారూ? ఇంత జరుగుతున్నా రైతులను ఆదుకోవడానికి మీరు కనీసం దృష్టిపెట్టకపోడం అన్యాయం. అటు టమోటా ధరలు కూడా దారుణంగా పడిపోయినా పట్టించుకోవడం లేదు. కొనేవారు లేక పంటలను రోడ్డుమీదే పారబోస్తున్నారు. చంద్రబాబు గారూ..తక్షణం రైతుల పంటలను కొనుగోలుచేసి వారికి అండగా నిలబడి మానవత్వాన్ని చూపండి అంటూ వైయస్ జగన్ ట్వీట్ చేశారు.

## అమరావతిలో జనవరి కల్లా రెండు క్వాంటం కంప్యూటర్ల ఏర్పాటు

మొదటిపేజీ తరువాయి

వైద్య ఆరోగ్యం, బీమా, ఫైనాన్స్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్, మెటీరియల్ సైన్స్ అండ్ కెమిస్ట్రీ, ఆప్టిమైజేషన్ అండ్ లాజిస్టిక్స్, క్లైమేట్, ఎనర్జీ అండ్ ఎన్విరాన్‌మెంట సహా మొత్తం 14 రంగాల్లో క్వాంటం కంప్యూటింగ్ లాగర్థమ్స్‌తో అద్భుత ఫలితాలు రాబట్టవచ్చని తెలిపారు.

50 ఎకరాల్లో క్వాంటం వ్యాలీ

రాజధాని అమరావతిలో అమరావతి క్వాంటం వ్యాలీ నిర్మాణం కొరకు సీఆర్డీఏ ఇప్పటికే 50 ఎకరాల భూమిని కేటాయించిందని తెలిపారు. ఇక్కడ క్వాంటం వ్యాలీ భవన నిర్మాణానికి సంబంధించి భవన నమూనాలు సిద్ధం చేశామని వెల్లడించారు.ఈ భవనంలో దాదాపు 80 నుంచి 90 వేల మంది పనిచేయనున్నారు. భవన సముదాయంలో భవిష్యత్తులో 3 లక్షల క్యూబిట్ క్వాంటం కంప్యూటర్లు పనిచేయనున్నాయని చెప్పారు. క్వాంటం వ్యాలీలో పెట్టుబడులు, కార్యకలాపాలు సాగించడానికి ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ సంస్థలు ముందుకు వచ్చాయని, ఈ సంస్థలతో ఇప్పటికే ఎంఓయూ కూడా కుదుర్చుకున్నామన్నారు. ఇప్పటికే అమరావతి క్వాంటం కంప్యూటింగ్ కంపెనీ (ఏక్యూసీసీ) ఏర్పాటు చేసి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ నియామకాలు కూడా జరిగాయన్నారు. ఈ రంగంలో అపారమైన ఉపాధి, ఉద్యోగావకాశాలు రాబోతున్నాయని చెప్పారు.

## రైతుల పట్ల మొసలికన్నీరు కారుస్తున్న జగన్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

డిమాండ్ ను మించి ఒకే సారి రైతులు పంటను మార్కెట్ కు తీసుకురావడంతో మార్కెట్ వ్యత్యాసపు ధరను ప్రకటించామని...1200 క్వింటా ఉంటే ఆ ధరకు తక్కువగా రైతులకు లభిస్తే మిగిలిన నగదును ప్రభుత్వమే రైతులకు చెల్లిస్తుందన్నారు. 2016లో ఉల్లి ధరలు పడిపోతే 7723 మంది రైతులనుండి 2.77 లక్షల క్వింటాళ్ళు కొనుగోలు చేసి 7 కోట్ల రూపాయలు రైతులకు చెల్లించామని, 2018లో మరొక సారి 9740 మంది రైతుల నుండి 3.48 లక్షల క్వింటాళ్ళ ఉల్లి కొనుగోలు చేసి 6.45 కోట్లు చెల్లించామని తెలిపారు. 2025 సంవత్సరంలో ఈ నెల 15 వ తేదీ వరకు రైతు బజార్ల కోసం 9014 క్వింటా ఉల్లిని కొనుగోలు చేశాం. మార్క్ ఫెడ్ ద్వారా 53239 క్వింటాలను సేకరించాం. వ్యాపారుల ద్వారా 15292 క్వింటాల ఉల్లిని నేరుగా కోనుగోలు చేయడం జరిగింది. ధర వ్యత్యాస పథకం కింద మార్క్ ఫెడ్ & ప్రైవేట్ వ్యాపారుల ద్వారా 51268 క్వింటాల ఉల్లిని కోనుగోలు చేశారు. మార్క్ ఫెడ్ ద్వారా 931 మంది రైతుల ద్వారా 5.97 కోట్ల ఉల్లిని కోనుగోలు చేసిందని, అందులో ధర వ్యత్యాసం కింద 752 మంది రైతులకు 4.25 కోట్లు ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. జగన్ హయాంలో 2020 సంవత్సరంలో వైసీపీ ప్రభుత్వంలో ఉల్లి ధరలు పడిపోతే, నామ మాత్రంగా క్వింటాకి రూ.770/-లు మద్దతు ధర ప్రకటించి, ఏ ఒక్కరి దగ్గరా ఉల్లి కొనుగోలు చేయకుండా, రైతులను మోసం చేశారు. రైతులు ఆత్మహత్యలు చేసుకున్నా కూడా జగన్ గుండె కరగలేదా.. కేవలం 250 మంది రైతుల దగ్గర 75 లక్షలు ఇచ్చి ఉల్లిని కొన్న నువ్వు రైతుల గురించి మాట్లాడుతున్నావు అంటూ ధ్వజమెత్తారు. ప్రస్తుతం రైతు బజార్లలో 12 నుంచి 15 రూ ఉల్లి కేజీ అమ్ముతుంటే, ప్రైవేట్ సంస్థ బిగ్ బాస్కెట్ లో 34 రూ కేజీ అంటూ ప్రజలకు నష్టాన్ని చేకూర్చే విషయాలను కార్పొరేట్ మాజీ సీఎం వెల్లడించడం ఆశ్చర్యంగా ఉందన్నారు. 2020లో మీ ప్రభుత్వ సమయంలో ఉల్లి ధరలు పడిపోయినప్పుడు మీ సమయంలో ఎంత మంది దగ్గర కొన్నావు, ఎన్ని కోట్లు రైతులకు అందచేశారు అన్న విషయంపై వివరాలు చెప్పగలరా... బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ సవాలు విసిరారు. మార్కెట్ ధరల వ్యత్యాసాల సమయంలో రైతుల పట్ల ఎలా వ్యవహరించాం అనేది ముఖ్యం.. గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి మధ్య తేడాను ఉదాహరణలతో సహా వెల్లడించామని, ఇలా బహిరంగంగా తెలిపే దమ్ము, ధైర్యం జగన్ కు ఉందా అని ప్రశ్నించారు. టమోటామార్కెట్ లో ధరలు పడిపోకముందే, ధర తగ్గింది, విపరీతంగా సరుకు మార్కెట్ కు వస్తుంది అనే తప్పుడు సమాచారాన్ని జగన్ & కో సృష్టించారని, రైతులకు రావలసిన గిట్టుబాటు ధర రాకుండా చేయడం కుట్రకోణం దాగి ఉందని అనుమానం కలుగుతుందని మంత్రి అచ్చెన్న అన్నారు. గత సంవత్సరం, అంటే 2024-2025 లో ధరలు తక్కువగా ఉండటం వల్ల రాయలసీమ ప్రాంత రైతుల నుండి రూ 2.00 కోట్ల విలువైన 1677.50 మెట్రిక్ టన్నుల టమోటాను సేకరించి, డిసంబర్-2024 నుండి మార్చి-2025 వరకు లాభనష్టాలు లేకుండా రాష్ట్రంలోని రైతు బజార్ల ద్వారా విక్రయించాం 2025-26 సంవత్సరంలో ఏప్రిల్ & మే నెలల్లో ధరలు తక్కువగా ఉండటం వలన రైతుల నుండి 1.25 కోట్ల విలువైన 1141 మెట్రిక్ టన్నుల టమోటాను కొనుగోలు చేసి రాష్ట్రంలోని రైతు బజార్లకు లాభనష్టం లేకుండా సరఫరా చేసాం. నేటి వరకు సుమారు 75 మెట్రిక్ టన్నుల టమోటాను కొనుగోలు చేసి రాష్ట్రంలోని రైతు బజార్లకు లాభనష్టం లేకుండా సరఫరా చేసాం. వైసీపీ హయాంలో 3780 మెట్రిక్ టన్నుల టమోటా పంటను సేకరించగా కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పుడి నుండి నేటి వరకు 4672 మెట్రిక్ టన్నుల టమోటా పంటను సేకరించామని తెలిపారు. ఎదో ఒక మార్కెట్ లో క్వాలీటి బాలేని పంటను హైలేట్ చేస్తున్నారని, రైతుల పట్ల కనీస చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తూ తప్పుడు కథనాలను సృష్టించి రైతులను మోసం చేస్తున్నాడని, దీని వలన మరింత మార్కెట్ పడిపోతుందని అన్నారు. అయినప్పటికి రైతుల వద్ద కోనుగోలు చేసి రైతు బజార్లులలో అమ్మేందుకు చర్యలు చేపడుతున్నామని, రైతులను ఆదుకునే విషయంలో మీచేత చెప్పించుకునే స్థితికి మేము చేరుకోలేదు అన్న విషయాన్ని గుర్తించుకోవాలని జగన్ కు మంత్రి అచ్చెన్న సూచించారు.

# ప్రజాభూమి

## ఎన్టీఆర్, కృష్ణ





**బుధవారం , 17 సెప్టెంబర్, 2025**

## గ్రానైట్ బాషాని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అన్నా



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం పొదిలి టౌన్ 17వ వార్డ్ నందు ఇటీవల కాలంలో గ్రానైట్ బాషా గారు క్వారీలో కిందపడి కాలు విరగ్గా హాస్పిటల్ శాస్త్రచికిత్స చేయించుకొని వారి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటుండగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజీ శాసనసభ్యులు మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు గ్రానైట్ బాషా నిపరామర్శించడం జరిగింది.

## పోలేరమ్మ తల్లికి బోనాలు సమర్పించిన కడియాల లక్ష్మి నారాయణ కుటుంబ సభ్యులు

ప్రజాభూమి,పులివెందుల



పులివెందులలోని జండామాను వీధి సమీపంలో 500 సంవత్సరాల క్రితం కొలువైన గ్రామదేవత పోలేరమ్మ తల్లి త్రిశూల ప్రతిష్ట కార్యక్రమం అనంత రం మంగళవారం కడియాల లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటి వద్ద నుండి అమ్మవారికి బోనాలు ఎత్తుకొని తప్పెట్ల వాయిద్యాలతో బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా పోలేరమ్మ తల్లికి విశేష పూజలు నిర్వహించి అనంతరం అమ్మవారికి బోనాల నైవే ద్యాన్ని సమర్పించి పోలేరమ్మ తల్లి దీవెనలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పోలేరమ్మ తల్లికి బోనాల సమర్పించడం ఆనవాయితుగా వస్తుందన్నారు. ఆ తల్లిని కొలిచే ప్రతి ఒక్కరికి ఆ అమ్మ దీవెనలు కలుగుతాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో బలిజసంఘం అధ్యక్షుడు గూడూరు ప్రసాద్, కొంగనపల్లి మురళి, అంకాలమ్మతల్లి దేవస్థానం చైర్మన్ బ్యాటరీ ప్రసాద్, వెంకట సుబ్బయ్య, సోపాల వీర, కడియాల లక్ష్మి నారాయణ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు ఇచ్చిన పెన్షన్‌హామీ అమలు చేయండి చిప్పాడ నరసింహారావు



ప్రజాభూమి జంగారెడ్డిగూడెం

పేరంపేటరోడ్డులో నాయి బ్రాహ్మణ కమిటీ హాల్ నందు చింతలపూడి నియోజకవర్గ నాయి బ్రాహ్మణ సేవా సంఘ కార్యవర్గ సమావేశం నియోజవర్గ అధ్యక్షులు చిప్పాడ నరసింహారావు అధ్యక్షతన జరిగింది సమావేశంలో ముఖ్యాంశం ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం బీసీలకు 50 సంవత్సరాలకి వారికి పెన్షన్ ఇస్తాననిహామీ ఇచ్చారని ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు కాలమైనా బీసీలకు 50 సంవత్సరాలు పెన్షన్ ఇంకా అమలు చేయలేదని తక్షణమే అమలు చేయాలని చిప్పాడ నరసింహారావు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలోరాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పెర్ల నాగరాజు ఏలూరు జిల్లా సెక్రెటరీ కొప్పాక సత్యనారాయణ నియోజకవర్గం సెక్రటరీ నందిగం వెంకటసుబ్బారావు కామవరపుకోట అధ్యక్షులు చెడే నాగరాజు సెక్రెటరీ వెంకటాచలం జంగారెడ్డిగూడెం పట్టణ కమిటీ అధ్యక్షులు తాడి శ్రీను ఉపాధ్యక్షులు కోడూరు మురళి సెక్రెటరీ కొప్పుల రామకృష్ణ జాయింట్ సెక్రెటరీ బంగారు నాగు యూత్ ప్రెసిడెంట్ శిలరపు ప్రశాంత్ రాజ్ ఎల్లా శ్రీనుమల్లవరపు నాగ పూసు కొప్పుల దుర్గాప్రసాద్ వల్లూరి వెంకట్ పుప్పాలకృష్ణ నడింపల్లి సత్య నారాయణ ఉప్పలపు నాగేశ్వరరావు మల్లవరపు సత్యనారాయణ పాల్గొన్నారు.

## డాక్టరేట్ అధ్యాపకుడు మాధవరావు కు ఘన సన్మానం




ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రంధాల శాఖ అధిపతి పి.మాధవరావుకు పిహెచ్డి రావడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ఈయన గత మూడు దశాబ్దాల కాలం నుంచి గ్రంథాలయ శాఖ అధ్యాపకులుగా పనిచేస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ గ్రంథాలయ శాఖ అధిపతి ప్రొఫెసర్ కె. సురేంద్రబాబు పర్యవేక్షణలో యూస్ ఆఫ్ పిరియాడికల్స్ బై ది ఫ్యాకల్టీ అండ్ రీసెర్చ్ స్కాలర్స్ ఇన్ ఆంధ్ర అండ్ శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ లైబ్రరీస్ ఏ స్టడీ మీద పరిశోధన సాధించారు. మాధవరావు కు గౌరవ డాక్టరేట్ రావడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర, కళాశాల టీచింగ్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్. బాలకొండ గంగాధర్, కార్యదర్శి డాక్టర్ సుధాకర్, కోశాధికారి డాక్టర్ సి.మల్లేశ్వరమ్మ మరియు అధ్యాపకులు సమావేశాన్ని నిర్వహించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ నాగలక్ష్మి దేవి, ఐక్యుసి కోఆర్డినేటర్ డాక్టర్ కే.సతీష్, కంప్యూటర్ అధ్యాపకులు షేక్.షఫీవుద్దీన్ , ప్లేస్మెంట్ ఆఫీసర్ అరవింద్, కంప్యూటర్ శాఖ అధిపతి నీలా కిరణమై, టీఎల్పి కోఆర్డినేటర్ డాక్టర్. రామకృష్ణ, ఫిజిక్సశాఖాధిపతి ఓబుల్ రెడ్డి, బాటని శాఖాధిపతి శ్రీకాంత్ రెడ్డి, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ తేజేంద్ర మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలలో ఆకస్మిక తనిఖీలు

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణంలోని రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలలో టూ టౌన్ సీఐ రెడ్డప్ప ఆధ్వర్యంలో సిబ్బంది సహకారంతో ఆకస్మిక తనిఖీలను చేపట్టారు. అనంతరం సిఐ మాట్లాడుతూ, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న సదరు వ్యక్తులను మీకు ఎదురుపడితే వెంటనే డయల్ 100 కు ఫోన్ చేయాలని అక్కడి ప్రయాణికులకు ప్రజలకు అవగాహన కల్పించారు. అసాంఘిక కార్యకలాపాలకు ప్రోత్సహించిన, నేరం చేసిన కఠినంగా శిక్షలు తప్పవని తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆస్తులను కాపాడవలసిన బాధ్యత ప్రజల మీద,మా మీద ఉందని వారు తెలిపారు.ఎక్కడ ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగినచో డైల్ 100 తో పాటు సెల్ నెంబర్ 6305800429 కు సమాచారం అందించాలని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి పేరును గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

## దేశంలోనే మోస్ట్ హ్యాండ్సం పొలిటిషియన్ గా పవన్ కళ్యాణ్



ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు

భారత దేశంలోనే మోస్ట్ హ్యాండ్సం పొలిటీషియన్ గా అనగా అందమైన రాజకీయ నాయకుడిగా ఏపీలోని జనసేన పార్టీ అధినేత, సినీ హీరో కొణిదల పవన్ కళ్యాణ్ రికార్డు లో ఎక్కారు. ఈ మేరకు భారతదేశ వ్యాప్తంగా ఇండియా టుడే నిర్వహించిన సర్వేలో వెల్లడైనట్లు తెలిసింది. ఇదే వార్త సోషల్ మీడియాలో తెగ వైరల్ కావడంతో జనసైనికులు, పవన్ కళ్యాణ్ అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## స్మశానవాటికను డంపింగ్ యార్డ్ గా మారుస్తున్న వెలగలేరు పంచాయతీ

**పిజిఆర్ఎస్ లో డిపిఓ కి ఫిర్యాదు చేసిన సత్యవరం వైఎస్ఆర్సిపి నాయకులు. డంపింగ్ యార్డ్ ను మరొకచోటకి మార్చాలి.**





పెనుమంట్ర ప్రజాభూమి ప్రతినిధి

సత్యవరం గ్రామానికి సంబంధించిన స్మశాన వాటికను వెలగలేరు గ్రామపంచాయతీకి సంబంధించిన పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు వెలగలేరు గ్రామంలో ఇళ్ల నుండి పోగుచేసిన చెత్తను,కుళ్ళున వ్యర్థాలను తీసుకువచ్చి సత్యవరం గ్రామ స్మశానవాటికలో నాలుగైదు సంవత్సరాలగా వేస్తున్నారు.దీంతో స్మశాన వాటిక మొత్తం చెత్తతో నిండిపోయి ఆ స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించడానికి వీలు లేకుండా పోయిందని సత్యవరం గ్రామానికి సంబంధించిన వైఎస్ఆర్సిపి నాయకులు సోమవారం భీమవరం కలెక్టర్ కార్యాలయంలో డిపిఓ ఎన్ రామనాథరెడ్డి, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణికి పిజిఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదు చేసి వినతి పత్రాన్ని అందించారు.ఫిర్యాదు చేసిన వారిలో వైయస్సార్సీపి గ్రామ అధ్యక్షులు తమనంపూడి పల్లారెడ్డి, ఎంపీటీసీ గెడ్డం ఈశ్వర్, వైఎస్ఆర్సిపి నాయకులు తమనంపూడి శ్రీనివాస్, బంగారు రెడ్డి, పాలా శ్రీను,దొంగ గోవిందు,దొంగ శ్రీనివాస్, తమిళంపూడి సూర్య రెడ్డి, కుక్కల వెంకటరత్నం, వీరబల్లి స్వామి, తమనంపూడి చరణ్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ నాయకులు మాట్లాడుతూ సత్యవరం గ్రామంలో స్మశాన వాటికను పూర్వం నుంచి వెలగలేరు గ్రామస్తులు వాడుకుంటున్నారని,అయినా ఆ గ్రామానికి సంబంధించిన చెత్తనంతా తీసుకొచ్చి సత్యవరం గ్రామంలో స్మశాన వాటికలో వేస్తున్నారని ఆరోపించారు. మా సత్యవరం గ్రామం నుండి మార్టేరు వెళ్లడానికి ఏకైక మార్గం ప్రధాన రహదారి అదేనని అలాంటిది ఆ స్మశానవాటికలో కుళ్ళిన వ్యర్థాలు చెత్తాచెదారం వేయటం వల్ల కాస్త వర్షం కురిస్తే చాలు ఆ రోడ్డు కూడా ప్రయాణం చేయడానికి వీలు లేకుండా దుర్గంధం వెదజల్లుతూ చెత్తంతా రోడ్డు మీదకు వచ్చేస్తుందని తమ ఆవేదనను వెలగక్కారు. కనీసం కాలినడకన వెళ్లడానికి కూడా దారి లేకుండా రోడ్డు మొత్తం చెత్తతో నిండిపోతుంది అని తెలియజేశారు. మరీ ముఖ్యంగా ఈ డంపింగ్ యార్డ్ రోడ్డు పక్కనే ఉండడం వల్ల సత్యవరం గ్రామ ప్రజలకు విష జ్వరాలు సోకి అనేక రకాల ఆరోగ్య సమస్యలు ఎదుర్కొని ఆర్థికంగా ఇబ్బంది పడవలసిన పరిస్థితి గ్రామ ప్రజలకు దాపరించిందని తెలిపారు. కాగా ఇదే విషయాన్ని వెలగలేరు గ్రామపంచాయతీ కార్యదర్శి కి సర్పంచికి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని అన్నారు.కాబట్టి సత్యవరం గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించి స్మశాన వాటిక నువ్వు కేవలం స్మశాన వాటికనే వాడుకోవాలని, తక్షణమే ఇక్కడ చెత్తను వేయటం మానుకోవాలనిడిమాండ్ చేశారు.అలాగే సత్యవరం గ్రామ ప్రజలు ఇస్తున్న ఈ ఫిర్యాదు పై తక్షణమే స్పందించి సత్యవరం గ్రామ ప్రజలకు న్యాయం చేసి తమ ప్రాణాలను రక్షించ వలసిందిగా కోరుతున్నామని కలెక్టర్,డిపిఓ కి ఫిర్యాదు చేసే వినతి పత్రాన్ని అందించామని, అంతేకాకుండా వెలగలేరు గ్రామపంచాయతీ సిబ్బందిపై కూడా చర్యలు చేపట్టాలని కోరమన్నారు.అలాగే కూటమి నాయకులు కల్పించుకుని డంపింగ్ యార్డ్ ని మరొక్క చోటుకి మార్చాలని సూచించారు.

## సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళన

### -ఏపీ రెవెన్యూ సహాయకుల సంఘం కార్యదర్శి నారాయణప్ప

ప్రజాభూమి, హిందూపురం టౌన్



రెవెన్యూ శాఖలో విధులు నిర్వహిస్తున్న విఆర్ ఏల సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని ఏపీ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం కార్యదర్శి నారాయణప్ప పేర్కొన్నారు. ఈ నెల 18 ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ విషయంపై మంగళవారం తహసిల్దార్ వెంకటేష్ కు ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నామని వివరిస్తూ వినతిని అందించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మీ నరసప్ప, నారాయణప్పలు మాట్లాడుతూ, ప్రధానంగా వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలని, నామినీలను వీఆర్ఏలుగా నియమించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి పదోన్నతులు కల్పించాలన్నారు. ఎన్నో సంవత్సరాలుగా కారుణ్య నియామకాలు చేపట్టలేదని, వెంటనే కారుణ్య నియామకాలు చేపట్టి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ సమస్యల పైన ఈనెల 18, 19వ తేదీలలో తహసిల్దార్ కార్యాలయాల వద్ద ఆందోళన కార్యక్రమాలు, 20వ తేదీన ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా, 22వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అప్పటికి సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తే కేసులు పెట్టారని, కేసులకు తాము భయపడే ప్రసక్తే లేదని, సమస్యల పరిష్కారమే అజెండాగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరసింహమూర్తి, రాజప్ప, విజయ, లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కమల హైస్కూల్లో ఘనంగా ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం పట్టణంలోని స్థానిక కమలా కాన్సెప్ట్ స్కూల్ నందు ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం ఎంతో ఘణముగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంపీ పుల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలోపుల్లయ్యవిధార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచ దేశాలు అన్నీ కూడా మంట్రియల్ ప్రోటోకాల్ ను పాటించాలని,కార్బన్ ఉద్గారాలను తగ్గించుకోవాలని తద్వారా ప్రపంచ మానవాళిని ఈ యొక్క కార్బన్ వాయువులనుండి రక్షించడానికి అదేవిధంగా మానవాళి చర్మ క్యాన్సర్ ముప్పు నుండి బయటపడాలని ఆకాంక్షించారు. పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు ఓబీనబోయిన రామాంజనేయులు మాట్లాడుతూ ప్రతి పౌరుడు కర్బన ఉదగా రాలను తగ్గించుకోవడానికి మరియు కుత్రిమ ఎరువుల వినియోగాన్ని తగ్గించాలని, ఇల్లు, పాఠశాలలు మరియు పరిశ్రమలలో ఉపయోగించేటువంటి ఏసీలు, రిఫ్రిజిరేటర్లు మొదలైనటువంటి వాటిని, క్రమబద్ధీకరించుకుంటూ సహజంగా వచ్చేటువంటి గాలిని అందిపుచ్చుకొని తద్వారా క్లోరోఫ్లోరో కార్బన్ ఉద్గారాలను తగ్గించాలని కోరారు. అదేవిధంగా ఓజోన్ అనేది మూడు ఆక్సిజన్ అణువులతో కూడిన ఒక రసాయన రూపం భూమి యొక్క స్ట్రాటో ఆవరణలో ఉండే ఓజోన్ పొర సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత వికీరణంలో 97% నుండి 99% వరకు గ్రహిస్తుంది. ఈ పొర లేకపోతే హానికరమైన యూవీ కిరణాలు భూమిపై చేరి చర్మ క్యాన్సర్,కంటి శుక్లాం వంటి రోగాలు,పంట నష్టం, పర్యావరణ వ్యవస్థల విధ్వంసం వంటి అనేక సమస్యలకు దారి తీస్తాయి.కావున ప్రతి ఒక్కరు కూడా వాతావరణ కాలుష్యం,అటవీ నిర్మూలన,అధికంగా వాడే ఎరువులు క్రిమిసంహారక మందులు కూడా ఓజోన్ పనులు దెబ్బతీసేటువంటి కారకాల్లో ఒకటిగా ఉన్నాయి అని తెలుసుకోవాలని . ఓజోన్ దినోత్సవం యొక్క ఆవశ్యకతను ప్రపంచవ్యాప్తంగా ప్రజలలో అవగాహన పెంచి ఓజోన్ పొరను కాపాడడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఈ కార్యక్రమంలో వారు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించినటువంటి నమూనాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. తరువాత విద్యార్థులు ఉపాధ్యాయులకి మొక్కలను బహుకరించి ఈ కార్యక్రమాన్ని ఎంతో విజయవంతంగా పూర్తి చేయడం జరిగినది

## ఆటో కార్మికులను రాష్ట్ర.ప్రభుత్వంఆదుకోవాలి

**వాహన మిత్ర పథకం ద్వారా ఆటో కార్మికులకు రూ. 25000/- ఇవ్వాలి**

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం . ఏపీ ఆటో వర్కర్స్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలోని ఎస్ వి కె పి కళాశాల వద్ద నుండి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి డికేఎం రఫీ మాట్లాడుతూ ఉచిత బస్సు పథకం వలన ఆటో, ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ కార్మికుల ఉపాధి దూరమైందని అన్నారు. ఆటో లకు బాడుగలేక లేక కార్మికులకు పస్తులతో గడపవలసిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఆటోలను ఫైనాన్సు ద్వారా తీసుకొని నెలనెలా కిస్తీలు కడుతున్నారని ప్రస్తుతం కిస్తీలు కట్టలేక కుటుంబాలు నిర్వహించుకోలేక ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తంచేశారు .ప్రభుత్వం వెంటనే వాహన మిత్ర పథకం ద్వారా కార్మికులకు 25000 రూపాయలు ఇచ్చి కార్మికులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఆటో కార్మికులకు వడ్డీ లేని రుణాలు ప్రభుత్వం ఇవ్వాలని, వాహనాలకు ఫైనాన్స్ లో తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని అన్నారు. ఆటో కార్మికులకు విధిస్తున్న అన్ని రకాల పన్నులను తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెట్రోల్ డీజిల్ వెంటనే తగ్గించాలని ప్రభుత్వానికి తెలియజేశారు.ఆటో కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ బోర్డులు ఏర్పాటు వెంటనే చేయాలని, ఆటో కార్మికులకు ఇబ్బందిగా మారిన ఐటీసీ సెంటర్లను రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ర్యాలీ అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏవో గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ పీ రూబెన్ ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎస్.కె.ఎం భాష, నారాయణరెడ్డి,కె సాంబశివ, రాజు, అంకిరెడ్డి , నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ కిరణ్ ఆధ్వర్యంలో పిల్లలకు ఉచిత దంత పరీక్షలు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మన ఆంధ్ర ప్రదేశ్ ఆరోగ్యశాఖ మంత్రి వై సత్య కుమార్ జన్మదిన సందర్భంగా డాక్టర్ కిరణ్ డెంటల్ గారి ఆధ్వర్యంలో ఈరోజు వివేకానంద మున్సిపల్ స్కూల్ పిల్లలకి పరీక్షలు నిర్వహించిన అనంతరం వారికి కావాల్సిన కోల్గేట్ పేస్ట్ అందించారు ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పివి కృష్ణారావు . సీనియర్ నాయకులు శాసనాల సరోజిని చిన్నయ్య శ్రీకాంత్ సత్యం టౌన్ అధ్యక్షుడు పి ఆంజనేయులులి సతీష్ శివప్రసాద్ శేషి రెడ్డి రాజు యాదవ్ సుజాత నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వక్స్ చట్టం పై సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పు బీజేపీ,టీడీపీ, జనసేనలకు చెంపపెట్టు

### వైసీపీ నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్

ప్రజాభూమి మార్కాపురం.



మార్కాపురం కేంద్రంలోని మోడీ సర్కార్ తీసుకొచ్చిన వక్ఫ్ చట్టంపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు రాష్ట్రంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిందని వైసీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ మంగళవారం న ఒక ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు..ఈ సందర్భంగా వైసీపీ నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్ మాట్లాడుతూ పేద ముస్లింల కోసం నాటి దాతలు తమ ఆస్తులను వక్ఫ్ చేశారని, అట్టి ఆస్తులు అమ్మిన, కొన్న నేరమేనని అలాంటి పటిష్ట చట్టాన్ని నీరుగార్చే ప్రయత్నం కూటమి ప్రభుత్వం చేస్తుందని ఆయన విమర్శించారు. వైసీపీ పార్లమెంటులో బిల్లుకు వ్యతిరేకంగా మద్దతు ఇవ్వడంతో పాటు, సుప్రీంకోర్టు లో సైతం వక్ఫ్ బిల్లును వైసీపీ సవాల్ చేసిందని ఆయన గుర్తు చేశారు. కేంద్రంలోని మోడీ సర్కార్ ఈ వక్ఫ్ కొత్త చట్టం తీసుకువస్తే వాటికి టీడీపీ, జనసేన మద్దతు తెలిపి సుప్రీం కోర్ట్ తీర్పుతో అభాసు పాలయ్యారని ఏద్దేవా చేశారు.. సవరణలతో కూడిన ఈ కొత్త వక్ఫ్ చట్టంలోని పలు అంశాలపై దేశ వ్యాప్తంగా ముస్లింలు అభ్యంతరం తెలిపిన వాటినే సుప్రీం కోర్టు కూడా తప్పుపట్టిందని ఆయన గుర్తుచేశారు.ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు తీర్పు మోడీ సర్కార్ తో పాటు టీడీపీ,జనసేన పార్టీలకు కూడా చెంపపెట్టులాంటిదేనని ఆయన వెల్లడించారు..మోడీ మాయలో పడి ముస్లిం వ్యతిరేక చర్యలకు టీడీపీ, జనసేన మానుకోవాలని హితవు పలికారు..లేకపోతే భవిష్యత్తులో ముస్లిం సమాజం నుంచి టీడీపీ, జనసేన పార్టీలు పెద్ద ఎత్తున్న వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించారు...

## పనులలో పురోగతి సాధించాలి :వెలుగు ఏపిఎం పిచ్చయ్య

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం రూరల్ సెప్టెంబర్ 16. వెలుగు ప్రాజెక్టు ద్వారా నిర్వహిస్తున్న పనులలో వివో ఏలు పురోగతి సాధించాలని వెలుగు మండల ఏపీఎం పిచ్చయ్య కోరారు. స్థానిక ఎస్సీ బీసీ కాలనీలోని డ్వాక్రా బజారులో మండల వెలుగు సీసీలు, వివో ఏ లతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ ఏం మాట్లాడుతూ ప్రభుత్వం వెలుగు ప్రాజెక్టు ద్వారా నిర్వహించే పనులలో త్వరితగతిన లక్ష్యాలను పూర్తిచేసిన వివో ఏ లను అభినందించారు. గ్రామాలలో ప్రతి నెల తప్పనిసరిగా గ్రామ సంఘం సమావేశాలను నిర్వహించి డి ఆ ర్డి ఏ వెలుగు ప్రాజెక్టు ద్వారా అందిస్తున్న సేవలను, రాయితీ రుణాలను స్వయం సహాయక సంఘాల మహిళలకు వివరించాలని తెలిపారు. డ్వాక్రా సంఘాలలో ఉండే ఎస్సీ, ఎస్టీ మహిళలకు వడ్డీ లేని రుణాలను అందించి వారికి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ సి నాగభూషణం, సీసీలు నాగయ్య, మనోకుమారి, స్వామి, గోపాల్ రెడ్డి, అకౌంటెంట్ నాగమణి, వివో ఏలు పాల్గొన్నారు.

## ధూమ్ ధామ్ గా డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ జన్మదిన వేడుకలు..



ప్రజాభూమి మార్కాపురం

పట్టణంలోని శ్రావణి హాస్పిటల్ నందు ఆ హాస్పిటల్ అధినేత్రి డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖ నాయకులు బ్యాంకు సిబ్బంది, హాస్పటల్ సిబ్బంది ఆమెను ఘనంగా సత్కరిస్తూ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాజకీయంగాను వైద్యరంగంలో గాని పలువురికి సేవలు అందిస్తున్న డాక్టర్ కనకదుర్గ నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సిబ్బంది, పలువురు రాజకీయ నాయకులు, ఆమె అభిమానులు ఉన్నారు.

ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

బుధవారం , 17 సెప్టెంబర్, 2025

## ఏలూరులో కొత్త మెడికల్ కాలేజీ నిర్మాణం విషయంలో సవాళ్లు ప్రతి సవాళ్లు..

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



తమ హయాంలో మెడికల్ కాలేజీ నిర్మాణం పూర్తి చేశామని వైసిపి నేతలు కేకులు కట్ చేయగా... ఎక్కడ పూర్తి చేశారో నిరూపించాలని ఏలూరు ఎమ్మెల్యే బడేటి ప్రతి సవాల్ విసిరారు మంగళవారం నాడు ఎమ్మెల్యే చంటి నిర్మాణంలో ఉన్న ఏలూరు కొత్త మెడికల్ కాలేజీ పనులను పరిశీలించారు.మెడికల్ కాలేజీ నిర్మాణంపై బహిరంగ చర్చకు రావాలని వైసిపి నేతలకు సవాల్ విసిరిన ఎమ్మెల్యే బడేటి చంటి...ప్రజలకు అసత్యాలు ప్రచారం చేస్తే భవిష్యత్తులో గతంలో వచ్చిన 11 సీట్లు కూడా రావు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్న ఎమ్మెల్యే హెచ్చరించారు.ప్రస్తుతం నిర్మాణంలో ఉన్నదే అసలు మెడికల్ కళాశాల అని... ఈ నిర్మాణం సైతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నే జరిగిందని ఎమ్మెల్యే బడేటి ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కళాశాల నిర్మాణాన్ని వేగవంతంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుంది.వైసీపీ నేతలు చదువుకున్న అజ్ఞానుల వలె వ్యవహరిస్తున్నారు అన్నారు. ఎమ్మెల్యే వెంట ఎ ఏం సి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి,ఈ డా చైర్మన్ పెద్ది బోయిన శివప్రసాద్, నగరపాలక సంస్థ కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, కర్రీ శ్రీను పాల్గొన్నారు

## సి ఆర్ ఆర్ పూర్వ విద్యార్థుల సంఘానికి రూ.5,00,000/- విరాళం ప్రకటించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



ఏలూరులోని సి ఆర్ రెడ్డి కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం వార్షిక సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా కళాశాల పూర్వ విద్యార్థి దెందులూరు ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంఘం సభ్యులు ఆధ్వర్యం లో కళాశాల పూర్వ విద్యార్థులైన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ని మరియు ఐ పి ఎస్ అధికారి గంగాధర్ ని సత్కరించారు.ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే మాటాడుతూ ఎంతో ప్రఖ్యాతిగాంచిన సి ఆర్ ఆర్ విద్యాసంస్థలో పూర్వ విద్యార్థుల సంఘాన్ని స్థాపించి అందులో 700 మంది పూర్వ విద్యార్థులు సభ్యులుగా ఉండటం, అదేవిధంగా ప్రతి యేటా సర్వసభ్య సమావేశాలు నిర్వహిస్తూ మెరిట్ విద్యార్థులకు స్కాలర్షిప్లు అందించడం ఎంతో అభినందనీయమని తెలిపారు.ఇప్పటివరకు అసోసియేషన్ రూ.60 లక్షల రూపాయల డిపాజిట్లను సేకరించి వాటిపై వచ్చే వడ్డీలతో మెరిట్ విద్యార్థులకు స్కాలర్షిప్లు అందించడం ఎంతో అభినందనీయమని , ఈ మంచి కార్యంలో తాను సైతం భాగం అవుతూ తనవంతుగా తన ఆధ్వర్యంలోని చింతమనేని చారిటబుల్ ట్రస్ట్ తరపున ఐదు లక్షల రూపాయల విరాళాన్ని సి ఆర్ ఆర్ పూర్వ విద్యార్థుల సంఘానికి విరాళంగా అందిస్తున్నానని దెందులూరు ఎమ్మెల్యే తెలిపారు.

## 15 వ డివిజన్ మహేశ్వర కాలనీ లోఅన్నదానం మహాదానం..

### ముఖ్య అతిథిగా ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



అన్ని దానాల్లో అన్నదానం మిన్న అని ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ ఏలూరు నియోజకవర్గ జనసేన ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు అన్నారు. ఏలూరు నియోజకవర్గంలోని 15 డివిజన్ మహేశ్వర కాలనీ లో గణపతి నవరాత్రుల మహెూత్సవములు అంగరంగ వైభవంగా జరిగాయి.దీనిలో భాగంగా గణేష్ ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మంగళవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు ముఖ్యఅతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలను పురస్కరిం చుకొని ఈరోజు వందలాదిమందికి అన్న ప్రసాద వితరణ చేయడం మంచి విషయమని పేర్కొన్నారు.ఆధ్యాత్మిక భావనతో, మానసిక శక్తి సిద్ధించడంతోపాటు, సేవా దృక్పథం అలబడుతుందని, అన్న ప్రసాద వితరణకు ముఖ్యఅతిథిగా అవకాశం ఇచ్చిన నిర్వహకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏలూరు నియోజకవర్గ జనసేన నగర అధ్యక్షులు వీరంకి పండు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు గంచీరి రాజా, వసంత అశోక్, జి. యేసురాజు, నిడిగట్టు నాగరాజు, ఈపిజర్ల మణిరాజ్ పాల్గొన్నారు.

## కె.కోట డిగ్రీ కళాశాలలోఘనంగా “ఓజోన్ డే”

ప్రజాభూమి, కామవరపుకోట

స్థానిక కామవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయబాబు సూచనల మేరకు కళాశాల విద్య అకడమిక్ క్యాలెండర్ ప్రకారం నేడు ఎన్ ఎస్ ఎస్ విభాగం మరియు కెమిస్ట్రీ విభాగముల సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ “ఓజోన్ డే “ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వర రావు ఓజోన్ పొర పరిరక్షణ ఆవశ్యకత గురించి వివరించారు.అనంతరం కెమిస్ట్రీ విభాగం అధ్యాపకురాలు ఎం ఉషారాణి ఓజోన్ పొర విఘాతం వలన సకల జీవరాశికి కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. అనంతరం సైన్స్ విద్యార్థులు ‘ఓజోన్ పొర” గురించి అవగాహన కల్పించే విధంగా పోస్టర్ ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఇంఛర్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు, ఎన్ ఎస్ ఎస్ విభాగం కో ఆర్డినేటర్ డాక్టర్ జి శ్రీనివాసరావు, అధ్యాపకులు ఎం ఉషారాణి, కె ఇందిరా కుమారి, ధారావతు మల్లేష్, బి రాజు, ఎం విజయ కృష్ణ తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.



## 18న ఆటో, మోటార్ డ్రైవర్ల ‘చలో విజయవాడ’

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



ఎన్నికల హామీ అమలు కోసం ఈ నెల 18న ఆటో మోటర్ డ్రైవర్ల అందరూ చలో విజయవాడ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఐ ఎఫ్ టి యు రాష్ట్ర సహాయ కార్యదర్శి కెవి రమణ పిలుపునిచ్చారు. మండలంలోనిదొర మామిడిలో మంగళవారం

ఎన్నికల హామీలు అమలు చేయాలని ఈనెల 18న విజయవాడలో జరుగు ధర్నా ప్రదర్శనలు జయప్రదం చేయాలని కోరుతూ ఐక్య ఆటోమోటార్ కార్మిక సంఘాలు ముద్రించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా కెవి రమణ మాట్లాడుతూ ఉచిత బస్సు వలన ఆటో, టాటా ఏసీ డ్రైవర్ల ఉపాధి కోల్పోయారని అన్నారు. క్యాబ్ డ్రైవర్ల ఆందోళన ఫలితంగా దసరాకి రూ.15000 ఇస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారని ఇది ఉపాధి కోల్పోయిన డ్రైవర్లకు ఎటు సరిపోదని విమర్శించారు. ఎన్నికలలో రవాణా మోటార్ వాహనాల డ్రైవర్లు లందరికీ ఆటో లారీ వ్యానులు తదితర డ్రైవర్ల అందరికీ 15000 ఇస్తానని హామీ ఇచ్చి, ఇప్పుడు ఒక లైసెన్స్ సొంత ఆటో కలిగిన వారికి మాత్రమే ఇస్తామని ప్రకటించడం రాష్ట్రంలో ఉన్న పది లక్షల మంది డ్రైవర్లను మోసం చేయడమేనని అన్నారు. అద్దె ఆటో నడుపుతూ జీవనోపాధి పొందుతున్న లక్షల మందికి ఈ పథకం వర్తించడం లేదని ఇది దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఇప్పటికే ఆటోలు కిరాయి లేక కుటుంబాన్ని పోషించడం భారమవుతుందని, అటువంటి వారికి 30 వేల రూపాయలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎన్నికల ముందు జీవో నెంబర్ 21 రద్దు చేస్తామని హామీ ఇచ్చారని ఆ జి ఓ వల్ల డ్రైవర్లు చేసే చిన్న చిన్న తప్పులకు వేలాది రూపాయలు చలానాలు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా పెట్రోలు డీజిలు గ్యాసుల ధరలు తగ్గిస్తామని ఎన్నికల హామీ ఇచ్చారని ఆ హామీలు కూడా నిలబెట్టుకోలేదని, చదువుకున్న నిరుద్యోగులు డ్రైవర్లుగా మారి ఉపాధి పొందుతుంటే వారి పొట్ట కొడుతున్న ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్రంలో ఉన్న ఆటో టాటా ఏసీ కార్మిక సంఘాలు ఐ ఎఫ్ టి యు ఎఐటియుసి సిఐటియు వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ తదితర అన్ని సంఘాలు ఈనెల 18న విజయవాడలో ధర్నా చౌక్ లో ధర్నా ప్రదర్శన నిర్వహిస్తున్నారని డ్రైవర్లు అందరూ అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో కడిమి సురేష్, కలపాల శ్రీను, కడిమి రమేష్, కలపాల ప్రసాద్, కాకి రమేష్, షోరూం బుచ్చిరాజు, ఏఐకేఎంఎస్ నాయకులు ఈ భూషణం, తదితరులు పాల్గొన్నారు.

### స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ సెప్టెంబర్ 17 నుండి 2అక్టోబర్ వరకు

## మహిళల సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు

ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా సెప్టెంబర్ 17 వ తేదీ నుండి అక్టోబర్ 2, రెండవ తేదీ వరకు రెండు వారాలపాటు ,” స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ “ “(ఆరోగ్యవంతమైన మహిళ-శక్తివంతమైన కుటుంబం)అను ఈ కార్యక్రమం ద్వారా మహిళల ఆరోగ్యాన్ని కాపాడి కుటుంబం బలపరిచే లక్ష్యంతో1), మహిళ ఆరోగ్యం పై అవగాహన పెంచడం 2), మహిళలకు సమయానుకూల వైద్య సేవలు అందించడం,3), పోషక ఆహారాన్ని ప్రోత్సహించడం,4), కుటుంబాలను స్వశక్తి, చేయడం అనగా తమ జీవనోపాధికి శక్తివంతంగా, పని చేసి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుచు కోవడానికి అందుకు దోహదం పడటం .కార్యక్రమానికి సంబంధించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఈ క్రింది కార్యక్రమాలు చేపట్టబోతుంది, - పశ్చిమ గోదవరి జిల్లా లో 34 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 18 పట్టణ ఆరోగ్య కేంద్రాలు, 366 హెల్త్ %d% వెల్త్ సెంటర్ లు , 1 జిల్లా ఆసుపత్రి, 4 ఏరియా ఆసుపత్రులు, 3 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు మొత్తం కలిపి 471 ప్రదేశాలలో, సెప్టెంబర్, 17, నుండి అక్టోబర్ 2, రెండవ తేదీ వరకు ప్రతిరోజు ప్రత్య ఈ వైద్య శిబిరాలు నిర్వాహకం సంబంధిత ఆరోగ్య కేంద్ర/ ఆస్పత్రి వైద్యాధికారులు నేతృత్వంలో నిర్వహించ బడుతుంది, అలాగే మొత్తం ఈ కార్యక్రమం , జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి, జిల్లా ఆస్పత్రుల కోఆర్డినేటర్ మరియు ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి సమన్వయంతో నిర్వహించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ ఆదేశాలు ఇచ్చారు , ఈ ప్రత్యేక వైద్య శిబిరాలలో అందించే గర్భాశయ క్యాన్సర్లను, పరీక్షల ద్వారా తగిన వైద్య చికిత్సలను, మరియు రిఫరల్ సరైన పోషక ఆహారం ఆవశ్యకత గురించి గర్భకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి కౌన్సిలింగ్ నిర్వహించడం , కిశోర బాలికలలో హిమోగ్లోబిన్ పరీక్షలు కుటుంబం) అను కార్యక్రమం లో కార్యక్రమంలో ప్రత్యేక నోడల్ అధికారి డిపిఎంఓ ధనలక్ష్మి. డాక్టర్ ఎం నవ్య జీవన్. డాక్టర్ జి దినేష్.ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు. పీహెచ్ఎన్ పి ఎలిజిబెత్. సూపర్వైజర్లు జి ఉదయ్ చందర్. ఎస్ కె అమలేశ్వరరావు.సీనియర్ అసిస్టెంట్ రమేష్ బాబు. స్టాఫ్ నర్సులు ముత్యవల్లి.ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## కోట మండలంలో 110 టన్నులు యూరియా నిల్వలు ఉన్నాయి

### జిల్లా అధికారి షేక్ హబీబ్

ప్రజాభూమి, కామవరపుకోట



మెట్ట ప్రాంతంలోని కామవరపుకోట మండలంలోని రైతులు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి షేక్ హబీబ్ అన్నారు.కామవరపుకోట గ్రామంలో గల ఎరువుల షాపులను జిల్లా వ్యవసాయ అధికారి షేక్ హబీబ్ భాషా తనిఖీ నిర్వహించి చెప్పారు. మండలంలో సొసైటీల వద్ద 20.000 టన్నులు, ప్రైవేటు డీలర్ల వద్ద 90. 000 టన్నులు మొత్తం 110.000 మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో కలదని మరియు అమ్మోనియం సల్ఫేట్ 196.000 మెట్రిక్ టన్నులు నిల్వలు ఉన్నాయని ఆయన తెలిపారు. యూరియా గురించి రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, రైతుకి అవసరం ఉన్నంత మేరకు యూరియా అందించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా వరి సాగు చేయు రైతులు యూరియాను అధికంగా వాడటం వలన మరియు ప్రస్తుతమున్న వాతావరణ మార్పుల వలన వరి పంటలో తెగుళ్లు మరియు పురుగులు ఆశించే అవకాశం ఎక్కువగా ఉందని, కాబట్టి అధికారులు సూచించిన మోతాదు మేరకు మాత్రమే రైతులు ఎరువుల వినియోగం చేపట్టాలని తెలిపారు. మెట్ట ప్రాంతాలలో ఎక్కువగా ఉద్యానవన పంటలైన పామాయిల్ ఎక్కువగా సాగు చేయడం జరుగుతుందని, ఈ పంటకు రైతులు అమోనియం సల్ఫేట్ వినియోగించాలని తెలిపారు. పామాయిల్ పంటకు యూరియా వినియోగించడం వలన లాభం కంటే నష్టమే ఎక్కువగా ఉందని రైతులకు సూచించడం జరిగింది. ప్రతి ఒక్క రైతు కూడా యూరియాను మితంగా వాడాలని తెలియజేశారు. అధిక మోతాదులో యూరియా వినియోగించడం వలన భూమి సారం తగ్గిపోతుందని, కర్బన శాతం తగ్గుతుందని తద్వారా పైపాటుగా ఎరువులు వినియోగించడం వలన వృధాగా అవుతున్నాయని తెలిపారు. కాబట్టి రైతులు వ్యవసాయంలో రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించి సేంద్రియ పదార్థాలను ఎక్కువగా వినియోగించడం వలన నాణ్యమైన అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి ముత్యాలరావు మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొనడం జరిగింది.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



ప్రజాభూమి,బుట్టాయగూడెం

బుట్టాయగూడెం - కన్నాపురం రోడ్ లో అల్లికలువ వద్ద వరద ఉధృతి పరిశీలించి, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు సూచించారు. బుట్టాయగూడెం మండలంలో మంగళవారం కురిసిన భారీ వర్షానికి కొండ వాగులు, కాలువలు ఉధృతంగా ప్రవహించాయి. మండలంలోని వివిధ వాగులు వద్ద పరిస్థితిని పరిశీలించి వాహనదారులు వరద ఉధృత్తి తగ్గిన తర్వాత దాటాలని ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. వ్యవసాయ పనులకు వెళ్లిన రైతులు, కూలీలు కాలువలు వాగుల వద్ద తగు జాగ్రత్తలతో వ్యవహరించాలని తెలిపారు. బొరగం శ్రీనివాసులు వెంట కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్య శిబిరాలు మహిళలకు ఎంతగానో ఉపయోగపడతాయి : ఎమ్మెల్యే పితాని



పోడూరు ప్రజాభూమి ప్రతినిధి

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఆరోగ్యకరమైన మహిళలు బలమైన కుటుంబాలు కార్యక్రమం కోసం ఏర్పాటు చేస్తున్న శిబిరాలు మహిళలకు ఎంతగానో ఉపయోగపడతాయని ఆచంట నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ తెలిపారు.ఈనెల 17న నిర్వహించనున్న స్వస్థనారి స్వసక్త పరివార్ అభియాన్, ఆరోగ్యకరమైన మహిళలు బలమైన కుటుంబాలు శిబిరాలు గురించి పోడూరు, సిద్ధాంతం ప్రాథమిక వైద్యాధికారులు, సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు మంగళవారం పితాని సత్యనారాయణ స్వగృహంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పలు విషయాలను తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ ముఖ్యంగా ఈ శిబిరాలలో క్యాన్సర్ పరీక్షలు మహిళలకు నిర్వహించి అవసరమైన వారికి స్కానింగ్ ప్రాధాన్యత ఇచ్చి ముందుగా క్యాన్సర్ నిర్ధారణను గుర్తించగలిగితే అటువంటి వారిని ప్రాణాపాయ నుండి రక్షించవచ్చునని పేర్కొన్నారు.అంతేకాకుండా ఈ శిబిరాల్లో రక్తపోటు,మధుమేహం,మత శిశుసంరక్షణ, కిషోర్ బాలికల ఆరోగ్య పరీక్షలు,వంటి వైద్య పరీక్షలు ఈ శిబిరాలలో నిర్వహించాలని సూచించారు.కార్యక్రమంలో భాగంగా వైద్య అధికారులు డాక్టర్ వాసవి,డాక్టర్ సుప్రియ, 17వ తారీకున పోడూరు, సిద్ధాంతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జరిగే కార్యక్రమ విధాన వివరాలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆచంట సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ డి కార్తీక్,పాల్గొన్నారు.

## జి వి ఎస్ వి ఆర్ ఎం మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్ లో ప్రభుత్వస్వచ్ఛత పక్వాడా కార్యక్రమం..




ప్రజాభూమి ప్రతినిధి,పాలకొల్లు

పాలకొల్లు పట్టణ పరిధిలో గల జి వి ఎస్ వి ఆర్ ఎం మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్ నందు ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి షెడ్యూల్ ప్రకారం ఈరోజు విద్యార్థులతో స్వచ్ఛత శపథం చేయించినాము. అలాగే పాఠశాల ఆవరణలో ఉన్న చెత్త మొక్కలు తొలగించి .పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ విద్యార్థులకు సూచించడమైనది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భవానీ ప్రసాద్ రాయపూడి విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ ఓజోన్ పొర యొక్క ఆవశ్యకతను గురించి వివరిస్తూ ఈ పొర భూమిని సూర్యుడి నుండి వచ్చే అతినీల లోహిత రేడియేషన్ నుంచి రక్షిస్తుం దని. ఉష్ణోగ్రత నియంత్రణ. ఆరోగ్య ప్రయోజనాలు. జీవ రక్షణ. మొదలైన అంశాల గురించి విద్యార్థులకు వివరించారు. ఓజోన్ పొర క్షీణత వలన మానవులలో చర్మ క్యాన్సర్. కంటి శుక్లాలు. మొదలైన అవయవాలు దెబ్బతిని జీవజాతి అంతరిస్తూ పోతుందనీ. కాబట్టి అందరూ పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంచాలి. ప్లాస్టిక్ నిషేధించాలి అని విద్యార్థులు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు. నందిని. లీలా కొబ్బరి పాల్గొన్నారు.

## పాలకొల్లులో ఘనంగా ప్రారంభమైన యునైటెడ్ ఆసుపత్రి

### ముఖ్య అతిథులుగా హాజరైన కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు.

ప్రజాభూమి ప్రతి నిధి,పాలకొల్లు



పాలకొల్లులో నూతనంగా ఏర్పాటు చేసిన ఆసుపత్రులను కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైతన్య సంస్థల వ్యవస్థాపక చైర్మన్ కిమ్స్, మెడ్ యునైటెడ్ ఆసుపత్రుల చైర్మన్ శ్రీ కెవివి సత్యనారాయణ రాజు (చైతన్య రాజు) అధ్యక్షతన, కిమ్స్ వైద్య సంస్థలు మెడ్ యునైటెడ్ ఆసుపత్రుల మేనేజింగ్ డైరెక్టర్ కె రవి కిరణ్ వర్మ ఆధ్వర్యంలో జరిగిన సభలో ముఖ్యఅతిథిగా హాజరైన కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ వైద్యరంగంలో అత్యంత ఆధునికత చోటు చేసుకుంటుందని చెప్పారు. చైతన్య రాజు ఆధ్వర్యంలో పాలకొల్లులో మెడ్ యునైటెడ్ ఆసుపత్రి ప్రారంభించడం వైద్య రంగంలో మరో విప్లవం అని చెప్పారు. అధునాతన వైద్య సదుపాయాలతో మారుమూల ప్రాంత ప్రజలకు వైద్య సేవలను మేడ్ యునైటెడ్ ఆసుపత్రి ద్వారా అందుబాటులోకి తెచ్చారని అభినందించారు.. మరో ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర జల వనరుల శాఖ మాత్యులు నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ గుండె నొప్పితో ఇతరప్రాంతాలకు పరుగులు తీయవలసిన భయాన్ని మాయం చేస్తూ అధునాతన కాథలాబ్ సౌకర్యం తో పాటు బ్రెయిన్ స్ట్రోక్ లకు అడ్డుకట్ట వేసే న్యూరాలజీ సేవలు కూడా ఇప్పుడు పాలకొల్లు పరిసరా ప్రాంత ప్రజలకు యునైటెడ్ హాస్పిటల్ ప్రారంభంతోఅందుబాటులోకి వచ్చేయని చెప్పారు. ఆత్యాధునికవైద్య సదుపాయాలు అనుభవజ్ఞులైన వైద్యులచే ప్రజలకు వైద్యం అందించే విధంగా ఇ క్కడ ఈ ఆసుపత్రిని ఏర్పాటు చేసిన యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు సభాధ్యక్షులు సంస్థ చైర్మన్ శ్రీ చైతన్య రాజు మాట్లాడుతూ ఏ ఐ ఆధారిత పరికరాలు వ్యాధి నిరోధక ఆరోగ్య పరీక్షలు వంటి అవసరాలను మెడ్ యునైటెడ్ ఆసుపత్రితీరుస్తుందని చెప్పారు కిమ్స్ మరియు మెడ్ యునైటెడ్ సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ రవికిరణ్ వర్మ మాట్లాడుతూ ప్రతి సామాన్యుడు మధ్యతరగతి ప్రజలకు తక్కువ ధరకే వైద్యం అందించడం జరుగుతుందని చెప్పారు.పాలకొల్లులోని జిన్నూరు బాబు (డిటిడిసి బాబు) స్థానిక ఆహ్వానం హెూటల్ యజమాని శ్రీరామ్ తమ వద్ద పనిచేసే సిబ్బందికి ఆయు భరోసా పథకం వర్తింపజేయాలని కోరుతూ అందుకు అవసరమైన సొమ్ముతో చెక్కులను అందజేశారు ఈ కార్యక్రమంలో అమలాపురం, ముమ్మిడివరం శాసన సభ్యులు అయితా బత్తుల ఆనందరావు, దాట్ల సుబ్బరాజు, ఎమ్మెల్సీలు పేరాబత్తుల రాజశేఖర్ , బొర్రా గోపి మూర్తి, అంగర రామ్మోహన్ రావు, మాజీ ఎమ్మెల్సీలు మేక శేషుబాబు, పి.బాబాజీ తదితర నాయకులు పాల్గొన్నారు..

# డొక్కా సీతమ్మ క్యాంటీన్ లో పేదలకు అన్నదానం

## తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో ప్రతీ మంగళవారం నిర్విరామంగా నిర్వహణ



ప్రజా భూమి ప్రతినిధి, జగ్గంపేట

జగ్గంపేట నియోజకవర్గం జగంపేట టౌన్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహించారు. ఈరోజు ఈ కార్యక్రమాన్ని జనసేన నాయకులు ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ అందరికీ అన్నం పెట్టే డొక్కా సీతమ్మను మా పవన్ కళ్యాణ్ ఆదర్శంగా తీసుకుంటే మా నాయకుడు తుమ్మలపల్లి రమేష్ పవన్ కళ్యాణ్ ని స్ఫూర్తి గా తీసుకుని తన సొంత ఖర్చులతో ప్రతి మంగళవారం నిర్విరామంగా డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహిస్తున్నారని, సేవా కార్యక్రమాలను చేస్తున్నారని అన్నారు. ఈరోజు డొక్కా సీతమ్మ కాంటీన్ ద్వారా సుమారు 500 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మాదారపు వీరబాబు, కురుమల్ల నాగేశ్వరావు, సత్తి సోమరాజు, గంధం శ్రీను, అంకం ఓం కృష్ణ, అడబాల వీరబాబు, రామకుర్తి శ్రీమన్నారాయణ, యర్రా సాయి డ్రిల్ల్ మాస్టారు, గవర ఆనందరావు, కోన బాబ్జి, గోకాడ తాతరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వం...

## వాహన మిత్ర పథకం ద్వారా 15 వేలు ఆర్థిక సహాయం...

## టీ డి పి యువ నాయకులు బొదిరెడ్డి గోపి,మూది నారాయణస్వామి




ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఆటో కార్మికులకు అండగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఏలేశ్వరం నగర పంచాయతీ టీడీపీ నాయకులు బొదిరెడ్డి గోపి,మూది నారాయణ స్వామి అన్నారు. ఈ సందర్భంగా ఏలేశ్వరం నగర పంచాయతీలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆదేశాలతో టిడిపి కార్యాలయం వద్ద ఆటో కార్మికులతో టౌన్ అధ్యక్షుడు,రాష్ట్ర తూర్పు కార్పొరేషన్ డైరెక్టర్ మూది నారాయణ స్వామి 4వ వార్డు కౌన్సిలర్,యువనేత బొదిరెడ్డి గోపాల కృష్ణ (గోపి)మంగళవారం సమావేశమయ్యారు. ఆటో కార్మికుల స్థితిగతులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ రాష్టం లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ స్త్రీ శక్తిలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు పథకం వల్ల,గత కొన్ని సంవత్సరాలగా ఆటోలపై జీవనం గడుపుతున్న ఆటో కార్మికుల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఆటో కార్మికులకు అండగా ఉండాలని వాహన మిత్ర పథకం ద్వారా కూటమి ప్రభుత్వం అర్హులైనఆటో,టాక్సీ,మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు 15 వేల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కొన్ని సంక్షేమ పథకాలు అమలు చేసేటప్పుడు కొద్దిపాటి అసౌకర్యం కలిగినా,వాటిని గ్రహించి స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తున్నారని ఈ సందర్భంగా వారు వెల్లడించారు. అలాగే ఈ పథకానికి సంబంధించి ఆన్లైన్లో అప్లై చేసేటప్పుడు ఇబ్బందులు ఉంటే టిడిపి కార్యాలయంలో ఇద్దరిని అందుబాటులో ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కోణాల వెంకటరమణ,ఎండగుడినాగుబాబు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో శానిటేషన్, క్లీనింగ్ తదితర పనులు చేపట్టాలి



ప్రజాభూమి,వి.ఆర్.పురం.

ప్రతి గ్రామంలో తప్పనిసరిగా శానిటేషన్, క్లీనింగ్ లో భాగంగా వాటర్ ట్యాంక్స్ క్లోరినేషన్, దోమల నివారణకు ఫాగింగ్, బ్లీచింగ్ తప్పనిసరిగా చేయాలని, రంపచోడవరం ఏఓ డీఎల్పీఓ సుబ్బారావు పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. మంగళవారం మండల పర్యటనకు వచ్చిన ఏఓ డీఎల్పీఓ అన్నవరం పొంగుతున్న అన్నవరం వాగును సందర్శించారు. వాగు వద్ద స్థానిక ప్రజలతో వారిభదలను అడిగితెలుసుకున్నారు, మళ్ళీ వర్షాలు కురిసే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అన్నవరం వాగు పరిస్థితిని, బ్రిడ్జి లేక అక్కడి ప్రజలు పడుతున్న కష్టాలను తెలుసుకున్న ఆయన ఈవిషయాలను పై అధికారులకు తెలియపరచడం జరుగుతుందని తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో హౌస్ ట్యాక్స్ బకాయిల వసూలు, సీసీ చార్జీల చెల్లింపుపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించేందుకు పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యం చోటుచేసుకోరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో పి ఇమ్మానుయేల్, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# జనతా ఫౌండేషన్ తరపు నుండి రూ.25,000 ఆర్థిక సహాయం



ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం చిత్రాడ గ్రామానికి చెందిన బత్తిన సుబ్రహ్మణ్యానికి జనతా ఫౌండేషన్ తరపు నుండి రూ. 25,000 ఆర్థిక సహాయం అందించారు. ఈసందర్భంగా జమ్మూ మాట్లాడుతూ బత్తిన సుబ్రహ్మణ్యం వృత్తిరీత్యా లారీ డ్రైవింగ్ చేసుకుంటూ తనకి ఉన్న ఇద్దరు ఆడపిల్లల్ని చదివించుకుంటూ జీవనం సాగించేవారు. అయితే కత్తిపూడి గ్రామంలో లారీ యాక్సిడెంట్ అయిన కారణంగా కడుపులో ఉన్న పేగులు తెగిపోవడంతో సర్జరీ చేయడం జరిగిందని ఇంటికి పెద్ద అయినా సుబ్రహ్మణ్యం మంచాన పడడంతో ఎలాంటి ఆదాయం లేక ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన అజయ్ అనే యువకుడు మన జనతా ఫౌండేషన్ దృష్టికి తేవడంతో వెళ్లి పరిశీలించి, పరామర్శించి ,దాతలు దగ్గర నుంచి సేకరించిన రూ. 25,000 ఆర్థిక సాయం అందించడం జరిగిందని దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికి మరియు కె టి సి అధినేత డాక్టర్ ప్రవీణ్ చక్రవర్తి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని ఆయన అన్నారు

# మత్స్య సహకార సంఘం ఎన్నికల లో బత్తుల ప్యానల్ విజయం

## వెంకటేశ్వర్లు ప్యానెల్ ను ఘనంగా సత్కరించి న జ్యోతుల నవీన్.



ప్రజాభూమి ప్రతినిధి.జగ్గంపేట

కాకినాడజిల్లా, జగ్గంపేట మండలం రాజపూడి మత్స్య సహకార సంఘం నెంబర్ సి 218 నూతన పాలకవర్గఎన్నికలు సెప్టెంబర్ 15 తేదీన ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో బత్తుల వెంకటేశ్వర్లు ప్యానల్ విజయం 9 మంది సభ్యులను కార్యవర్గ సభ్యులుగా విజయం సాధించడం జరిగింది. వీరి పదవి కాలం ఐదు సంవత్సరాలు అనగా 2030 వరకు పనిచేస్తారు. జగ్గంపేట రావులమ్మ నగర్ లోని టిడిపి కార్యాలయంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ ను కలిశారు. విజయం సాధించిన వారందరినీ జ్యోతుల నవీన్ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. టిడిపి సీనియర్ నాయకులు రేఖ బుల్లి రాజు మాట్లాడుతూ బత్తుల గణేష్, కుంచె అర్జీ వేణి బలపరిచిన బత్తుల వెంకటేశ్వర్లు ప్యానల్ విజయం సాధించారని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ సహకారంతో రాబోయే ఐదు సంవత్సరాలు మత్స్య సహకార సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని హామీ ఇచ్చారని ఆదరణ పథకం ద్వారా పనిముట్లు అందజేస్తానని మత్స్యకార సంఘ సభ్యులకు అన్ని విధాల సహకరించి చెరువుల అభివృద్ధి కృషి చేస్తామని ఎన్నికల్లో రాజపూడిమత్స్యకార సహకార సంఘ సభ్యులు సెక్రెటరీ, చింతా గంగాధర్, ఉపాధ్యక్షులుడైరెక్టర్లుగా బత్తుల అప్పలరాజు, బత్తుల నూకరాజు, బత్తుల చిన్న అప్పలరాజు, పోలీ మాటి తమ్మయ్య, ఉల్లంసూర్యారావు, బత్తుల గంగయ్య తదితరులు విజయం సాధించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, ఉప్పలపాటి బుల్లెబ్బి, రేఖ బుల్లి రాజు, ముమ్మన దుర్గ, గల్లా శ్రీను మంచాల హేమాద్రి ప్రసాద్, చందక వెంకటరమణ, కందుల సత్యనారాయణ, రేఖా కృష్ణ, తంగ్రంగి అచ్చారావు, మారిశెట్టి సింగరమ్మ, తిరువీధుల పరమటయ్య, చింత అప్పలరాజు, రేఖ రామ నూకరాజు, బత్తుల రాజు, బత్తుల నూకరాజు, బత్తుల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు కు అడ్డం గా విద్యుత్ స్థంభం

## దుడ్డు వారి అగ్రహారం లో రోడ్డు సమస్య- సమస్య పరిష్కారం దిశగా కమీషనర్ చర్యలు



ప్రజా భూమి అమలాపురం ప్రతినిధి

అమలాపురం దుడ్డువారి అగ్రహారం లో గత 30 సంవత్సరాలుగా అక్కడ నివాసం ఉంటున్న కుటుంబాలు రాకపోకలు జరుగుతున్నాయి. ఇప్పటి వరకు అమలాపురం మున్సిపాలిటీ కి ఈ రోడ్డు నిమిత్తం 12 అడుగుల రోడ్డు మార్గం ఇస్తాము అని అక్కడ భూస్వాములు స్థలమును 2003 లో మున్సిపాలిటీ కి రాయడం జరిగింది. 2004 లో మున్సిపాలిటీ లో కూడ తీర్మానం చెయ్యడం జరిగింది ఇప్పటి వరకు సుమారుగా 4 సార్లు ఈరోడ్డు మున్సిపాలిటీ వెయ్యడం జరిగింది. ప్రతి కుటుంబం కూడ మున్సిపాలిటీ కి టాక్స్ కట్టడం జరుగుతుంది. కాని ఈ నెల 12 వ తేదీ శనివారం రొడ్డు మధ్య లో అడ్డంగా పెద్ద సిమెంట్ స్తంభం ఒక భూస్వామి వెయ్యడం జరిగింది. దానిపై సధరు ప్రజానీకం వారిని అడగాగ రోడ్డు కి మేము ఇస్తాము అని రోడ్డు కి సంబంధం లేని ప్రదేశంలో నుండి కొలత వెసి ఇక్కడ దాక మాది అని వాగ్వాదం చెయ్యడం జరిగింది. దానితో అక్కడ ప్రజానీకం పోలిసులని ఆశ్రయించడం జరిగింది. పోలిస్ వారు వచ్చి సదరు మున్సిపాలిటీ అధికారులకు పిర్యాదు చెయ్యవలసిందిగా తెలిపి సదరు భూస్వామి కి ఈ స్తంభం ఇలాగ ఉండటం ప్రమాదం తిసేయమని తెలిపి మున్సిపాలిటీ అధికారులు వచ్చినప్పుడు వారికి సమాచారం తెలపమని చెప్పారు. పోలిస్ వారు స్తంభం తియ్యమని చెప్పిన వారు తియ్యలేదు. స్పందన లో కూడా పిర్యాదు చెయ్యడం జరిగింది. రోడ్డు మధ్యలో ఈ స్తంభం వలన ఏదైనా ప్రమాదం జరిగే అవకాశం ఉంది కనుక దయచేసి అధికారులు స్పందించాలి. స్తంభం పెట్టి నేటికి 4 రోజులు అయిన అధికారుల నుండి ఎలాంటి చర్యలు లేకపోవడం తో అక్కడ నివాసం ఉంటున్న ప్రజానీకం నాయకుల అండదండలతో సదరు భూస్వామి స్తంభం తొలిగించడం లేదు అని 28 వ వార్డ్ ప్రజలు వాపోతున్నారు. తక్షణమే దీనిపై సమగ్ర విచారణ జరిపి ఎవరికి ప్రమాదం జరగకుండా స్తంభం తోలిగించాలి అని కోరారు స్పందించిన కమీషనర్

మున్సిపాల్ కమీషనర్ దుడ్డువారి అగ్రహారం రొడ్డు మధ్యలో నిర్మించిన సిమెంట్ స్తంభం వద్దకు వచ్చి ఇరు వర్గాల వద్ద సమాచారం తీసుకుని తక్షణమే సర్వే నిర్వహించి సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపడతాము అని దుడ్డువారి అగ్రహారం ప్రజలకు భరోసా ఇవ్వటం జరిగింది.

# ఓజోన్ పొర పరిరక్షణ వలసిన బాధ్యత అందరిది....

## ఏలేశ్వరం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ . డి సునీత ప్రిన్సిపల్






ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఏలేశ్వరం నందు రసాయన శాస్త్ర విభాగ అధ్యాపకులు ఎస్ రాజేష్ ఆద్వర్యంలో ప్రపంచ ఓజోన్ పొర పరిరక్షణ దినం సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. డి . సునీత ఓజోన్ పొర పరిరక్షణ గూర్చి విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు ఓజోన్ పొర( ఓ 3 ) అనేది సుమారు భూమికి 15 నుండి 35 కిలోమీటర్ల ఎత్తులో కనిపిస్తుందని, భూమి స్ట్రాటో ఆవరణంలో ఉండి, సూర్యుని నుండి వచ్చే హానికరమైన అతినీలలోహిత ( యు వి ) వికిరణాన్ని గ్రహించి, జీవులను కాపాడే ఒక రక్షణ కవచం అని . ఓజోన్ అణువులు వాతావరణం లోని ఆక్సిజన్ ( ఓ 2 )తో అతినీలలోహిత కాంతి చర్య జరపడం వల్ల సహజంగా ఏర్పడతాయని . క్లోరోఫ్లోరోకార్బన్‌లు ( సి ఎఫ్ సి లు) వంటి వాయువులు ఈ పొరను దెబ్బతీయడం వల్ల “ఓజోన్ రంధ్రం” ఏర్పడిందని , అయితే అంతర్జాతీయ ఒప్పందాల వల్ల ఇది కోలుకుంటోందని . క్లోరోఫ్లోరోకార్బన్‌లు ( సి ఎఫ్ సి లు), ఏరోసోల్ స్ప్రేలు, కొన్ని రకాల ఫ్రిజ్‌లు, పరిశ్రమలు, మోటారు వాహనాల నుండి వెలువడే కాలుష్యం వల్ల ఓజోన్ పొర దెబ్బతింటుందని .

ఓజోన్ పొర క్షీణించడం వల్ల చర్మ క్యాన్సర్, కంటి శుక్లాలు (క్యాటరాక్ట్), చర్మం వృద్ధాప్యం వంటి ఆరోగ్య సమస్యలు వస్తాయని , అలాగే పంటలకు, సముద్ర జీవులకు కూడా హాని కలుగుతుందని . ఓజోన్ పొరను దెబ్బతీసే పదార్థాల వాడకాన్ని తగ్గించడానికి 1987లో ఐక్యరాజ్యసమితి సభ్యదేశాలు మాంట్రియల్ ప్రోటోకాల్‌పై సంతకం చేశాయిని . పర్యావరణానికి హాని చేయని ప్రత్యామ్నాయాలను ఉపయోగించడం, సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహించడం, మొక్కలు నాటడం, చెట్లను నరకకుండా చూడటం వంటివి ఓజోన్ పొరను రక్షించడంలో సహాయపడతాయి. ఓజోన్ పరిరక్షణ లో అందరం భాగస్వాములమై భావి తరాలకు మంచి మనుగడ వాతావరణం ఏర్పరిచే టట్లు చేయాలని కోరారు

కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కె వేంకటేశ్వర రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ప్రయాగ మూర్తి ప్రగడ, అధ్యాపకులు డా. మదీనా, డా. శివ ప్రసాద్, లక్ష్మి, వీరభద్ర రావు, డా. బంగార్రాజు,సతీశ్, కుమారి మేరీ రోజలీనా, పుష్పా, మరియు అధ్యాపకేతర సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# వరద బాధితులకు బియ్యం కూడా ఇవ్వలేని పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం



ప్రజాభూమి, వి.ఆర్.పురం.

మళ్లీ గోదావరి పెరుగుతుంది ఇప్పటికి 5 సార్లు రావడం జరిగింది, అయినా ఇంతవరకు వరద బాధితులకు బియ్యం కూడా ఇవ్వలేని పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం ఉన్నదని, మండలంలోని చిన్న మట్టపల్లి పంచాయతీ సర్పంచ్ పిట్ట రామారావు, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కోటంజయరాజు అన్నారు. పెరుగుతున్న గోదావరి వరదలను దృష్టిలో ఉంచుకొని మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వారు మాట్లాడుతూ ఆగస్టు నుంచి గోదావరి వరదలకు పని లేక ఇబ్బందికరంగా ఉన్న బాధితులకు, ఈ రాష్ట్ర ప్రభుత్వం నిత్య సరుకులు, అలాగే 25 కేజీలు బియ్యం ప్రతి కుటుంబానికి ఇవ్వాలని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. వరదలు ఎన్నిసార్లు వచ్చి వెళ్లిన ఇంతవరకు అందించిన దాఖలు లేవుఅని, రహదారి లేక ఇబ్బంది పడుతున్న బాధితులను తక్షణమే ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కోరంగి పీఏసీఎస్ కమిటీ ప్రమాణ స్వీకారానికి హాజరైన ఎంపీ హరీష్ బాలయోగి



ప్రజా భూమి, అమలాపురం ప్రతినిధి

అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని తాళ్లరేవు మండలం కోరంగి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ బాలయోగి హాజరయ్యారు. స్థానిక ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు ,డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు ,చిక్కాల రామచంద్ర రావు ,చెల్లి వివేగానంద మరియు ముఖ్య నాయకులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో హరీష్ మాట్లాడుతూ నూతన కమిటీ రైతులకు పూర్తి సేవలు అందించాలని సూచించారు. సహకార సంఘాన్ని అభివృద్ధిలో నిలిపేందుకు కృషి చేయడానికి నా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఎంపీ హరీష్ తెలిపారు.


# ప్రతీ గ్రామాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు -వైద్యాధికారి నరేష్



ప్రజా భూమి గండేపల్లి .

గండేపల్లి మండలంలో నేటి నుండి 15 రోజుల వరకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టినస్వస్థ నారీ స్వసక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ప్రత్యేకంగా స్త్రీల కొరకు నిర్వహించబడుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ నరేష్ మాట్లాడుతూ అన్ని గ్రామాలలో 104 సంచార చికిత్స జరుగు రోజులలో ఈ ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంద న్నారు. దీనిలో భాగంగా తల్లి బిడ్డల ఆరోగ్యం, టీకాలు కార్యక్రమం, పోషన్ అభియాన్,యువతుల ఆరోగ్యం(రక్త హీనత,నెలసరి పరిశుభ్రత), అంటువ్యాధుల నివారణ,కేన్సర్ వ్యాధుల నిర్ధారణ, క్షయ నిర్ధారణ, మానసిక ఆరోగ్యం మొదలగు ప్రత్యేక పరీక్షలు ఉచితంగా నిర్వహించి,ఉచిత పరీక్షలు, ఉచిత మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు అందరు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. స్పెషలిస్ట్ వైద్యుల సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.


# మాధురపూడి విమానాశ్రయం లో సెప్టెంబర్ 17న “యాత్రి సేవా దివస్ - 2025” వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి మధురపూడి

రాజమండ్రి విమానాశ్రయంలో సెప్టెంబర్ 17, 2025 (బుధవారం)న “యాత్రి సేవా దివస్ – 2025” ను ఘనంగా నిర్వహించనున్నట్లు విమానాశ్రయ డైరెక్టర్ ఎన్.కె. శ్రీకాంత్ ప్రకటించారు. దేశవ్యాప్తంగా ఎయిర్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎ ఎ ఐ )ఆధ్వర్యంలో అన్ని విమానాశ్రయాలు ఈ దినోత్సవాన్ని ఒకేసారి నిర్వహించనున్నాయి. మంగళవారం ఉదయం స్థానిక రాజమండ్రి ఎయిర్పోర్ట్ పరిపాలన భవనంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విమాన యానం చేసే ప్రయాణికులకు ప్రపంచస్థాయి అనుభవాన్ని అందించేం దుకు ఎ ఎ ఐ తీసుకుంటున్న చర్యలను ప్రతిబింబించేలా ఈ దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలిపారు. ప్రయాణీకులకు సురక్షితమైన, సౌకర్యవం తమైన సేవలు అందించాలనే నిబద్ధతకు ఇది ఒక ప్రతీక అన్నారు.

# విద్యార్థులు వినూత్నంగా ఆలోచిస్తేనే మనుగడ



ప్రజా భూమి గండేపల్లి.

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ లో “వేద 2 కె 25” జాతీయ స్థాయి టెక్ ఫెస్ట్ విజ్ఞానదాయకంగా ముగిసింది. విద్యార్థుల మేధకు పదునుపెట్టి తయారు చేసిన పలు ప్రాజెక్టు లు సృజనాత్మక భావాలకు నూతన ఆలోచనలకు అద్దంపడుతూ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా జరిగిన ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా మేడపాటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు నేడు ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న ఆవిష్కరణలను విశేషాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని వాటిని కూలంకషంగా అవగాహన చేసుకోవాలని సూచించారు. మునుపు రోబోలతో పోటీ పడే విధంగా మన ప్రజ్ఞను పెంచుకోవాలని అనేవాళ్ళ కానీ నేడు ఏఐ తో తీవ్రపోటీ ఏర్పడింది అని వినూత్నంగా ఆలోచిస్తేనే మనుగడ సాధ్యం అని లేకుంటే వెనుకబడిపోతారు అన్నారు. వివిధ విభాగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు



జ్ఞాపిక,ప్రశంసా పత్రం నగదు బహుమతులను అందించారు. విజేతలకు అభినందనలు తెలియజేశారు. ప్రో వైస్ ఛాన్సలర్ ఎంబి శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్ డా ఎస్ రమాశ్రీ, డా ఆదిరెడ్డి రమేష్,డా రవి తంగజన్,రిజిస్ట్రార్ జి సురేష్,వేద – 2కె 25 కో ఆర్డినేటర్ డా డి కిషోర్,వివిధ విభాగాల డీన్ లు, విభాగాధిపతులు, ఉపాధ్యాయ సిబ్బంది, వివిధ యూనివర్సిటీ లు కళాశాలల నుండి వచ్చిన విద్యార్థులు పాల్గొన్నారు.



## దోని ముక్కల, నెలగొండ గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'



ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:
మండల పరిధిలోని దోని ముక్కల, నెలగొండ గ్రామాల్లో మంగళవారం మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల పంటల సాగులో మీరైన యాజమాన్య పద్ధతుల గురించి మండల వ్యవసాయ అధికారిణి డి. లీనా వసుంధర రైతులకు తెలియజేశారు. వేరుశనగ పంటలో రసం పీల్చే పురుగులైన పచ్చ దోమ, పేను బంక, తామర పురుగులు వాటి గురించి పంటను కాపాడుకునేందుకు ఒక లీటరు నీటికి ట్రైం తేట్ 2.0 మిల్లి లీటర్లు కలిపి పిచికారి చేయాలని సూచించారు. అలాగే మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణకు ఇమామేక్టివ్ బెంజోయేట్ 0.4 గ్రాములు ఒక నీటికి కలిపి సుడులు లేక మొవ్వ లోపలి ఆకులు పూర్తిగా తడిచేలా పిచ్చికారి చేయాలన్నారు. వరిలో సుడిదోమ నివారణకు బుప్రో ఫిజిన్ 1.6 మీ. లీ. లేక ఒక లీటర్ నీటిలో ఇతోఫెన్ ప్రాక్స్ 2 మిల్లీ లీటర్లు కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈఓ లు నాగరాజు, అనిత, వీహెచ్ఏ దివ్యవాణి, ఏఈఓ శివరాజ్, రైతులు రాము, నారాయణస్వామి, లక్ష్మన్న, మల్లికార్జున, కేశవ, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వర్మీ కంపోస్ట్ తయారీపై అవగాహన కల్పించండి




ప్రజాభూమి, హిందూపురం టౌన్
వర్మీ కంపోస్ట్ తయారీపై ప్రజలకు అవగాహన కల్పించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరస్వతి సూచించారు. మంగళవారం హిందూపురం రూరల్ మండల పరిధిలోని తుమకుంట పంచాయతీలో ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి శివకుమార్ తో పాటు పర్యటించి పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వర్మీ కంపోస్ట్ తయారు చేసే షెడ్డు పరిశీలించి ఎరువు తయారీపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా పంచాయతీ కార్యాలయం దగ్గర ప్రహరీ గోడ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అనంతరం సచివాలయాన్ని సందర్శించి, అన్ని సర్వీసులు వాట్సప్ మిత్ర ద్వారా అందించేందుకు పురోగతి పెంచాలని సచివాలయం సిబ్బంది కి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సచివాలయం సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్, హరిత రాయబారులు పాల్గొన్నారు

## రైలు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలోని గుడ్డం దేవాలయ సమీపంలో ఉన్న రైలు పట్టాలపై గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు హెడ్ కానిస్టేబుల్ శశి కుమార్ తెలిపారు. మృతి చెందిన వ్యక్తి వయసు దాదాపు 25 సంవత్సరాలు ఉంటుందన్నారు. సమాచారం అందిన వెంటనే సంఘటనా స్థలాన్ని చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడిని గుర్తించగలిగిన వ్యక్తులు హిందూపురం రైల్వే స్టేషన్ లో సంప్రదించాలని ఆయన సూచించారు.

## 'నేతన్న భరోసా' పథకాన్ని అమలు చేయాలి
### -వినతిపత్రం అందజేసిన కార్మికులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉచిత విద్యుత్ అమలు చేయడంతో పాటు నేతన్న భరోసా పథకాన్ని ప్రారంభించాలని కోరారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నివాసం వద్ద ఆయన వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య కు చేనేత ఐక్యవేదిక ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ, చేనేత కార్మి కులకు కూటమి ప్రభుత్వ ఎన్నికల హామీగా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలు చేస్తామని చెప్పడం జరిగిందన్నారు. ఆ పథకాన్ని వెంటనే అమలు చేసి కార్మికులకు అండగా నిలవాలన్నారు. అలాగే 'నేతన్న భరోసా పథకం' వెంటనే అమలు చేయాలని కోరారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి సంబంధిత అధికారులతో చర్చించి త్వరితగతిన ఉచిత విద్యుత్ అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక సభ్యులు దేవరాజు, బాబు సాబ్, అమర్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓజోన్ పొరను కాపాడాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్
ఓజోన్ పొర పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని మండల విద్యాశాఖ అధికారులు గంగప్ప, ప్రసన్న లక్ష్మిలు సూచించారు. మంగళవారం హిందూపురం మండల పరిధిలోని పూలకుంట ఉన్నత పాఠశాలలో ఓజోన్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రిఫ్రిజిరేటర్లు, ఏసీలు, వాహనాల వాడకం తగ్గించాలన్నారు. క్రిమి సంహారక మందులు, రసాయన ఎరువుల వాడకం తగ్గినప్పుడే వాతావరణం దెబ్బతినకుండా ఉంటుందని తెలిపారు. పచ్చదనాన్ని పెంపొందించడం వల్ల మాత్రమే ఓజోన్ పొర దెబ్బ తినకుండా కాపాడుకోవచ్చని తెలిపారు. దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు చెట్లను పెంచాలని కోరారు. అందరూ ఓజోన్ పొరను కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కేశవమూర్తి, పిడి శ్రీనివాసులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## హిందూపురాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించాలి
### -రాజకీయ పార్టీల ఐక్యవేదిక నాయకుల డిమాండ్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



జిల్లా కేంద్రానికి అవసరమైన అన్ని అర్హతలు ఉన్న హిందూపురాన్ని ప్రభుత్వం వెంటనే జిల్లా కేంద్రంగా ప్రకటించాలని రాజకీయ ఐక్య పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక రోడ్లు భవనాల అతిథి గృహంలో రాజకీయ పార్టీల ఐక్యవేదిక నాయకులు సమావేశమై పలు అంశాలపై చర్చించారు.
ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్యామ్ కిరణ్, రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ జిల్లా కార్యదర్శి ఏ.శ్రీనివాసులు, ఎం.ఎస్.ఎఫ్. జిల్లా అధ్యక్షులు రవికుమార్, హిందూపురం ట్రేడ్ యూనియన్ నాయకులు అమానుల్లా, సమాజవాది పార్టీ తౌసిఫ్, ఆలిండియా బి. ఎస్.పి జిల్లా అధ్యక్షులు హరికుమార్, ఎంఐఎం పార్టీ మున్నా, జై భారత్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, ఏపీ ఆర్.ఎస్.పి పార్టీ కోడుమూరు ప్రసాద్, దళిత సమైక్యత జిల్లా అధ్యక్షులు ఎస్.నారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రంలో 32 జిల్లాలు ఏర్పాటు చేయాలని కూటిమి ప్రభుత్వం ఏడు మంది మంత్రులను కమిటీగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మంత్రుల కమిటీ ఇచ్చే నివేదికపై ఆధారపడి కొన్ని జిల్లాలు సవరిస్తారన్నారు. కొన్ని జిల్లాలను కొత్తగా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోందని, ఈ తరుణంలో ఆ కమిటీ సభ్యులకు, రాష్ట్ర ప్రభుత్వానికి హిందూపురం ప్రజల తరఫున రాజకీయ పార్టీల ఐక్యవేదిక హిందూపురాన్ని జిల్లా కేంద్రం చేయాలన్నారు. జిల్లా కేంద్రానికి అనువైన వాతావరణం ఇక్కడ ఉందని, పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రం అయిన హిందూపురం కు జిల్లా కేంద్రానికి అవసరమైన అన్ని అర్హతలతో పాటు, అన్ని వసతులు కూడా ఉన్నాయన్నారు. మాజీ ముఖ్యమంత్రివర్యులు నందమూరి తారక రామారావు ఉన్నంతకాలం ఈ నియోజకవర్గ తనను ఆశీర్వదించి గెలుపు అందించిన ప్రాంతంగా చెప్పారని, ఆనాటి నుండి ఈనాటి వరకు తెలుగుదేశం పుట్టినిల్లుగా ఇక్కడ గెలుపు పొందుతూనే ఉందని పేర్కొన్నారు. కనీసం దీనినైన గుర్తించి హిందూపురాన్ని జిల్లా కేంద్రంగా గుర్తించాలని కోరారు. ఈ సమావేశంలో ఆయా రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే విగ్రహావిష్కరణ
### పూలే ఆశయ సాధనకై కృషి చేయాలి : జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ
### మహిళా చైతన్య దీప్తి సావిత్రిబాయి పూలే : ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి



జ్యోతిబా పూలే దంపతుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాల సాధనకు సమాజంలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా పరిషత్ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో జడ్పీ చైర్మన్ తన సొంత నిధులతో 6 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, శాసన మండలి సభ్యురాలు మంగమ్మ , విశిష్ట అతిథులుగా అనంతపురం జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణన్ శర్మ , శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పలువురు ఎంపీపీలు జడ్పీటీసీలు బీసీ సంఘాల ప్రతినిధులు వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.తొలుత పూజా కార్యక్రమం నిర్వహించి శిలాఫలకాలను ప్రారంభించారు. అనంతరం మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహం ప్రక్కనే ఏర్పాటుచేసిన స్వర్గీయ సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ లాంఛనంగా ఆవిష్కరించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని పీడిత వర్గ స్త్రీల అభివృద్ధికి ఆ మహనీయురాలు చేసిన కృషి ఎంత గొప్పదని పేర్కొన్నారు.. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మనదేశంలో ఆడపిల్లల చదువు వాళ్ళ అభివృద్ధి గురించి మాట్లాడుకోవాలంటే ముందుగా గుర్తుకు వచ్చేది సావిత్రిబాయి పూలే అని పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు.ముఖ్యంగా బాల్యవివాహాలకు మూఢనమ్మకాలకు సతి సహగమనానికి వ్యతిరేకంగా తన భర్త జ్యోతి బా పూలే తో కలిసి అనేక ఉద్యమాలను నడిపినట్లు ఎంపీ తెలిపారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ బీసీ మైనార్టీల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు ఎంపీ లక్ష్మీనారాయణ తెలిపారు. భారతదేశ ప్రధాని మోది అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో బీసీ వర్గాల అభ్యున్నతి కి కృషి చేయడం జరుగుతున్నట్లు ఎంపీ పేర్కొన్నారు. ముఖ్యంగా బీసీ చట్టాల అమలుకు ప్రభుత్వాలుచర్యలు తీసుకున్నాయని 43 శాతం బీసీల రిజర్వేషన్ చట్టం అమలుకు సన్నాహాలు జరుగుతున్నట్లు ఎంపీ. అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో శివశంకర్ డిప్యూటీ సీఈఓ వెంకటసుబ్బయ్య, పలువురు ఎంపీపీలు జడ్పీటీసీలు వివిధ శాఖల అధికారులు బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ నిధులను ఎంపీటీసీలకు కేటాయించాలి
### ఎంపీడీవోతో ఎంపీటీసీలు వాగ్వివాదం

ప్రజా భూమి,లేపాక్షి




లేపాక్షి మండల పరిషత్ అభివృద్ధి నిధులను ఎంపీటీసీలకు కేటాయించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల ఉపాధ్యక్షులు అంజన రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు బషీర్లు మాట్లాడుతూ, ఇటీవల జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీడీవో మండలానికి వచ్చిన అభివృద్ధి నిధులు సగం తెలుగుదేశం పార్టీ నాయకులకు ఇచ్చినట్లు పేర్కొనడం బాధాకరమైన విషయం అన్నారు . మండల అభివృద్ధి నిధులు ఏడాది క్రితం 92 లక్షలు మంజూరైందన్నారు. ఇప్పటివరకు అభివృద్ధి పనులకు ఆ నిధులను ఎంపీటీసీలకు మంజూరు చేయక ఎంపీడీవో నిర్లక్ష్యంగా వ్యవహరించడం మంచిది కాదన్నారు. ఎంపీడీవో ఏకపక్షంగా వ్యవహరిస్తున్నట్లు వారు తెలిపారు. ఆ సమయంలో అక్కడికి వచ్చిన ఎంపీడీవో నరసింహమూర్తితో మండల ఉపాధ్యక్షులు అంజన రెడ్డి వాగ్వివాదానికి దిగారు. పలు విషయాలపై వారు ఎంపీడీవోను ప్రశ్నించారు. మేజర్ పంచాయతీ అయిన లేపాక్షి లో అభివృద్ధి పనులకు పెద్ద ఎత్తున నిధులు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, ఎంపీటీసీ లందరికీ అభివృద్ధి నిధుల విషయంలో న్యాయం చేస్తామని పేర్కొన్నారు. అంతవరకు నిధులను విడుదల చేసేది లేదన్నారు. ప్రత్యేక మండల సమావేశాన్ని జరిపిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కు ఎంపీటీసీలు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ సయ్యద్ నిసార్ అహ్మద్, నాయకులు చలపతి, బోర్ల ఆంజన రెడ్డి, ప్రభాకర్ గౌడ్, కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, మల్లన్న, ఈడిగ శ్రీనివాసులు, శ్యాం ప్రసాద్ రెడ్డి, తిప్పన్న, అన్సార్, ఇర్ఫా న్ లతోపాటు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోటార్ బైకుల దొంగ అరెస్టు- నాలుగు మోటర్ బైకులు స్వాధీనం

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:




మోటార్ బైకులను అపహరిస్తున్న దొంగను మంగళవారం కసాపురం పోలీసులు అరెస్టు చేసి అతని నుండి నాలుగు మోటర్ బైకులను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ పంపుతున్నట్లు కసాపురం ఎస్ఐ వెంకటస్వామి తెలిపారు. కర్నూలు జిల్లా, వెల్దుర్తి మండలం, లక్ష్మీనగారం కు చెందిన పింజరి షేక్షావలి కర్నూలు ప్రాంతంలోనే కాకుండా గుంతకల్లు ప్రాంతంలో కూడా మోటర్ బైకులు అపహరిస్తున్నాడని ఎస్ఐ తెలిపారు. దీంతో మంగళవారం పట్టణ శివారులోని మద్దికెర రహదారిలో బుగ్గ సంగాల వద్ద ఉన్న పింజరి షేక్షావలిని అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. అతని వద్ద ఉన్న బజాజ్ పల్సర్ 125 సీసీ తోపాటు నాలుగు మోటర్ బైకులను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇందుకు గుంతకల్లు రూరల్ సిఐ ఎన్. ప్రవీణ్ కుమార్, కసాపురం ఎస్సై వెంకటస్వామి, తమ సిబ్బంది సహాయంతో పింజరి షేక్షావలి, వయస్సు 43 సంవత్సరాలు, %వా/శీ% పింజరి ఖలీల్, %ఱ.చీశీ%.4-18, మెయిన్ బస్టాండు, లక్ష్మీ నగారం, లంజబండ, వెల్దుర్తి మండలం, కర్నూల్ జిల్లా అను అతన్ని గుంతకల్ మండలం, సంగాల గ్రామానికి దగ్గరలోని బుగ్గ సంగాల దగ్గర 15.09.2025 వ తేది సాయంత్రం 05.30 పట్టుకొని అతని వద్ద ఉన్న దొంగలించబడిన బజాజ్ పల్సర్ 125 నాలుగు మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకున్నారు. ఈ నిందితుడి పై ఇప్పటికే కసాపురం పోలీస్ స్టేషన్లో సి ఆర్ నంబర్ 72/2025 యు)ఎస్ 303(2) బిఎన్ఎస్, కసాపురం పోలీస్ స్టేషన్, క్రైమ్ నెంబర్ 73/2025 అండర్ సెక్షన్ 303(2) బి ఎన్ ఎస్, కర్నూలు నగర పోలీసు స్టేషన్ లో క్రైమ్ నెంబర్86/2023 అండర్ సెక్షన్ 379,గుంతకల్లు టౌన్ టౌన్ పోలీసు స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 71/2025 అండర్ 303(2) బి ఎన్ ఎస్ కేసులు నమోదయ్య అన్నారు అన్నారు. ఈ కేసుల్లో కేసులలో ప్రతిభ కనబరచిన సీఐ ఎన్. ప్రవీణ్ కుమార్, ఎస్సై వెంకటస్వామి, ఏఎస్ఐ శ్రీనివాసులు,కాని స్టేబుళ్లుఓబులేష్, జాఫర్, కిషోర్ కుమార్, దివాకర్, ఐటీ కోర్ టీం రఘు, అంజి, బాష, నజీర్, కుల్లాయప్ప, దాదా ఖలందర్ లను గుంతకల్లు డిఎస్పి ఆముదాల శ్రీనివాస్ అభినందించారు.

## మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు
### -మోడల్ కాలనీ-1 లో పర్యటించిన మున్సిపల్ చైర్మన్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం వార్డు పర్యటనలో భాగంగా మోడల్ కాలనీ -1లో ఆయన మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, శ్రీనివాసరావు, బాలాజీ మున్సిపల్ అధికారులతో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా నేరుగా ప్రజలతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుండి సమస్యలు తెలుసుకున్న నేతలు స్పందిస్తూ మోడల్ కాలనీ-1 లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని చెప్పారు. రహదారులు, మురికి కాలువల నిర్మాణం చేపడతామని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వార్డు ప్రజలకు నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో త్వరలో విడుదల కానున్న రూ.92 కోట్లతో వార్డుల అభివృద్ధి దిశకు తీసుకెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అంజలి రెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్, మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ సెంట్రల్ సీడ్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి, వార్డు ఇంచార్జీ అరుణమ్మ, టీడీపీ నాయకులు మురళీ దేశాయ్, రామంజినేయులు, ఇస్మాయిల్, నాగేష్, మున్సిపల్ ఇంజనీర్ దస్తగిరి, డిఈఈ మదన్ కుమార్, ఏ.ఈ. జనార్ధన్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి ఆందోళన బాట పట్టిన విద్యుత్ శాఖ ఉద్యోగులు.


ప్రజా భూమి, లేపాక్షి



రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ శాఖ ఉద్యోగులు ఐకాస ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారానికి ఆందోళన బాట పట్టారు. అందులో భాగంగా మండల కేంద్రమైన లేపాక్షిలో మంగళవారం నల్ల బ్యాడ్జీలను ధరించి విద్యుత్ శాఖ ఉద్యోగులు విధులను నిర్వహించారు. అదేవిధంగా 17,18 తేదీల్లో విద్యుత్ శాఖ సర్కిల్ కార్యాలయాల ముందు భోజన విరామ సమయంలో ధర్నాలు చేపట్టడం జరుగుతుందని వారు తెలిపారు. 19, 20 తేదీల్లో విద్యుత్ శాఖ సర్కిల్ కార్యాలయాల వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈనెల 22న జిల్లా కేంద్రంలో ఉద్యోగులు శాంతి ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కు వినతి పత్రం అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు. సమస్యలు పరిష్కరించే వరకు దశలవారీ ఉద్యమాన్ని నిర్వహిద్దామని ఐకాస నిర్ణయించినట్లు వారు తెలిపారు.

## సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం
### -నూతన ఇళ్ళ నిర్మాణాల కోసం రూ. 2.50 లక్షలు సబ్సిడీ
### - అంగీకార్ 2025 కరపత్రాల విడుదలలో మున్సిపల్ చైర్మన్

ప్రజాభూమి, హిందూపురం టౌన్
పట్టణాలతోపాటు గ్రామీణ ప్రాంతాలలో ఇల్లు లేని పేదల సొంతింటి కలను నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం మున్సిపల్ కార్యాలయ ఆవరణంలోని కౌన్సిల్ హాలులో అంగీకార్ 2025 కరపత్రాలను మునిసిపల్ కమిషనర్ మల్లికార్జున, గృహ నిర్మాణ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ తో కలిసి చైర్మన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రధానమంత్రి ఆవాజ్ యోజన 2.0 పథకం కింద హిందూపురం పురపాలక సంఘంలో 427 ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. సొంత స్థలం ఉండి, ఇల్లు లేని వారికి కేంద్ర ప్రభుత్వం రూ. 1.50 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం రూ. 1 లక్ష సబ్సిడీ కింద మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇళ్ల నిర్మాణాల అనంతరం ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకానికి ఎంపిక చేస్తామన్నారు. వీరితోపాటు ఇప్పటికే ఇళ్లు మంజూరు చేసిన వారిని సైతం




లబ్ధిదారులుగా ఎంపిక చేసి సూర్య ఘర్ యోజనలో అవకాశం కల్పిస్తామన్నారు. ఈ పథకాన్ని సొంత స్థలం ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు వెంకటేష్, జనసేన నాయకులు రాము, బిజెపి నాయకులు రమేష్ రెడ్డి, మునిసిపల్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ చంద్రమ్మ, మెప్మా సీఎం గంగులయ్య, గృహ నిర్మాణ శాఖ ఏఈ ఫణీంద్ర, గృహ నిర్మాణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



# దసరా మహోత్సవాలకు తరలి రండి - అమ్మవారి ఆశీస్సులు పొందండి

## ఆలయ చైర్మన్ తిరుమల శెట్టి నాగేంద్రప్రసాద్

**ప్రజాభూమి, పులివెందుల**



పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపం లో నడిబొడ్డున కొలువైవున్న శ్రీ అంకాలమ్మ తల్లి దేవస్థానంలో దేవి శరన్నవరాత్రులను పురస్కరిం చుకొని దసరా మహోత్సవాలకు తరలి వచ్చి అంకాలమ్మ తల్లి ఆశీస్సులు పొందాలని ఆలయ చైర్మన్ తిరుమల శెట్టి నాగేంద్ర ప్రసాద్ పులివెందుల నియోజకవర్గం ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల సెప్టెంబర్ 22వ తేదీ సోమవారం నుండి అక్టోబర్ రెండవ తేదీ వరకు అంకాలమ్మ తల్లి దేవస్థానంలో ప్రతి సంవత్స రం లాగే యధావిధిగా సాంప్రదాయంగా భక్తిశ్రద్ధల తో దేవి శరన్నవరాత్రులను, ప్రతిరోజు ఒక్కొక్క అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చేం దుకు ఆలయ కమిటీ ఎండోమెంట్ సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, అమ్మవారి సేవలో పూజ ఉభయదారులుగా చేరదలచిన వారు ఆలయం వద్ద అర్చకులు సురేష్ బాబు, చైర్మన్ బ్యాటరీ ప్రసాద్ లను సంప్రదించవలెనని తెలియజేస్తూ, విజయదశమి వేడుకలకు ప్రతి ఒక్కరూ తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు పొందా లని, చైర్మన్ ప్రసాద్, ఎండోమెంట్ కార్య నిర్వహణ అధికారి రమణ, కమిటీ సభ్యులు నాగభూషణ్ శెట్టి, రాముడు, బోనాల అంజలి, రాజా, సుజాత వరలక్ష్మి సుశీల తదితరులు పిలుపునిచ్చారు.

# పాఠశాల లో ఉర్దూ మీడియంను ప్రవేశ పెట్టాలి ఎమ్మెల్సీకి వినతి



**ప్రజాభూమి,పులివెందుల**

విద్యాసంస్థల్లో ఉర్దూ మీడియంను ప్రవేశపెట్టాలని కోరుతూ పులివెందులలోని బాలికల జూనియర్ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాలల అధ్యాపకులు శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రాన్ని మంగళవారం ఆయనకు సమర్పించారు. ఈ సందర్భంగాఈ ప్రాంతంలోని విద్యార్థినుల భాషా అవసరాలను దృష్టిలో ఉంచుకొని,ఉర్దూ మీడియం ను ప్రారంభించడం వల్ల అనేకమంది విద్యార్థినులు ఉన్నత విద్యను సులభంగా కొనసాగించవచ్చని అధ్యాపకులు ఆయనకు వివరించారు. ఇందుకు ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి సానుకూలంగా స్పందిం చి ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన అనుమతులు లభించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి

## - పరిశుభ్రతే ఆరోగ్యానికి చిహ్నం




**ప్రజాభూమి, వేంపల్లె**

ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తాళ్లపల్లి పిహెచ్సి వైద్యురాలు డా.సుభాషిణి సూచించారు. మంగళవారం ఏపి రెసిడెన్షియల్ గురుకుల మైనారిటీ పాఠశాలని ఆమె సందర్శించారు. జ్వరం తదితర లక్షణాలపై పరిక్షించి అవసరమైన మందులు పంపిణీ చేశారు. అలాగే దోమల నివారణ, వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని, ఆహారం తీసుకునే ముందు రెండు చేతులు శుభ్రం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుగుణమ్మ, డిహెచ్ఇఓ షఫిఉన్నిషా, సూపర్వైజర్ అంకయ్య, సిహెచ్ఓ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# గండి క్షేత్రం శ్రీ వీరాంజనేయ స్వామి వారిని దర్శించుకున్న జయచంద్రా రెడ్డి

**ప్రజాభూమి, చక్రాయపేట**

రాయలసీమ జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన గండిక్షేత్రంలోని శ్రీ వీరాంజనేయ స్వామిని వారిని వేంపల్లి శ్రీ లక్ష్మి వృషభాచలేశ్వర దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ సింగారెడ్డి జయచంద్రారెడ్డి మంగళవారం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అర్చకులు రఘుస్వామి, సాయిస్వామి లు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం గండి ఆలయ చరిత్ర గురించి ఆయనకు వివరించారు. అనంతరం గండిక్షేత్రం ఆలయ పనులను ఆయన పరిశీలించారు. ఆలయ పనులను వేగవంతం చేసి భక్తులకు పురాతన శ్రీ వీరాంజనేయ స్వామి వారి దర్శన భాగ్యం కల్పించాలని ఆయన సూచించారు.



# పి.ఆర్.సి కమిటీ ఏర్పాటు, ఐ.ఆర్ మంజూరు పై ప్రభుత్వం స్పందించాలి

## - ఎస్.టి.యు నాయకులు

**ప్రజాభూమి,పులివెందుల**




రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, పెన్షనర్లకు జూలై 2023 నుండి అమలు కావలసిన 12వ పిఆర్సి ఇప్పటికే 26 నెలలు ఆలస్యమైందని, అధికారంలోకి వచ్చిన వెంటనే పిఆర్సి అమలు చేస్తామన్న ప్రభుత్వం స్పందించడం లేదని రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆం.ప్ర (ఎస్.టి.యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథ రెడ్డి ఆరోపించారు. ఈ సందర్భం గా మంగళవారం పులివెందుల మండలం లో పలు పాఠశాలలను సందర్శించి ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ఉద్యోగ, పెన్షనర్లకు 2024 జనవరి నుండి ఇప్పటి వరకు నాలుగు డీఏలు బకాయి పడిందని, ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు అయినప్పటికీ ఒక్క డిఏ కూడా మంజూరు చేయకుండా మొండి చేయి చూపిస్తున్నదన్నారు. ఆర్థిక బకాయిల చెల్లింపుపై ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని కూడా నిలబెట్టుకోవడం లేదన్నారు. ఏ ప్రభుత్వం అయినా అధికారంలోకి రాకముందు సిపిఎస్ ఉద్యోగులకు మెరుగైన పెన్షన్ విధానం అమలు చేస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక మొండి చేయి చూపి స్తున్నారన్నారు. 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలుపై ఆర్థిక శాఖ ఉత్తర్వులు ఇవ్వకుండా మీనమేషాలు లెక్కిస్తుందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి 12వ పిఆర్సి కమిటీ ఏర్పాటు చేయాలని, 30 శాతం మధ్యంతర భృతిని చెల్లించాలని, ఆర్థిక బకాయిల చెల్లింపుకై రోడ్ మ్యాప్ ప్రకటించాలని, సిపిఎస్ రద్దు, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలుపై నిర్ణయం ప్రకటించాలని, ఆర్థికపరమైన, విద్యారంగ పరమైన సమస్యల సాధన కోసం అక్టోబర్ 7న విజయవాడలో ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఉద్యోగ,ఉపాధ్యా య పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులు బి సుధాకర్ రెడ్డి రాష్ట్ర కౌన్సిలర్లు ఏవి సుధాకర్ రెడ్డి, అంగడి నాగేంద్ర, రీజినల్ కన్వీనర్ జి మల్లేష్, సీనియర్ నాయకులు ఎస్.శంకర్ నాయక్, మండల బాధ్యులు శ్రీధర్ రావు, శ్యామ్ కుమార్ రెడ్డి, పి అలీబాబా సోమ సుబ్బిరెడ్డి, నాగరాజు, పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయికి చింతరాజుపల్లె జెడ్పీ హైస్కూల్ విద్యార్థుల ఘన విజయయాత్ర

## జిల్లా స్థాయి నెట్‌బాల్ సెలెక్షన్ టోర్నమెంట్‌లో 9 మంది విద్యార్థులకు ఎంపిక

**ప్రజా భూమి ఒంటిమిట్ట:**



కడప జిల్లా రామనపల్లెలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి నెట్‌బాల్ సెలెక్షన్ పోటీల్లో ఒంటిమిట్ట మండలం చింతరాజుపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఘన విజయం సాధించారు. మొత్తం తొమ్మిది మంది విద్యార్థులు తమ అద్భుత ప్రతిభను చాటుతూ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం గర్వకారణంగా ఉందిఅండర్–14 బాలికల విభాగం: ఈ విభాగంలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థినులు ఆర్. రోహిణి, పి. సుప్రజ, కే. పూజిత దేవి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. వీరు తమ జట్టు విజయానికి ప్రధాన స్తంభాలుగా నిలిచారు అండర్ 14 బాలురు విభాగం: 9వ తరగతి విద్యార్థులు కే. వెంకట సాయి, ఆర్. వినోద్ పోటీల్లో విశేషంగా రాణించి ఎంపికయ్యారు అండర్–17 బాలురు విభాగం: 10వ తరగతి విద్యార్థులు ఏ. అభిలాష్, కే. గౌతమ్ తమ ఆటతీరుతో జడ్జీలను మెప్పించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు అండర్–17 బాలికల విభాగం: 9వ తరగతి చదువుతున్న కె. రక్షిత గౌరీ, 10వ తరగతి విద్యార్థిని కె.బుజ్జి ఎంపిక కావడం గర్వకారణం ఈ ఘనతకు ముఖ్య కారణం శ్రమించిన ఫిజికల్ డైరెక్టర్ శ్రీ పి. వెంకటసుబ్బయ్య గారి మార్గదర్శనం. మారుమూల గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థుల్లో ఇంత ప్రతిభను వెలికి తీసిన వారి కృషి ప్రశంసనీయమని, ఎంపికైన విద్యార్థులకు ముందున్న రాష్ట్రస్థాయి పోటీలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ హెచ్ఎం శ్రీమతి పి.మేరీ గారు, స్కూల్ కమిటీ చైర్మన్ శ్రీ ఆర్. నరసింహులు గారు, ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, గ్రామీణ ప్రాంతాల్లోనూ క్రీడల్లో అంతర్జాతీయ స్థాయి ప్రతిభవంతులు ఎదగగలరన్న విశ్వాసం మరింత బలపడిందని పాఠశాల సిబ్బంది పేర్కొన్నారు.

# ఓజోన్ పొరను కాపాడుదాం - జీవవైవిధ్యాన్ని రక్షించుకుందాం

## సిద్ధవటం: జె.వి.వి జిల్లా అధ్యక్షులు సమీర్ బాష పిలుపు

**ప్రజాభూమి ఒంటిమిట్ట:**



సిద్ధవటం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 16న ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం నిర్వహించడం జరుగుతోంది. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక (జె.వి.వి) కడప జిల్లా అధ్యక్షులు సమీర్ బాష ఓజోన్ పొర ప్రాముఖ్యతను తెలియజేస్తూ, ప్రజల్లో చైతన్యం పెంచే విధంగా పిలుపునిచ్చారు ఓజోన్ పొర లేకపోతే జీవం ఉండదు. కాలుష్యాన్ని తగ్గిద్దాం – ఓజోన్ పొరను కాపాడుదాం," అని సమీర్ బాష అన్నారు ఓజోన్ పొర భూమి చుట్టూ పరస్పర సహకారంగా ఏర్పడిన ఒక సహజ రక్షణ కవచం. ఇది సూర్యుని నుండి వచ్చే హానికరమైన అల్ట్రావైలెట్ (యు వి) కిరణాలను శోషించి, భూమిపై జీవరాశిని రక్షిస్తుంది. కానీ పారిశ్రామిక ప్రగతి పేరుతో మనం ఉపయోగిస్తున్న కొన్ని రసాయనాలు – ముఖ్యంగా క్లోరోఫ్లోరో కార్బన్లు (సి ఎఫ్ సి ఎస్), హాలోన్స్, కార్బన్ టెట్రాక్లోరైడ్ వంటివి – ఈ పొరను తినేస్తున్నాయని సమీర్ బాష వివరించారు ఈ రసాయనాల వల్ల చర్మ క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయి, కంటి సంబంధిత వ్యాధులు అధికమవుతున్నాయి,వ్యవసాయ ఉత్పత్తులు తగ్గుతున్నాయి,అంతటా వాతావరణ మార్పులు తలెత్తుతున్నాయి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరిని ఆహ్వానిస్తూ.ఓజోన్ పొర రక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత తీసుకోవాలని సమీర్ బాష పిలుపునిచ్చారు. పర్యావరణాన్ని కాపాడడం అనేది మన భవిష్యత్ తరాల భద్రతకు పెట్టుబడి అంటూ, పాలకులు కూడా దీని పట్ల గంభీరంగా వ్యవహరించాలని సమీర్ బాష కోరారు ఈ సందర్భంగా విద్యార్థులు, యువత, గృహిణులు, రైతులు, ప్రతి ఒక్కరూ తమ వాతావరణ బాధ్యతను గుర్తించి, ఓజోన్ పరిరక్షణ దిశగా ఒక చిన్న అడుగు వేసినా, అది పెద్ద మార్పుకు నాంది అవుతుందని పేర్కొన్నారు.

# ఆర్కేవ్యాలీలో ఓజన్ డే వేడుకలు



**ప్రజాభూమి, వేంపల్లె**

ఆర్జియూకేటీ పరిధిలోని ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలో ప్రపంచ ఓజన్ డే దినోత్సవ వేడుకలను నిర్వహించారు. మంగళవారం ఎన్ఎస్ఎస్ 8,14,1 విభాగాల ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ, స్థిరత్వంపై అవగాహన కల్పించారు. అలాగే ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కుమారస్వామి గుప్తా పాల్గొని మాట్లాడుతూ భూ వాతావరణం చుట్టూ ఓజన్ పొర రక్షణగా ఏర్పడి సూర్యుని ద్వారా విడుదలయ్యే శక్తివంతమైన కిరణాల నుంచి జీవ ప్రపంచాన్ని రక్షిస్తుందన్నారు. ఓజన్ పొరను రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతని సూచించారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి రవికుమార్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు డా.రమేష్, డా.దీప్తి, అధికారులు సత్యానంద్, తిరుపతిరెడ్డి, అనిత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ పారామెడికల్ కోర్సుల అడ్మిషన్ల తేదీ పొడిగింపు

## ఏ పీ పీ ఎం బీ బోర్డు విడుదల చేసింది.

**ప్రజా భూమి, కడప సిటీ :**

రెండేళ్ల కాల వ్యవధి పారా మె డికల్ అలైడ్,హెల్త్ కేర్ డిప్లొ మా కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. పారా మెడి కల్ తర్ఫీదు కోర్సు నందు ప్రవే శం కొరకు ఇంటర్మీడియట్ పా సైన అభ్యర్థుల నుండి దరఖా స్తులు కొరబడుతున్నవి. ఈ శి క్షణ కడప జిల్లా నందు గుర్తిం పు పొందిన ప్రైవేటు పారా మే డికల్ శిక్షణా కేంద్రాలలో యువ బడుతుంది. దరఖాస్తుల గడు వును 27 సెప్టెంబర్ 2025 తే దీ వరకు పొడగించడం జరిగిన ది. అర్హత గల వారు దరఖాస్తు 27 సెప్టెంబర్ 2025 తేదీ సా యంత్రం 5 గంటల లోపు జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి కడ ప వారి కార్యాలయంలో అంద చేయవలెను. పూర్తి వివరాల కొ రకు,దరఖాస్తు చేసుకొనుటకు అధికార వెబ్‌సైట్ డబ్ల్యూ డ బ్ల్యూ డబ్ల్యూ. ఏ పి ఎస్ ఏ హెచ్ పిసి.కం.లో చూడగలరు. ఈ ప్రకటనజిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి, వై ఎస్ ఆర్ కడప వారిచే విడుదల చేయబడినది.

# డాక్టర్ కోలా ప్రసాద్ కు భారత గౌరవ అవార్డు ప్రధానం

**ప్రజాభూమి,పులివెందుల**



పులివెందుల పట్టణానికి చెందిన దళిత ఫెడరేషన్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్ కు భారత గౌరవ అవార్డు ప్రధాన కార్యక్రమాన్ని రాజస్థాన్ స్టేట్ లోని జైపూర్ జిఐటి వేదిక లో ఈ అవార్డును ఆయన అందుకున్నారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా రాజస్థాన్ డిప్యూటీ సీఎం డాక్టర్ ప్రేమ్ చంద్ , రాజస్థాన్ ఎమ్మెల్యే చాగన్ సింగ్, రాజ్ పురోహిత్ , ఎమ్మెల్యే రామ్ సహాయ్ వర్మ , జైపూర్ మేయర్ , సమాచార శాఖ డైరెక్టర్ పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి గెస్ట్అఫ్ హానర్ గా డాక్టర్ కోలా ప్రసాదును ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలోకొంత మందికి ప్రముఖులకు కోలా ప్రసాద్ కూడా అవార్డులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఇషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ కోలా ప్రసాద్ కు భారత గౌరవ అవార్డు ప్రముఖులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉంద న్నారు. నేను చేసిన సేవా కార్యక్రమాలు గుర్తించి పెద్దలు ఈ అవార్డును ఇవ్వడం జరిగిందన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు మరెన్నో చేపట్టి ఇలాంటి అవార్డులు మరెన్నో పొందుతానని ఆయన అన్నారు.

# భవిత కేంద్రానికి రూ.50 వేలు వితరణ

## - బిఎస్. రమణారెడ్డి చేతుల మీదుగా అందజేత

## - ఎంఈఓ లు వెంకట రామిరెడ్డి, స్టాలిన్ ఐజాక్





**ప్రజాభూమి, వేంపల్లె**

స్థానిక భవిత దివ్యాంగుల కేంద్రానికి రూ.50 వేలు దాత విశాంత్ర ఎంఈఓ రామిరెడ్డి రామ్మోహన్ రెడ్డి వితరణ చేశారు. మంగళవారం ఆ నగదు చెక్కును స్థానిక ఉషాకిరణ్ పాఠశాల కరస్పాండెంట్ బిఎస్.రమణారెడ్డి చేతుల మీదుగా సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా బిఎస్.రమణారెడ్డి మాట్లాడుతూ విశ్రాంత ఎంఈఓ రామిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, రమణమ్మ దంపతుల మనవరాలు ధృతి సాయి పుట్టిన రోజు సందర్భంగా తల్లిదండ్రులు డా.హరికిరణ్ రెడ్డి, డా.అరుణ లు భవిత కేంద్రానికి అవసరమైన వాటి కోసం రూ. 50 వేలు అందజేశారన్నారు. అనంతరం ఎంఈఓ లు వెంకట రామిరెడ్డి, స్టాలిన్ ఐజాక్ లు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల చిన్నారుల సంక్షేమం కోసం దాత విరాళాన్ని అందజేయడం సంతోషకరమని, దాతల సహకారం ఎనలేనిదని కొనియాడారు. వీరికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యతని తెలిపారు. అంతేకాకుండా భవిత చిన్నారులకు అతిథి భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భవిత కేంద్రం ఐఇఆర్పీలు యశోద, సుజాత, ఫిజియోథెరపి వైద్యుడు డా.ఆనంద్, ఎంపిపి స్కూల్ హెచ్ఎం ఆంజనేయులు, సిఆర్పిలు నాగరాణి, కళ్యాణి,

# "స్వస్తినారి స్వశక్తి పరివార్ అభియాన్"

**ప్రజా భూమి కడప సిటీ**




మంగళవారం జిల్లా వైద్య, ఆ రోగ్య శాఖ కార్యాలయంలో జ రిగిన స్వస్తినారి స్వశక్తి పరివా ర్ అభియాన్ కార్యక్రమంపై జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు ఛాంబర్లో స్టేట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.పెంచలయ్య, కన్సల్టెంట్ సుప్రీత రా జ్ 17.09–2025 తేదీ నుండి 2.10.2025 వరకు జరిగే ఈ కార్యక్రమం పై ప్రోగ్రాం ఆఫీసర్స్ సమావేశం నిర్వహించి నారు. డాక్టర్ నాగరాజుమాట్లాడుతూ వైద్య శిబిరాలు జరిగే స్థలము లో కనీస వసతులు, ప్రజలకు అందుబాటులో ఉండవలెనని తెలిపారు. వైద్య శిబిరాలలో ఆరోగ్య పరీక్షలు చేయించుటపై ఆశ,ఏఎన్ఎం ద్వారా ప్రజలలో అవగాహన కల్పించడం జరిగి నదని ఆయనతెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శశి భూషణం రెడ్డి నోడల్ ఆఫీసర్, డాక్టర్ ఉమా మహేశ్వర కుమా ర్ డి ఐ ఓ, డాక్టర్ రవి బి ఎల్ ఏ టి ఓ, ప్రోగ్రాం ఆఫీసర్స్ పాల్గొన్నారు.

# జీవామృతంతో మంచి ప్రయోజనాలు

## సహాయవ్యవసాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి, ఏవో చెన్నారెడ్డి

**ప్రజాభూమి,పులివెందుల**




పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని వెంకటా పురం గ్రామంలో పొలం పిలుస్తుంది కా ర్య క్ర మా న్ని నిర్వహించారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై వేరుశనగ పొలంలో పోషక లోపాలలో ఐరన్ లోపాన్ని గుర్తించారు. ఈ సందర్భంగా వాటికీ జీవామృతం పిచకారి చేయమని రైతులకు తెలిపారు. అదేవిధంగా ఆ పొలం లో పర్మినెంట్ జీవామృ తం పిట్ విజిట్ చేసి ఫిల్టర్ అయినా జీవామృతా న్ని ఏ విధంగా నీటి ద్వారా పొలానికి అందించండ ము అన్నది చూసి పరిశీలించారు. ఈ విధంగా పిట్ కట్టుకోవడం వలన ఎక్కువ మోతాదులో కావలసి న అంత పోలానికి ఒకేసారి అందించవచ్చని రైతులకు తెలిపారు. మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి మాట్లాడుతూ ఈ పంట నమోదు ప్రతి ఒక్క రైతు చెపించుకోవాలని వాటిలో ప్రభుత్వం నుండి వచ్చే రాయితీలతో సబ్సిడీలతో వచ్చే పనిముట్లకు తప్పనిసరిగా ఈ పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు. రైతు సేవ కేంద్రం సిబ్బంది కి తెలిపారు. టెక్నికల్ వ్యవసాయ అధికారి సునీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జీవన ఎరువు లు ట్రైకో డేర్మావిరిడీ సబ్సిడీ పైన ఆఫీస్ వద్ద ఉన్నవి కావాల్సిన రైతులకు తీసుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి, బిటీఎం రాజారెడ్డిగారు, వి ఏ ఏ , వి హెచ్ ఏ, సి డి ఐ సుభాని బి, ఐ సి ఆర్ పి , ముని లక్ష్మి,జయలత, లక్ష్మి దేవి, పాల్గొన్నారు.

## వర్షానికి నిండిన కాలువలు తక్షణ చర్యలతో శుభ్రం చేసిన శానిటైజర్ అధికారి రవికుమార్



ప్రజాభూమిప్రతినిధి – తిరుచానూరు

తిరుచానూరులో సోమె రాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా ప్రధాన రహదారుల పక్కనున్న కాలువలు నీటితో నిండిపోయాయి. కొన్ని ప్రాంతాల్లో నీరు వీధుల్లోకి చేరి ప్రజలకు ఇబ్బందులు కలిగించే పరిస్థితి ఏర్పడింది. వర్షం ఆగిన వెంటనే పరిస్థితిని గమనించిన శానిటైజర్ అధికారి రవికుమార్ స్వయంగా క్షేత్రస్థాయికి చేరుకుని శుభ్రపరిచే పనులను పర్యవేక్షించారు. రవికుమార్ సిబ్బందితో కలిసి సైడు కాలువల్లో నిల్వ నీటిని తొలగించి, మురుగు జలాలు సాఫీగా బయటకు వెళ్లేలా చర్యలు చేపట్టారు. మట్టి, చెత్త, ప్లాస్టిక్ కారణంగా నీటి ప్రవాహం ఆగిపోకుండా ప్రత్యేకంగా శ్రద్ధ చూపారు. ఆయన స్వయంగా పర్యవేక్షించడంతో సిబ్బందికి ఉత్సాహం పెరిగి, పనులు వేగంగా పూర్తయ్యాయి. ఈ చర్యల వలన కాలువలు మళ్లీ పరిశుభ్రంగా మారగా, నీటి నిల్వలు తొలగిపోయాయి. స్థానిక ప్రజలు అధికారులు తక్షణ స్పందన చూపిన తీరు పట్ల సంతోషం వ్యక్తం చేశారు. “వర్షం వల్ల మాకు ఇబ్బందులు పెరుగుతాయేమో అనుకున్నాం, కానీ శానిటైజర్ అధికారి స్వయంగా వచ్చి పర్యవేక్షించడం వలన సమస్య తక్షణమే పరిష్కారమైంది” అని స్థానిక నివాసులు పేర్కొన్నారు. ప్రజా సమస్యలు తలెత్తగానే వెంటనే స్పందించి ప్రజల పక్కనే నిలబడే రవికుమార్ వంటి అధికారులు ఉండడం గ్రామ ప్రజలకు నమ్మకం కలిగిస్తున్నదని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## వాహన మిత్ర పథకానికి దరఖాస్తులు స్వీకరణ

**– 19వ తేదీలోపు కొత్త లబ్ధిదారులు, 17వ తేదీలోపు పాత లబ్ధిదారులు దరఖాస్తు చేయాలి**

**– ఏర్పేడు టీడీపీ మండల అధ్యక్షులు పేరం నాగరాజు నాయుడు**



ప్రజాభూమి ప్రతినిధి – ఏర్పేడు :

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2025–26 ఆర్థిక సంవత్సరానికి గాను వాహన మిత్ర పథకం కింద వాహనదారులకు వార్షికంగా రూ.15,000 ఆర్థిక సహాయం అందజేయనుంది. ఈ మేరకు అర్హత కలిగిన వాహనదారుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఏర్పేడు టీడీపీ మండల అధ్యక్షులు పేరం నాగరాజు నాయుడు తెలిపారు. గతంలో ఈ పథకం లబ్ధి పొందని వాహనదారులు తమ సంబంధిత ధ్రువపత్రాలు, అర్హత పత్రాలు సమర్పించి సెప్టెంబర్ 19వ తేదీలోపు గ్రామ సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే లబ్ధి పొందిన వారు సెప్టెంబర్ 17వ తేదీలోపు తమ దరఖాస్తులను గ్రామ సచివాలయంలో సమర్పించాలని ఆయన పేర్కొన్నారు.

## ఎరువుల విక్రయంలో పారదర్శకత పాటించాలి- ఉల్లంఘనకు కఠిన చర్యలు

**- శ్రీకాళహస్తి ఏ డి ఏ రమేష్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి కే షణ్ముగం హెచ్చరికలు**



ప్రజాభూమిప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్.కండ్రిగ మండలంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎరువులు, పురుగు మందులు, విత్తనాల డీలర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి ఏడిఏ రమేష్ రెడ్డి, బి.ఎన్.కండ్రిగ మండల వ్యవసాయాధికారి కె.షణ్ముగం పాల్గొని డీలర్లను రైతులకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని హెచ్చరించారు. ఎరువుల అమ్మకాలలో ఎలాంటి తప్పులు జరగకూడదని, ఎరువుల నిల్వ, గ్రౌండ్ బాలెన్స్, రిజిస్టర్ బాలెన్స్, ఈ–పాస్ మెషిన్ బాలెన్స్ సమానంగా ఉండాలని సూచించారు. ఏవైనా తేడాలు కనబడితే లైసెన్స్ రద్దు చేయడమే కాకుండా, సెక్షన్ 6ఏ క్రింద కేసులు నమోదు చేస్తామని అధికారులు డీలర్లకు స్పష్టం చేశారు. ప్రత్యేకంగా రబి సీజన్ పంటల కోసం రైతులకు యూరియా ఎరువులను తగిన మోతాదులో మాత్రమే దశల వారీగా విక్రయించాలన్నారు. అలాగే రైతులకు బయో ఫెర్టిలైజర్స్, నానో యూరియా, నానో డి.ఏ.పి.లపై అవగాహన కల్పించి, అవసరమైన మోతాదులో వాటిని అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ విస్తరణ అధికారి రేవతి, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బడి సుధాయాదవ్ జన్మదిన వేడుకలు



ప్రజాభూమిప్రతినిధి – తిరుపతిరూరల్

తిరుపతి రూరల్ మండలం, పుదిపట్ల పంచాయతీకి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, సర్పంచ్ డా. బడి సుధాయాదవ్ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అభిమాని బుడమగుంట్ల వినోద్ దాతృత్వం ప్రదర్శించారు. రేణిగుంట మండలం ఆంజనేయపురం సమీపంలోని సహాయగ్రామం వికలాంగుల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. పిల్లలకు అన్నపానాలు అందించారు. డా. బడి సుధాయాదవ్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, రాజకీయాల్లో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శశికుమార్, బథ్రి, లోకేష్ చౌదరి, జయసూర్య, శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



ప్రజాభూమిప్రతినిధి – నాయుడుపేటరూరల్

దొరవారిసత్రం మండలం ఏకొల్లు గ్రామానికి చెందిన కన్నాలి తిరుపాలయ్య మాతృమూర్తి కన్నాలి పద్మమ్మ నాయుడుపేటలో తుది శ్వాస విడిచారు. ఆమె మరణ వార్త తెలుసుకొని వైయస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య దొరవారిసత్రం మండల సీనియర్ నాయకుడు వేణుంబాక మునుస్వామి నాయుడుతో కలిసి వెళ్లి కన్నాలి పద్మమ్మ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## శ్రీవారి బ్రహ్మోత్సవాల బుక్లెట్ విడుదల



ప్రజాభూమిప్రతినిధి – తిరుమల

తిరుమల అన్నమయ్య భవనంలో మంగళవారం జరిగిన టీటీడీ బోర్డు సమావేశం సందర్భంగా టీటీడీ చైర్మన్ బీ.ఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, బోర్డు సభ్యులు కలిసి శ్రీవారి బ్రహ్మోత్సవాల బుక్లెట్–2025ను విడుదల చేశారు. తిరుమలలో శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 02 వరకు జరుగనున్నాయి. సెప్టెంబర్ 23న అంకురార్పణం, సెప్టెంబర్ 24న ధ్వజారోహణం, సెప్టెంబర్ 28న గరుడవాహనం, అక్టోబర్ 2న చక్రస్నానం జరుగనున్నాయి. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు, టిటిడి అధికారులు పాల్గొన్నారు.

## టీటీడీ ఈవోకు శుభాకాంక్షలు తెలిపిన టిటిడి పాలక మండలి

**-భక్తులకు మరింతగా సేవ చేసేందుకు కృషి చేస్తా టిటిడి ఈవో**



ప్రజాభూమిప్రతినిధి – తిరుమల

టీటీడీ ఈవోగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన అనిల్ కుమార్ సింఘాల్ కు టిటిడి పాలక మండలి చైర్మన్ బీ.ఆర్.నాయుడు, పాలకమండలి సభ్యులు ఆధ్వర్యంలో సమావేశమైన శుభాకాంక్షలు తెలియజేశారు. తిరుమల అన్నమయ్య భవన్ లో మంగళవారం టిటిడి పాలక మండలి సమావేశం జరిగింది. టిటిడి ఈవోగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారి బోర్డు సమావేశానికి హాజరైన ఈఓకు టిటిడి చైర్మన్, సభ్యులు స్వాగతించి, అన్ని విధాల సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గతంలో ఈఓగా పనిచేసిన అనిల్ కుమార్ సింఘాల్ కు ఉన్న అనుభవం భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించడంలో, టీటీడీని అభివృద్ధి దిశగా నడిపించడంలో ఉపయోగపడుతుందని పాలకమండలి సభ్యులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఈవో అనిల్ కుమార్ సింఘాల్ మాట్లాడుతూ టీటీడీ ఈవోగా రెండవసారి అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి సూచనలను తీసుకుని, భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించడానికి కృషి చేస్తానని ఈవో తెలిపారు. అంతకుముందు టిటిడి చైర్మన్, బోర్డు సభ్యులు ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ను సన్మానించారు.

## పశువులు కొనుగోలు ద్వారా పాడి పరిశ్రమ అభివృద్ధి

**-సదస్సులో ఇరుగుళం వెటర్నరీ డాక్టర్ దయాకర్**



ప్రజాభూమి ప్రతినిధి– సత్యవేడు ఆర్సీ ఇంచార్జి:

పశువులు కొనుగోలు ద్వారా పాడి పరిశ్రమ అభివృద్ధి చెందుతుందని తిరుపతి జిల్లా సత్యవేడు మండలం ఇరుగుళం వెటర్నరీ డాక్టర్ దయాకర్ చెప్పారు. మంగళవారం చిన్నఈటిపాకం గ్రామంలో పశువుల కొనుగోలుపై స్వయం సహాయక సంఘ రుణ లబ్ధిదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వెటర్నరీ డాక్టర్ దయాకర్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పశువుల రకాన్ని రైతులు ఎంపిక చేసుకోవాలన్నారు. ప్రధానంగా పాడి ఆవు కొనుగోలు సంబంధించి ఒంగోలు, గిర్రు, జెర్సీ క్రాస్, హెచ్ పి క్రాస్ వంటి రకాలను ఎంపిక చేసుకొని కొనుక్కోవాలన్నారు. బర్రె కొనుగోలు విషయంలో నాటు బర్రెలతో పాటు, గ్రేడెడ్ ముర్ర వంటి జాతులకు సంబంధించిన రకాలను పాడి రైతులు కొనుగోలు చేసుకోవచ్చన్నారు. వీటి ధరలు కూడా వయసును బట్టి 50,000 నుంచి 80 వేల రూపాయల వరకు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అందువల్ల స్వయం సహాయక సంఘ లబ్ధిదారులు పశువులను కొనుగోలు చేసి పాల ఉత్పత్తిని పెంచాలని ఆయన వివరించారు. పాల ఉత్పత్తి పెరిగితే కుటుంబ ఆదాయం కూడా పెరుగుతుందన్నారు. వీటిని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర సర్గుణ, పలువురు స్వయం సహాయక సంఘం మహిళా రైతులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్ల వలలో ప్రైవేట్ యోగా మాస్టర్

**– ఫేక్ ట్రేడింగ్ కంపెనీ లో ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయిన యోగ మాస్టర్**

**– ఫేక్ యాప్ ద్వారా 11,99,000 రూపాయలు లూటీ**



ప్రజాభూమిప్రతినిధి – తిరుపతినేరవిభాగం

తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పేరూరుకు చెందిన యోగా మాస్టర్ సైబర్ నేరగాళ్ల మాయమాటలకు 11,99,000 రూపాయాలు ను పోగొట్టుకున్నాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎంఆర్ పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు, పోలీసుల వివరాలు మేరకు పేరూరుకు చెందిన ప్రైవేట్ యోగా మాస్టర్, ఆగస్టు నెలలో హేమాంగి అనే వ్యక్తి వాట్సప్ ద్వారా ఒక లింకును పెట్టి ఐసిఐసిఐ సెక్యూరిటీ స్పేర్ తో నకిలీ ట్రేడింగ్ యాప్ ఇన్వెస్ట్ చేయమని మాయ మాటలు చెప్పాడు. అతని మాటలు నమ్మే యోగా మాస్టర్ అతని ఫోన్ పే, ఆర్టిజిఎస్ ద్వారా ?11,99,000/– లు వివిధ అకౌంట్లకు అమౌంట్ బదిలీ చేశాడు. మొదట కొంత లాభం చూపించి విశ్వాసం సంపాదించిన తరువాత, 26,41,304/– లు లాభం వచ్చినట్టు చూపి, విత్డ్రా చేసుకోవాలంటే 20% కమిషన్ చెల్లించాలంటూ మరింత డబ్బు అడిగారు. బాధితులు యోగా మాస్టర్కు అనుమానం వచ్చి ఐసిఐసిఐ బ్యాంక్ను సంప్రదించినప్పుడు, ఆ యాప్ ఫేక్ అని తెలుసుకుని ఫిర్యాదుదారు వెంటనే సైబర్ క్రైమ్ నంబర్ 1930 మరియు తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు తిరుపతి రూరల్ ఇన్స్పెక్టర్ టి. చిన్ని గోవిందు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ చిన్నిగోవిందు మీడియా ద్వార ప్రజలకు పలు సూచనలు చేశారు.ఏ రకమైన అనుమానాస్పద లింకులు, యాప్లు ద్వారా ఇన్వెస్ట్ చేయకూడదు అని అనుమానాస్పద వాట్సాప్ టెలిగ్రామ్ మెసేజ్లు అందినప్పుడు వెంటనే 1930 సైబర్ హెల్ప్లైన్ లేదా సమీప పోలీస్ స్టేషన్ను సంప్రదించాలి తెలిపారు.

## సూళ్లూరుపేట,తడ మండలాల పరిధిలో పలు మోటర్ సైకిళ్ళు చోరీ

**– మోటార్ సైకిళ్ళు చోరీకి పాల్పడిన ఐదుగురు వ్యక్తుల అరెస్టు, 11 మోటార్ సైకిళ్ళు స్వాధీనం**



ప్రజాభూమిప్రతినిధి – తడ

తిరుపతి జిల్లాలోని సూళ్లూరుపేట, తడ మండలాల పరిధిలో మోటార్ సైకిళ్ళు దొంగతనములకు పాల్పడుతున్న 05 గురు వ్యక్తులను తడ ఎస్సై కొండప నాయుడు, వారి సిబ్బంది సహకారంతో అరెస్టు చేసి వారి వద్ద నుండి 11 మోటార్ సైకిళ్ళను స్వాధీనం చేసుకున్నామని సూళ్లూరుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి కృష్ణ మీడియా సమావేశంలో తెలియజేశారు. వాటి విలువ సుమారు 11 లక్షల రూపాయల వరకు ఉంటుందని తెలిపారు. ముద్దాయిలు తమకు ఉన్న చెడు అలవాట్లు లతో గతంలో వివిధ మండలాల పరిధిలో చేసిన మోటార్ సైకిల్ ల దొంగతనాలు అనుభవంతో పై మోటార్ సైకిళ్లను దొంగతనానికి పాల్పడినట్లు అంగీకరించారని తెలియజేశారు. తడ పోలీస్ స్టేషన్ నందు సూళ్లూరుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళీకృష్ణ మీడియా సమావేశం నిర్వహించి చోరీ వివరాలను పట్టుబడిన దొంగలను స్వాధీనం పరుచుకున్న ద్విచక్ర వాహనాల వివరాలను తెలియజేశారు. ఈ సమావేశంలో తడ సబ్ ఇన్స్పెక్టర్ కొండప్ప నాయుడు, తడ పోలీస్ సిబ్బంది నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బాలసుబ్రహ్మణ్యంకు డిఇఓ అభినందన

**-విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని సూచన**



ప్రజాభూమి ప్రతినిధి – తొట్టంబేడు :

మండలంలోని దిగువ సాంబయ్యపాళెం ఫౌండేషన్ స్కూల్లో పనిచేస్తున్న రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కయ్యూరు బాలసుబ్రహ్మణ్యంను తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.యన్. కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థుల సమగ్రాభివృద్ధి కోసం మరింత కృషి చేయాలని సూచించారు. జాతీయ స్థాయిలో కూడా విజయాలు సాధించి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసు కురావాలని ఆకాంక్షించారు. అనంతరం బాలసుబ్రహ్మణ్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్కు సాదర వీడ్కోలు



ప్రజాభూమిప్రతినిధి – తిరుపతి /రేణిగుంట

తిరుపతి జిల్లా మూడు రోజుల పర్యటన అనంతరం తిరుగుప్రయాణం అయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ మంగళవారం సాయంత్రం రేణిగుంట విమానాశ్రయం నందు జిల్లా ఇంచార్జి కలెక్టర్ శుభం బన్సల్ సాదర వీడ్కోలు పలికారు. అడిషనల్ ఎస్పీ కె.రవి మనోహరాచారి, రేణిగుంట డిఎస్పి వై. శ్రీనివాసరావు, రేణిగుంట తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ గవర్నర్కు సాదర వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు.

## నాయుడుపేటలో ఘనంగా మంత్రి సత్యకుమార్ జన్మదిన వేడుకలు

**- బార్ అసోసియేషన్ అధ్యక్షులు బిజెపి సీనియర్ నాయకులు ఆశా చెంచుకృష్ణయ్య ఆధ్వర్యంలో సంబరాలు**



ప్రజాభూమిప్రతినిధి – నాయుడుపేటటౌన్

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై.సత్యకుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు నాయుడుపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నాయుడుపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, ప్రముఖ లాయర్, బీజేపీ సీనియర్ నాయకులు మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్య అనుచరుడు ఆశా చెంచుకృష్ణయ్య, బిజెపి మాజి నెల్లూరు జిల్లా ఎస్సి మోర్చా అధ్యక్షుడు బొల్లకాయల విజయభాస్కర్, కొప్పోల



సుబ్రహ్మణ్యం సమన్వయం చేశారు. వారు ముందుండి పర్యవేక్షించడంతో వేడుకలు మరింత ఉత్సాహభరితంగా సాగాయి. కేక్ కట్ చేసి పంచిపెట్టిన తర్వాత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన బీజేపీ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ రంగినేని కృష్ణయ్య మాట్లాడుతూ సత్యకుమార్ విద్యార్థి దశలోనే ఏబీవీపీ లో నాయకత్వ లక్షణాలను ప్రదర్శించారని, అనంతరం బీజేపీ జాతీయ కార్యదర్శిగా పార్టీ ప్రతిష్ట పెంచారని తెలిపారు. మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు వద్ద ఓఎస్డీగా పని చేసి, తర్వాత ధర్మవరం నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించి, ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ఆరోగ్యశాఖ మంత్రిగా ప్రజా సేవలందిస్తున్నారని వివరించారు. అనంతరం బీజేపీ ఎస్సీ మోర్చా మాజీ ఉపాధ్యక్షుడు బొల్లకాయల విజయభాస్కర్, రాష్ట్ర కార్యవర్గ మాజీ సభ్యులు కొప్పోలు సుబ్రహ్మణ్యం, అమరావతి రామయ్య తదితరులు మంత్రి సత్యకుమార్ నాయకత్వాన్ని కొనియాడారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి, ప్రజలకు మరింత సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సన్నారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, డి.మధుసూదన్ రెడ్డి, పోట్లపూడి శ్రీనివాసులు, పుట్టు వీరయ్య, వేణయ్య, రవీంద్ర, చిట్టి, చంద్ర, ఓరింగం ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## తీరప్రాంత గ్రామాల్లో ఈక్రాఫ్ పరిశీలన

ప్రజాభూమిప్రతినిధి – వాకాడు

వాకాడు మండలంలోని తీరప్రాంతాల్లో నాలుగు పంచాయతీలలో మంగళవారం నాడు తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ వేరుశనగ పంటను పరిశీలించి ఈక్రాప్ సూపర్ చెకింగ్ నిర్వహించారు. పూడి రాయదొరువు, మొనపాలెం, రావిగుంటపాలెం పంచాయతీలోని పంబలి, మూలపడవ పంచాయతీలోని నలగామాల, నిడుగుర్తి పంచాయతీలోని శ్రీపురం గ్రామాలలో వాకాడు మండలం నందు ఖరీఫ్ 2025 కి సంబంధించిన పంట బుకింగ్ నందు విలేజ్ అగ్రికల్చర్ సహాయకులు చేసిన డేటాను సూపర్ చెకింగ్ చేయుటకు వాకాడు తాసిల్దార్ తీర ప్రాంత పంచాయతీలో ఉన్న రెవెన్యూ విలేజ్ పరిధిలో ఉన్న రెవెన్యూ గ్రామలలో వేరుశనగ ఈ క్రాప్ సర్వే చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీఆర్వో ఎం శ్రీను వాసులు హర్షవర్ధన్ డిజిటల్ అసిస్టెంట్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# జిఎంఆర్ ఓల్డ్ స్టూడెంట్స్ అధ్వర్యంలో మంత్రి సత్య పుట్టిన రోజు వేడుకలు

## పాల్గొన్న ఆయన సూళ్లూరుపేట నియోజకవర్గ మదనపల్లి జిఎంఆర్ పూర్వ విద్యార్థులు

ప్రజాభూమిప్రతినిధి – సూళ్లూరుపేటటౌన్



ఆర్.టి.సి బస్టాండ్ సమీపమున మంగళవారం ఆంధ్ర రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ పుట్టినరోజు వేడుకలును ఘనంగా జిఎంఆర్ ఓల్డ్ స్టూడెంట్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం కేక్ కట్ చేసి పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతేకాకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో కూడ డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి ఆసుపత్రి లో ఉన్న రోగులకు పండ్లు బ్రెడ్ బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జి.ఎం,ఆర్,పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ రాష్ట్ర ఆరోగ్య శాఖ



మంత్రి సత్య కుమార్ అన్నతో మేమందరం కలిసి చదువుకోవడం మా అదృష్టం అన్నారు. అంతేకాకుండా మంత్రి మా కోసం జిఎంఆర్ ఓల్డ్ స్టూడెంట్ వెల్ఫేర్ సొసైటీ పెట్టి అందులో మమ్మల్ని సభ్యులుగా చేసి మాకు ఏ సమస్య వచ్చినా ఆ సొసైటీ ద్వారా పరిష్కరిస్తున్నారు. ఇలాంటి కార్యక్రమాలన్నీ కేవలం మేము మంత్రితో కలిసి చదువుకోవడం వల్లనే మాకు చేస్తూ ఉంటే రాష్ట్రంలో పేద ప్రజలకు ఆరోగ్యపరంగా నేడు రాష్ట్ర ఆరోగ్య శాఖమంత్రిగా ఆయన రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నారు అని పూర్వ విద్యార్థులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి జిఎంఆర్ ఓల్డ్ స్టూడెంట్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్,డిసప్లెంట్ కమిటీ మెంబర్,అంబూరు చంద్రయ్య,అంబురూ చెంచు కృష్ణయ్య, దొరవారిసత్రం సీనియర్ విలేకరి ఎలిమేటి గోపాల్, టి.నారాయణ. వై. వి. కృష్ణయ్య,పి రవి.డి, బ్రహ్మయ్య.డి,రమేష్,సుబ్రహ్మణ్యం,మనిషా, తదితరులు పాల్గొన్నారు.

# ఫీజులు సంబంధం లేకుండ సర్టిఫికెట్స్ ఇచ్చేలా ఆదేశించండి – ఎస్ఎఫ్ఐ

- ఫీజు బకాయిలు రాక, ఫీజులు చెల్లించక సర్టిఫికెట్స్ ఇవ్వమని చెప్తున్న కళాశాల యాజమాన్యం
- టీసీ ఇవ్వకుంటే నా ఉన్నత చదువులు భవిష్యత్తు ఏంటని విద్యార్థుల ఆందోళన

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్: విద్యార్థులకు ఫీజులు సంబంధం లేకుండ సర్టిఫికెట్స్ ఇచ్చేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని ఎస్ఎఫ్ఐ తిరుపతి జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు అక్బర్, రవిలు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఫీజు బకాయిలు ఇవ్వకుండా వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడటంతో విద్యార్థులు అనేకమంది కూటమి ప్రభుత్వంపై ఆశలు పెట్టుకొవడం జరిగినదన్నారు. నారా లోకేష్ బాబు కూడ గత ప్రభుత్వం చేసిన తప్పును మేము సరి దిద్దుతాం అని చెప్పి, విద్యార్థుల చదువులు సజావుగా కొనసాగేలా చూస్తాం అని హామీ ఇచ్చి విద్యార్థులను మోసం చేస్తున్నారన్నారు. విద్యా శాఖ మంత్రి



2024–25 సంవత్సరం ఫిజు బకాయిలు 6,400 కోట్ల రూపాయలు ఇవ్వకుండా గత ప్రభుత్వం అవలంభించిన విధానంతో నడుచుకుంటుందన్నారు. విద్యార్థులకు హామీలు ఇచ్చినటువంటి ఈ కూటమి ప్రభుత్వం వలన విద్యార్థులు అవస్థలుపడటం ఆందోళనకరమన్నారు. ఈ విద్యా సంవత్సరంలో అనేక మంది విద్యార్థులు కోర్స్ లు పూర్తి చేసుకొని ఉన్నత చదువులు కోసం సెట్ లు రాసి ర్యాంక్ తెచ్చుకొని సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ కొరకు ఆయా కళాశాలలో వెళ్లి సర్టిఫికెట్స్ కోసం దరఖాస్తు చేస్తే అక్కడి యాజమాన్యం ఫీజు ప్రభుత్వం చెల్లించలేదని కావున ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికెట్స్ ఇస్తాం అని చెప్పడం తో విద్యార్థులు కంగు తిన్నారన్నారు. ఒక విద్యార్థి యూనివర్సిటీలో పిజి చేసిన పొలిటికల్ సైన్స్ విద్యార్థికి ప్రభుత్వం ఫీజు చెల్లించకపోవడంతో కళాశాల ప్రిన్సిపాల్ సర్టిఫికెట్స్ ఇవ్వమన్నారు. నేను ఎక్కడ నుంచి తెచ్చి కట్టాలని ఆవేదన చెంది అర్ధ నగ్నంగా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ముందు విద్యార్థి బాధ వ్యక్తం చేయడం జరిగినదన్నారు. ఇలాంటి పరిస్థితులు చూస్తుంటే ఇంకా ఎంత మంది విద్యార్థులు ఈ విదంగా అవస్థలుపడుతున్నారో తెలుస్తుందన్నారు. ప్రభుత్వం విద్యార్థిలకు ఫీజులు చెల్లించకపోవడం తో పై చదువులుకు దూరం ఐయ్యేటు వంటి పరిస్థితి నెలకొంటుందన్నారు. తక్షణమే ప్రభుత్వం, విద్యా శాఖ మంత్రి స్పందించి ఫీజు బకాయిలు అయినా విడుదల చేయాలి లేదా విద్యార్థులకు ఎలాంటి ఆటంకం లేకుండ సర్టిఫికెట్స్ ఇప్పించే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఫీజు కట్టలేక, సర్టిఫికెట్ రాలేక ఉన్నత చదువులు కు దూరం అయినా ప్రతి విద్యార్థి భవిష్యత్తు ను కూటమి ప్రభుత్వం నాశనం చేసినట్టుగా భాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. తక్షణమే విద్యార్థులు ఉన్నత చదువులకు చేరే విధంగా సర్టిఫికెట్స్ ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలి కోరుతున్నామన్నారు.

# ప్రతి విద్యార్థి క్రీడా నైపుణ్యాన్ని పెంచుకోవాలి

## – క్రీడా పోటీ ప్రారంభోత్సవంలో ఎంఈఓ రవి





ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు ఆర్సీ ఇంచార్జి: ప్రతి విద్యార్థి విద్యతోపాటు క్రీడల్లో కూడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని తిరుపతి జిల్లా సత్యవేడు ఎంఈఓ రవి కోరారు. మంగళవారం స్థానిక జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాలలో ఎంఈఓ రవి ఎంఈఓ టు ఉషా తో మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆటలు పోటీలను ప్రారంభించారు. ఈ నేపథ్యంలో కబడ్డీ పోటీల్లో జూనియర్స్, సీనియర్స్ సంబంధించి విన్నర్స్ బాలుర గురుకుల పాఠశాల, వాలీబాల్ పోటీలో జూనియర్స్ విన్నర్స్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, సీనియర్స్ దాసుకుప్పం జడ్పీ హైస్కూలు విన్నర్స్ గా నిలిచింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంఈఓ రవి మాట్లాడుతూ విద్యార్థి దశలోనే వారి వారి అభిరుచికి తగ్గట్టు క్రీడలను ఎంచుకోవాలన్నారు.

క్రీడ అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపట్టామన్నారు. కేవలం మండల స్థాయికి పరిమితం కాకుండా జిల్లా, రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయిలో కూడా పోటీ పడేటట్టు విద్యార్థులను క్రీడల్లో తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఆయా పిఈటి మాస్టర్లపై ఉందన్నారు. ప్రతిరోజు విద్యార్థులు ఆటల్లో పాల్గొనడం వల్ల శారీరిక దృఢత్వంతో పాటు, మానసిక ఉల్లాసం ఏర్పడుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, పలువురు పిఈటి మాస్టర్లు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన సత్యవేడు నాయకులు

ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు ఆర్సీ ఇంచార్జి:



తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం నాయకులు మాజీ మంత్రి పెద్ది రెడ్డి రామచంద్రా రెడ్డిని, ఉమ్మడి చిత్తూరు జిల్లా వైకాపా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డిని మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి నియోజకవర్గం పరిస్థితతులను సత్యవేడు నియోజకవర్గం నాయకులు వివరించడం జరిగినది. వైకాపా స్టేట్ జాయింట్ సెక్రటరీ నిరంజన్ రెడ్డిని నియమించినందుకు కృతజ్ఞతలు తెల్పడం జరిగినది. ఈ సందర్భంగా సత్యవేడు



నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్ మాట్లాడుతూ సత్యవేడు నియోజకవర్గంలో పదవులు అందుకున్న ప్రతి ఒక్కరు శక్తి వంచన లేకుండా పని చేస్తారన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరిని కలుపుకొని ప్రజల సమస్యలపై పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర సెక్రటరీ గూడూరు, సూళ్లూరుపేట నియోజకవర్గాల ఇంచార్జీ బీరేంద్రరాజు, సత్యవేడు సర్పంచ్ ఉమ్మడి చిత్తూరు జిల్లా యువజన విభాగ జాయింట్ సెక్రటరీ బెల్ట్ రమేష్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కో ఆప్షన్ మెంబర్ షేక్ మస్తాని, జిల్లా సాంస్కృతిక విభాగ సభ్యులు పళని, మాజీ వైస్ సర్పంచ్ సెంథిల్, సోము, సత్యవేడు మండల నాయకులు పాల్గొన్నారు.

# సత్యవేడు నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యం

## – ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

- సీఎం, కలెక్టర్ ల కాన్ఫరెన్స్ లో టీపీ కోట రోడ్డు ప్రస్తావన
- నిధులు మంజూరుకు జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి
- టీపీ కోట రోడ్డు, దాసుకుప్పం బైపాస్ త్వరగా పూర్తి చేయాలి

ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు ఆర్సీ ఇంచార్జి:



నియోజకవర్గంలో ప్రజలకు ప్రధాన సమస్యగా ఉన్న టీ పీ కోట రోడ్డు, దాసుకుప్పం బైపాస్ రోడ్డు నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరుతున్నారు. మంగళవారం ఒక ప్రకటనలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వివరాలు తెలుపుతూ సోమవారం, మంగళవారాలల్లో ముఖ్యమంత్రి నిర్వహించిన కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు టీ.పీ కోట రోడ్డు దుస్థితిని, ప్రజలు పడుతున్న కష్టాలను ముఖ్యమంత్రి వివరిస్తూ నిధులు మంజూరుకు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. టీ పీ కోట రోడ్డు నిర్మాణం పై జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆసక్తిగా ఉండడం పై చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే దాసుకుప్పం బైపాస్ రోడ్డు నిర్మాణం కూడా త్వరగా పూర్తి చేయాలన్నదే తన ఆకాంక్షన్నారు. సత్యవేడు లో టిటిడి కళ్యాణ మండపం నిర్మాణం, అన్నా క్యాంటీన్, నాగలాపురం మండలంలోని ద్వారక నగర్ కాజ్ వే పనులు ప్రారంభమైయ్యిందని, అరణియార్ పర్యాటక అభివృద్ధి (వ్యూ టవర్) పనులు పూర్తి కావస్తుందన్నారు. పిచ్చాటూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ గోడ నిర్మాణం, నియోజకవర్గంలో మిగిలిన అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు అన్నీ విధాలుగా కృషి చేస్తానన్నారు.

# వైన్ షాపు నిర్వాహకులు ఫీజులు చెల్లించండి

## – ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ – శ్రీనివాస చారి

ప్రజాభూమిప్రతినిధి – వాకాడు



తిరుపతి జిల్లా వాకాడు ఎక్సైజ్ సర్కిల్లో ఉన్న వైన్ షాపు నిర్వాహకులు ప్రభుత్వంనకు ఫీజులు నెలఆఖరికిలోపు చెల్లించాలని ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస చారి తెలిపారు. మంగళవారం వాకాడు ఎక్సైజ్ కార్యాలయాన్ని ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస చారి, జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ నాగమల్లేశ్వర్ రెడ్డి లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎక్సైజ్ స్టేషన్లోని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాసచారి మాట్లాడుతూ ఎక్సైజ్ సర్కిల్లోని ఉన్నటువంటి 17 వైన్ షాపులు ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఒక సంవత్సరం పూర్తయి,రెండవ సంవత్సరం నుంచి మొదటి విడతగా వైన్స్ షాప్లకు సంబంధించి ఫీజుల తో పాటు, పర్మిట్ రూముకు కూడా ఫీజులు వైన్ షాప్ దారులు చెల్లించాలన్నారు. వైన్ షాప్ పక్కన పర్మిట్ రూము పెట్టుకొనుటకు సంబంధించిన స్థానిక ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వివరాలు అడిగి తెలుసుకోవాలని వైన్ షాప్ దారులకు సూచనలు అందజేశారు, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి వైన్ షాపులకు, బార్లు, పర్మిట్ రూములకు ప్రభుత్వ నిబంధనల మేరకు ఎంత కట్టవలసింది ప్రభుత్వ జీవో షెడ్యూల్డ్ ప్రకారం చెల్లించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకాడు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్ యు వి పసాద్, ఎస్సై రషీద్, సిబ్బంది రాజయ్య, రమణయ్య పోలయ్య, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# ఆక్రమణదారుల నుంచి మా భూములు మాకు ఇప్పించండి

## – తహసీల్దార్ కు ముత్యాలపాడు రైతులు వినతి

ప్రజాభూమిప్రతినిధి – చిల్లకూరు




తిరుపతి జిల్లా చిల్లకూరు మండల పరిధిలోని ముత్యాలపాడు రెవెన్యూలో సర్వేనెంబర్ 448, 449 లో ఆ గ్రామానికి చెందిన దళితులు 19 మంది రైతులకు ప్రభుత్వం వారు గతంలో పట్టాలు మంజూరు చేసిఉన్నారని అయితే ఆ భూములు ఇప్పుడు అన్యాక్రాంతానికి గురవుతున్నాయని రైతులు తహసీల్దారు వద్ద వాపోయారు పరిశీలించి భూములకు రీ సర్వే నిర్వహించి మా భూములకు విడివిడిగా హద్దులు ఏర్పాటు చేయాలని తహసీల్దార్ ని కోరారు మా గ్రామంలో చుట్టుపక్కల లేఅవుట్లు నిర్మించడంతో మా భూములు ఎక్కడున్నాయో తెలుసుకోలేని పరిస్థితిలో ఉన్నామన్నారు రాత్రికి రాత్రే యంత్రాలు సాయంతో భూముల రూప రేఖలు మారిపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు పరిశీలించి న్యాయం చేయాలని తహసీల్దార్ ను కోరారు

# 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడా పోటీలు

ప్రజాభూమి ప్రతినిధి – కోట

తిరుపతి జిల్లా కోట మండలం 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడా పోటీలును



కోటలోని ఏ.వి.కే. ఆర్ ఉన్నత పాఠశాల నందు మంగళవారం కోట మండల ఎంఈఓ మస్తానయ్య ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కోట మండల ఎమ్మార్వో కటారి జయ జయ రావు, తెలుగుదేశం పార్టీ కోట మండల అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి, ఊనుగుంటపాలెం సొసైటీ చైర్మన్ నల్లపురెడ్డి జగన్మోహన్ రెడ్డి, తిరుపతి జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులకు విద్యార్థినిలు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. అనంతరం నాయకులు, అధికారులు రిబ్బన్ కట్ చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో జయ జయ రావు, ఎంఈఓ దారా.మస్తానయ్య, టిడిపి నాయకులు జగన్మోహన్ రెడ్డి, జలీల్ అహ్మద్ లు మాట్లాడుతూ..ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడా రంగంలో కూడా ముందుండాలని క్రీడల వలన మానసిక వికాసం, శారీరక దృఢత్వం లభిస్తుందని అన్నారు. మండల స్థాయిలో క్రీడా పోటీల్లో పాల్గొంటున్న విద్యార్థిని విద్యార్థులు బాగా ఆడి డివిజన్ స్థాయికి, జిల్లా స్థాయికి, సెలెక్ట్ అయ్యి తమ పాఠశాలలకు మంచి పేరు ప్రతిష్ట తీసుకురావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కోట ఎంపీపీ దాసరి అంజమ్మ, విద్యా కమిటీ చైర్మన్ అజీరా, తెలుగుదేశం పార్టీ నాయకులు దారా. సురేష్, షేక్ శంసుద్దీన్, ఎంపీటీసీ మొభీన్ భాషా, పాఠశాల హెచ్ఎం కరుణాకర్ రెడ్డి, కోట మండల స్థాయి పి.ఈ.టిలు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు...

# కుటుంబ తగాదాలతో గడ్డి మందు తాగి యువకుడు మృతి

ప్రజాభూమి ప్రతినిధి– నాగలాపురం



కుటుంబ తగాదాలతో గడ్డి మందు తాగి యువకుడు జి.కార్తీక్ మృతి చెందిన సంఘటన చెన్నై జిహెచ్ లో సోమవారం జరిగింది. నాగలాపురం మండలం చిన్నాపట్టుకు చెందిన జి.శ్రీనివాసులు కుమారుడు జి.కార్తీక్ (30)కి వివాహమైంది. కానీ సంతానం లేదు. కుటుంబ తగాదాల వల్ల ఈనెల 10వ తేదీ గడ్డి మందు సేవించాడు. అతనిని వెంటనే చికిత్స కోసం చెన్నై జిహెచ్ కి తరలించారు. అక్కడ కార్తీక్ చికిత్స పొందుతూ పొందుతూ 15వ తేదీ సోమవారం మరణించాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై సునీల్ మంగళవారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కార్తీక్ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి శవాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.

# ప్రజాభూమి

**తిరుపతి,చిత్తూరు** 10

బుధవారం 17, సెప్టెంబర్ 2025


# బ్రహ్మాండ నాయకునికి బ్రహ్మోత్సవాలు...

- శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు
- టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు
- సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 2 వరకు బ్రహ్మోత్సవాలు
- 24న సీఎం చంద్రబాబు నాయుడు స్వామివారికి పట్టు వస్త్రాల సమర్పణ
- గరుడ సేవ సందర్భంగా భద్రతా చర్యలు, ట్రాఫిక్ ఆంక్షలు
- భక్తుల సౌకర్యార్థం అత్యాధునిక సదుపాయాలు, ప్రత్యక్ష ప్రసారాలు
- 1000 ఆలయాల నిర్మాణానికి టిటిడి గ్రీన్ సిగ్నల్

ప్రజాభూమి ప్రతినిధి – తిరుమల : తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు టిటిడి విస్తృత ఏర్పాట్లు చేపడుతోందని ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. అన్నమయ్య భవన్‌లో మంగళవారం జరిగిన టిటిడి పాలక మండలి సమావేశం అనంతరం ఈవో అనిల్‌కుమార్ సింఘాల్‌తో కలిసి మీడియా సమావేశంలో ఆయన వివరాలు తెలిపారు.

**23వ తేదీ అంకురార్పణ...**
**24న ధ్వజారోహణం...**

సెప్టెంబర్ 23 సాయంత్రం 7 గంటలకు అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని, 24వ తేదీ సాయంత్రం 5.43 నుంచి 6.15 గంటల మధ్య మీన లగ్నంలో ధ్వజారోహణం జరుగుతుందని తెలిపారు. సీఎం చంద్రబాబు పట్టు వస్త్రాల సమర్పణ సెప్టెంబర్ 24వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పిస్తారని, అదే రోజు రాత్రి 9 గంటలకు పెద్దశేష వాహన సేవలో పాల్గొంటారని చెప్పారు. 25న పిఏసి 5 శ్రీ వెంకటాద్రి నిలయం ప్రారంభించనున్నారు. అదే రోజు సీఎం 2026 క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరించనున్నారు.

**భక్తుల కోసం ఆధునిక సదుపాయాలు...**

ఈసారి ఇస్రో సహకారంతో శాట్‌లైట్ ఆధారంగా భక్తుల సంఖ్యను లెక్కించనున్నట్లు తెలిపారు. ప్రధాన కూడళ్లలో ఎల్ఇడి స్క్రీన్లు, ప్రత్యేక పుష్పాలంకరణలు, దేవతామూర్తుల ఆర్చిలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. బ్రహ్మోత్సవాల రోజుల్లో భక్తులకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు చేపడుతున్నామని, ప్రపంచవ్యాప్తంగా భక్తులు వీక్షించేలా హెచ్‌డీ నాణ్యతతో ప్రత్యక్ష ప్రసారం చేస్తామని తెలిపారు.





**దర్శనాలపై కీలక నిర్ణయాలు...**

బ్రహ్మోత్సవాల కాలంలో దివ్యాంగులు, వయోవృద్ధులు, ఎన్‌ఆర్‌ఐలు, చిన్నపిల్లల తల్లిదండ్రులకు ఇచ్చే ప్రత్యేక దర్శనాలను రద్దు చేసినట్లు, బ్రేక్ దర్శనాలను కేవలం ప్రోటోకాల్ ప్రముఖులకు మాత్రమే పరిమితం చేశామని చెప్పారు. ప్రతి రోజు 8 లక్షల లడ్డూలు అందుబాటులో ఉంచుతున్నామని, గరుడసేవ రోజున భక్తులకు 4 లక్షల మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తామని తెలిపారు.

**భద్రతా చర్యలు జియో ట్యాగింగ్..**

భక్తుల రద్దీని పర్యవేక్షించేందుకు అదనపు సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని, చిన్నపిల్లలు తప్పిపోకుండా జియో ట్యాగింగ్ సదుపాయం కల్పిస్తున్నామని చెప్పారు. గరుడసేవ సందర్భంగా సెప్టెంబర్ 27 రాత్రి 9 గంటల నుంచి 29 సాయంత్రం 6 గంటల వరకు ద్విచక్రవాహనాల రాకపోకలను నిషేధించామని, అలిపిరి, శ్రీవారి మెట్టు నడక మార్గాలు 24 గంటలు తెరిచి ఉంటాయని తెలిపారు.

**ఆలయాల అభివృద్ధి కొత్త నిర్మాణాలు...**

కర్ణాటకలోని బెలగావి జిల్లాలో శ్రీ వాణి ట్రస్టు నిధులతో 7 ఎకరాల్లో శ్రీ వెంకటేశ్వర ఆలయాన్ని నిర్మించనున్నట్లు చెప్పారు. గుంటూరు జిల్లా తుళ్ళూరులోని అనంతవరం ఆలయంలో రూ. 7.20 కోట్లతో రాజగోపురం, ముఖ మండపం, సుబ్రహ్మణ్య స్వామి ఆభరణాలు, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు తదితర పనులు చేపట్ట నున్నట్లు తెలిపారు. అన్నమయ్య జిల్లా వాల్మీకిపు రంలోని శ్రీ పట్టాభిరామస్వామి ఆలయంలో పుష్కరిణి, కల్యాణ మండపం, రాజగోపురం, అభివృద్ధి పనులకు రూ.5.73 కోట్లు, తరిగొండ లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ పుష్కరిణి పునర్నిర్మాణానికి రూ.1.50 కోట్లు కేటాయించినట్లు చెప్పారు హైదరాబాద్‌కు చెందిన దాతలు బద్రి వెంకటరెడ్డి, బద్రి విష్ణువర్ధన్ రెడ్డి గుంటూరు జిల్లా మంగళగిరి మండలం కాజా గ్రామంలో రూ.89.54 లక్షల విలువ చేసే 0.74 సెంట్ల భూమిని టీటీడీకి విరాళంగా ఇచ్చారని, బోర్డు ఆమోదం తెలిపిందని తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు తొలి విడతలో రాష్ట్రంలోని దళితవాడల్లో 1000 ఆలయాలను నిర్మించనున్నట్లు చెప్పారు. టీటీడీపై తప్పుడు ప్రచారం చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు ఈ సమావేశంలో బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ఎం.ఎస్.రాజు, పనబాక లక్ష్మి, నర్సిరెడ్డి, సదాశివరావు, జానకి దేవి, జంగా కృష్ణమూర్తి, శాంతా రామ్, సుచిత్ర ఎల్లా, రంగశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## టీపీ కోట రోడ్డు, దాసుకుప్పం బైపాస్ త్వరగా పూర్తి చేయాలి

### -ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆకాంక్ష

### -సీఎం, కలెక్టర్ ల కాన్ఫెరెన్స్ లో టీపీ కోట రోడ్డు ప్రస్తావన

ప్రజా భూమి ప్రతినిధి – నాగలాపురం



సత్యవేడు నియోజకవర్గంలో ప్రజలకు ప్రధాన సమస్యగా ఉన్న టీపీ కోట రోడ్డు, దాసుకుప్పం బైపాస్ రోడ్డు నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పరితపిస్తున్నారు. సోమవారం ముఖ్యమంత్రి నిర్వహించిన కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు టీ.పీ కోట రోడ్డు దుస్థితిని, ప్రజలు పడుతున్న కష్టాలను ముఖ్యమంత్రికి వివరిస్తూ నిధులు మంజూరుకు విజ్ఞప్తి చేసినట్లు ఎమ్మెల్యే వివరించారు. టీపీ కోట రోడ్డు నిర్మాణం పై జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆసక్తిగా ఉండడం పై ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. అలాగే దాసుకుప్పం బైపాస్ రోడ్డు నిర్మాణం కూడా త్వరగా పూర్తి చేయాలన్నదే తన ఆకాంక్ష అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఇక సత్యవేడు లో టిటిడి కళ్యాణ మండపం నిర్మాణం, అన్నా క్యాంటీన్, నాగలాపురం మండలంలోని ద్వారక నగర్ కాజ్ వే పనులు ప్రారంభమైందని, అరణియార్ పర్యాటక అభివృద్ధి (వ్యూ టవర్) పనులు పూర్తి కావస్తోందని ఎమ్మెల్యే వివరించారు. పిచ్చాటూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ గోడ నిర్మాణం, నియోజకవర్గంలో మిగిలిన అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు అన్నీ విధాలుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## దొంగ ఓట్లను అరికట్టండి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి

### - శ్రీకాళహస్తిలో కాంగ్రెస్ పార్టీ సంతకాల సేకరణ కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్:



ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు తిరుపతి జిల్లా మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీ షేక్ కరీముల్లా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్ చిరంజీవి ఆధ్వర్యంలో దొంగ ఓట్లను అరికట్టండి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి అనే కార్యక్రమం నిర్వహించారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఆదేశాల ప్రకారం సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 15 వరకు సంతకాల సేకరణ చేపడుతున్నట్టు కరీముల్లా తెలిపారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు చురుకుగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.. ఈ సందర్భంగా కరీముల్లా మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును దుర్వినియోగం చేస్తున్న పరిస్థితి దేశంలో ఏర్పడిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సీనియర్ నాయకులు ఎస్ చిరంజీవి మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం పోరాడిన దేశంలో ప్రజల ఓటు హక్కు సక్రమంగా వినియోగించుకోవడం లేదని, ఈవీఎం మిషన్ల ద్వారా ఓట్లను ట్యాంపరింగ్ చేస్తున్నారని ఆరోపించారు. హర్యానా రాష్ట్రంలో అలాంటి పరిణామాలు జరిగినట్టు ఆయన ఉదాహరణ ఇచ్చారు.. స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొని రాహుల్ గాంధీ పోరాటానికి పెద్ద ఎత్తున మద్దతు తెలిపినట్టు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## డా.నెలవల విజయశ్రీ ని సన్మానించిన టిడిపి నేత కట్టా వెంకటరమణారెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి – నాయుడుపేట




తిరుపతి జిల్లా సూళ్లూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ ని తెలుగుదేశం పార్టీ నేత కట్టా వెంకట రమణారెడ్డి ఘనంగా సన్మానించారు. మంగళవారం నాయుడుపేట పట్టణం లోని శ్రీనివాస కళ్యాణ మండపంలో సూళ్లూరుపేట నియోజకవర్గంలోని సహకార సంఘాల చైర్మన్లు డైరెక్టర్ల ప్రమాణ స్వీకార మహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ కి టిడిపి నేత కట్టా వెంకటరమణారెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా సూళ్లూరుపేట నియోజకవర్గంలోని సహకార సంఘాల చైర్మన్లు డైరెక్టర్లు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు రైతులకు అందుబాటులో ఉండి సహకార సంఘాల పురోభివృద్ధికి కృషి చేయాలని కట్టా వెంకటరమణారెడ్డి కోరారు...

## ఘనంగా తంగేళ్లపాల్యం పిఎసిఎస్ ప్రమాణస్వీకారం

### - చైర్మన్ భాస్కర్, సభ్యుల ప్రమాణ స్వీకారం

ప్రజాభూమి ప్రతినిధి – తొట్టంబేడు :



మండలం లోని తంగేళ్లపాలెం పిఎసిఎస్ చైర్మన్‌గా భాస్కర్, సభ్యులుగా ధనంజయులు, బత్తయ్యలు మంగళవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఉపయోగపడే ప్రతి పనిలో ముందుండి చేయాలని కొత్త చైర్మన్, సభ్యులకు సూచించారు.అంతకముందు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డిని చైర్మన్, సభ్యులు ఘనంగా సన్మానించి తమ కృతజ్ఞతలు తెలిపారు.

## మన డబ్బులు - మన లెక్కలు పై డ్వాక్రా మహిళలకు అవగాహన సదస్సు

ప్రజాభూమి ప్రతినిధి – చంద్రగిరి



చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని పాకాల మండలంలోని నేంద్రగుంట, గాదంకి పంచాయతీలలో మహిళ సమైక్య కార్యాలయం నందు జీవనోపాధి పై డ్వాక్రా మహిళలకు మంగళవారం ఏ.పి.ఎం రామ్మోహన్ ఆధ్వర్యంలో జిల్లా డి.ఆర్.డి.ఎ పి.డి శోభన్ బాబు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శోభన బాబు మాట్లాడుతూ..మహిళలు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి వెలుగు ప్రాజెక్ట్ ద్వారా అమలు జరుగుచున్న వివిధ ప్రోగ్రాంలను మహిళలు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ అవలంబిస్తున్న కార్యక్రమాలు ప్రజలకు వివరించి చెప్పారు. ఇందులో ప్రధానంగా మన డబ్బులు – మన లెక్కలు అంశం గురించి మహిళా సభ్యులకు తెలియజేశారు. మహిళలు ఆర్థికంగా ఎదుగుదలకు జీవనోపాధి పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్లు, సీ.సీలు, సంఘమిత్రాలు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

## ఎఎంసి ఛైర్మన్ ఉయ్యాల ప్రవీణ్, సొసైటీ ఛైర్మన్ ప్రభాకర్ నాయుడులకు సన్మానం

### -టిడిపి నేత కట్టా వెంకటరమణారెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి – నాయుడుపేట





తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం లోని నాయుడుపేట ఏఎంసీ చైర్మన్, జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్, నాయుడుపేట సింగల్ విండో చైర్మన్ ప్రభాకర్ నాయుడులను టిడిపి నేత కట్టా వెంకటరమణారెడ్డి ఘనంగా సన్మానించారు. మంగళవారం నాయుడు పేట పట్టణంలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో సూళ్లూరుపేట నియోజకవర్గంలోని సహకార సంఘాల చైర్మన్లు డైరెక్టర్ల ప్రమాణ స్వీకార మహోత్సవం జరిగింది. ఈ ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయుడు పేట ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్, నాయుడుపేట సింగిల్ విండో చైర్మన్ ప్రభాకర్ నాయుడు లకు టిడిపి నేత కట్టా వెంకటరమణారెడ్డి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కట్టా వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ..పార్టీ పటిష్టత కోసం పని చేసిన నాయకులకు, కార్యకర్తలకు కూటమి పార్టీల అధిష్టానం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో రైతుల అభివృద్ధి కోసం పాటుపడే వారిని ఏఎంసీ చైర్మన్లుగా డైరెక్టర్లుగా సొసైటీ చైర్మన్లు డైరెక్టర్లుగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యంలు నియమించడం శుభ పరిణామం అన్నారు. వారి సూచనల మేరకు ఏఎంసి, సొసైటీల చైర్మన్లు, డైరెక్టర్లు రైతుల అభివృద్ధికి కృషి చేస్తూ కూటమి పార్టీల ప్రతిష్టను పెంచేందుకు కృషి చేయాలని కోరారు...

## సమస్యల పరిష్కారానికై యూటీఎఫ్ రణభేరి..


ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :




ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై యుటిఎఫ్ రణభేరిని మోగించిందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.ఎస్.ఎస్ ప్రసాద్ అన్నారు. ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న ఆర్థిక, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 15వ తేదీన ప్రారంభమైన యుటిఎఫ్ రణభేరి ప్రచార జాత మంగళవారం శ్రీకాళహస్తి పట్టణానికి చేరుకుంది. స్థానిక ఏపీ సీడ్స్ కూడలి వద్ద శ్రీకాళహస్తి ప్రాంత యుటిఎఫ్ నాయకులు జాతాకు ఘన స్వాగతం పలికారు. అక్కడ నుంచి పుచ్చలపల్లి సుందరయ్య భవన్ వరకు బైకు ర్యాలీ నిర్వహించారు. ఉమ్మడి సర్వీసు రూల్సు సమస్యకు కూటమి ప్రభుత్వం పరిష్కారం చూపడం లేదని ప్రసాద్ అన్నారు. బదిలీలు, ప్రమోషన్లు పూర్తయ్యి మూణ్ణెల్లు కావొస్తున్నా ఉపాధ్యాయులను పాత స్థానాల్లోనే కొనసాగిస్తున్నారని, మినిమం టైం స్కేలు జీతాలు కూడా ఇవ్వలేదని విమర్శించారు. ఉద్యోగ, ఉపాధ్యా యులకు న్యాయంగా ఇవ్వాల్సిన 12వ పిఆర్‌సి ఊసే లేదని, ఈ కాలంలో కనీసం ఒక్క డిఎ కూడా ఇవ్వకపోగా, రూ.వేలాది కోట్ల బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారో తెలియని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. సిపిఎస్ రద్దు విషయం మాట్లాడక పోగా, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో 57 సైతం అమలు చేయడం లేదని విమర్శించారు. ఈ సమస్యల పరిష్కారంతోపాటు ఉపాధ్యాయులు స్వేచ్ఛాయుత వాతావరణంలో బోధనపై కేంద్రీకరించే పరిస్థితులను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై యుటియఫ్ చేపట్టిన కార్యక్రమాన్ని ఉపాధ్యాయులంతా జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎస్ నాయుడు, తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల రెడ్డి, రామచంద్రయ్య, మోహన్ బాబు, నిర్మల, మణి గండన్, సూర్య ప్రకాష్, మధు, వెంకటకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## తుడా చైర్మన్‌కి గవర్నర్ అభినందనలు...

ప్రజాభూమి – తిరుపతి నగరం :



తిరుమల శ్రీవారి దర్శనార్థం మంగళ వారం విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, తుడా చైర్మన్ టీటీడీ బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డిని అభినందించారు. ఆలయంలో ఇరువురూ కొద్దిసేపు మాట్లాడుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ ఏ స్థాయిలో ఉన్నా సేవాగుణం, ప్రజా శ్రేయస్సు మరువకూడదని దివాకర్ రెడ్డికి సూచించారు.

## స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు

ప్రజా భూమి ప్రతినిధి, నాగలాపురం



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సోమవారం నాగలాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో క్రీడా పోటీలను ఎంఈఓ బాబయ్య, షేక్ బాబు ప్రారంభించారు. మొదటి రోజు అండర్ 17, అండర్ 14 క్యాటగిరీలకు కబాడీ మరియు వాలీబాల్ పోటీలు జరిగాయి. ఈ పోటీల నందు మండలంలోని వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలు పాల్గొన్నట్లు ఎంఈఓ బాబయ్య తెలిపారు. రెండవ రోజైన మంగళవారం చెస్, యోగా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో జూనియర్ బాయ్స్ చెస్ పోటీలలో పవన్ కళ్యాణ్ జడ్పిహెచ్ఎస్, కారణి, శామ్యూల్ రాజా జడ్.పి.హెచ్.ఎస్, నాగలాపురం వెస్ట్ గెలుపొందారు. జూనియర్ గర్ల్స్ చదరంగ పోటీలలో కృష్ణప్రియ జెడ్పిహెచ్ఎస్,కారణి, అనీషా, జడ్.పి.హెచ్.ఎస్ బీర కుప్పం విద్యార్థినులు గెలుపొందారు. సీనియర్ బాయ్స్ చదరంగ పోటీలలో బాల భరత్, విగ్నేష్ విద్యాలయ నాగలాపురం. దీపక్, జడ్.పి.హెచ్.ఎస్ కారణి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. సీనియర్ గర్ల్స్ చెస్ పోటీలలో విజయలక్ష్మి జెడ్పిహెచ్ఎస్ కా రణి, పూజశ్రీ, జడ్.పి.హెచ్.ఎస్ కారణి గెలుపొందినట్లు వ్యాయామ ఉపాధ్యాయులు తెలిపారు.

సీనియర్ గర్ల్స్ యోగా పోటీలలో మౌనిక , ప్రభుత్వ ఉన్నత పాఠశాల నాగలాపురం, యువశ్రీ , విగ్నేష్ విద్యాలయ, నాగలాపురం, యశస్విని, ప్రభుత్వ ఉన్నత పాఠశాల నాగలాపురం గెలుపొందారు. జూనియర్ గర్ల్స్ యోగ పోటీలలో ధనుశ్రీ, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నాగలాపురం, వర్ష, జడ్పిహెచ్ఎస్ బీర కుప్పం, నికిత , జడ్పిహెచ్ ఎస్, ఎస్ ఎస్ పురం శైలజ, విగ్నేష్ విద్యాలయ నాగలాపురం, హేమ, ప్రభుత్వ ఉన్నత పాఠశాల నాగలాపురం. యం.సాయి జడ్పీహెచ్ఎస్ , బీర కుప్పం విద్యార్థులు విజేతలుగా నిలిచారు.

## శ్రీ ప్రసన్న వరదరాజస్వామి దేవాలయ పునర్నిర్మాణం...

### - పనులు వేగవంతం చేయాలని బొజ్జల బృందమ్మ, రిషితరెడ్డి సూచనలు

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :



శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థాన అనుబంధాలయమైన శ్రీ ప్రసన్న వరదరాజస్వామి దేవాలయ పునర్నిర్మాణంలో భాగంగా జరుగుతున్న నిర్మాణ పనులను బొజ్జల బృందమ్మ, బొజ్జల రిషిత రెడ్డి లు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు అవసరమైన సదుపాయాలు సమయానికి సిద్ధం చేయాలని స్పష్టం చేశారు.

## అప్పుస్మా బెస్ట్ టీచర్ అవార్డులు అందుకున్న బి.గీత

ప్రజాభూమి ప్రతినిధి – నాయుడుపేట



తిరుపతి జిల్లా చిగురువాడ సమీపంలో ఢిల్లీ ఇంటర్నేషనల్ స్కూల్ వారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన అవార్డుల దినోత్సవంలో నాయుడు పేట రవి నగర్ లో వున్న శ్రీ విశ్వ జ్యోతి ఇంగ్లీష్ మీడియం ఉపాధ్యాయురాలు బి.గీత అప్పుస్మా బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్నారు. అందులో భాగంగా వందలాది విద్యార్థులకు విద్యను బోధించడం వల్ల ఈ అవార్డులు రివార్డులు గౌరవం ఇచ్చినట్లు తెలిపారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులవర్తి నాని, చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాద్, పుత్తలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్, ఎమ్మెల్సీ రామచంద్ర రెడ్డి, తిరుపతి డీఈఓ కెవిఎన్ కుమార్, అప్పుస్మా స్టేట్ ప్రెసిడెంట్ తులసి విష్ణు ప్రసాద్, జోనల్ ప్రెసిడెంట్ డాక్టర్ విశ్వనాథ్ రెడ్డిల సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో నాలంద కరస్పాండెంట్ ఓ. వెంకటరమణ రెడ్డి, గేట్ చైర్మన్ డాక్టర్ టి. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు...

# స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 47వ ఆవిర్భావ దినోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు ఆర్సి ఇంచార్జి తిరుపతి జిల్లా గూడూరు ఆర్టీసీ డిపోలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ సి.ఐ.టి.యు అనుబంధం ఆధ్వర్యంలో 47వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా ఈ రోజు జరుపుకోవడం జరిగింది. ఫెడరేషన్ జెండాను స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా గౌరవధ్యక్షులు కామ్రేడ్ డి.మల్లికార్జున ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఎలాంటి పరిస్థితులలో స్థాపించబడిందో గతంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ కార్మిక వర్గ పక్షపాతిగా ఆర్టీసీ పరిరక్షణ కోసం కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఎలాంటి ఐక్య ఉద్యమాల్ని చేసిందో వివరించారు. ప్రస్తుతము ఆర్టిసి స్త్రీ శక్తి పథకంతో ఆదాయ మార్గంలోకి ప్రవేశించినప్పటికీ కొత్త బస్సులు లేకపోవడం తగినంత మంది సిబ్బంది లేకపోవడంతో ఉన్నటువంటి ఉద్యోగుల మీదనే అధిక పని గంటల భారం అధికమవుతోందని ప్రయాణికుల అవసరాలకి తగినన్ని బస్సులు ఆర్టీసీ కేటాయించనందువల్ల ప్రయాణికులు బస్సులలో తొక్కిసలాడుకుంటూ గొడవలు పడుతూ ప్రయాణించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆర్టీసీ యాజమాన్యం కొత్త బస్సులను కొనుగోలు చేసి సిబ్బంది నియామకాలు చేపట్టి ప్రస్తుతం ఉన్న ఇబ్బందుల్ని తొలగించకపోగా ఆన్ కాల్ డ్రైవర్స్ పేరుతో మరియు పొరుగు సేవలు పేరుతో హైర్ అండ్ ఫైర్ పద్ధతిలో ఆర్టీసీలో పనులకు ప్రైవేట్ వ్యక్తులను తీసుకోవడం విచారకరమని తెలిపారు. సిబ్బంది ఎంత కష్టపడి పని చేస్తున్నా చిన్న చిన్న పొరపాట్లకు యాజమాన్యం పెద్ద పెద్ద శిక్షలు విధిస్తూ ఉండడాన్ని ఆయన వ్యతిరేకించారు. ఇలాంటి పరిస్థితులన్నీ ఆర్టీసీలో తొలగాలంటే ఆర్టీసీలో ఉన్న ఉద్యోగులు ఐక్యంగా తమ సమస్యల పట్ల పోరాడాలని అందుకు అన్ని సంఘాలు కలిసి రావాలని ఆయన కోరారు. ప్రజా సంఘాల నాయకులు స్థానికంగా ఉన్నటువంటి రాజకీయ నాయకులు ఆర్టీసీలో ఉన్న పని పరిస్థితులపై అధ్యయనం చేసి ఈ ఆర్టీసీ ఎక్కువ కాలం నిలబడేందుకు తద్వారా ఎక్కువ మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు వారి వంతుగా కూడా కృషి చేయాలని కోరారు. ఫెడరేషన్ జిల్లా సహాయ కార్యదర్శి కె.శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఆర్టీసీ లో ఎన్ని సంఘాలున్నా ఎన్ని జండాలున్నా అజండా మాత్రం ఒకటే ఉండాలని కార్మిక, ఉద్యోగ ప్రయోజనాల కోసం మరియు ఆర్టీసీని పరిరక్షించేందుకు అన్నారు. ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానాలను తిప్పికొట్టాలంటే కార్మిక వర్గ ప్రయోజనాలు కాపాడుకోవాలంటే యూనియన్లకు అతీతంగా ఉద్యోగ కార్మికులు అందరూ ఐక్యపోరాటాలకు ప్రాధాన్యత నివ్వాలని పిలుపునిచ్చారు. అనంతరం డిపో మేనేజర్ శ్రీమతి పి.సిహెచ్.లక్ష్మి చేత డిపో గ్యారేజ్ ముందు పూల మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్. డబ్ల్యూ. ఎఫ్ తిరుపతి రీజినల్ గౌరవాధ్యక్షులు డి.మల్లికార్జున్ సీనియర్ నాయకులు ఏం.శేషయ్య, కె.నారాయణ, కె.ఎస్. వాసులు, డిపో అధ్యక్ష, కార్యదర్శులు ఎం.రఘురాం, డి.శ్రీధర్, గూడూరు పట్టణ సిఐటియు ప్రధాన కార్యదర్శి బివి.రమణయ్య, మరియు ఆఫీస్ బేరర్స్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

## సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్



ప్రజా భూమి ప్రతినిధి - చిట్టమూరు

మండలంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మండల పార్టీ అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు సహకారంతో చెక్కులు కోగిలి పంచాయతీ కి 4 చెక్కులు సోమవారం పంపిణీ చేశారు గూడూరు పార్టీ ఆఫీస్ లో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మండల ప్రధాన కార్యదర్శి చిన్నరావు చేతులు మీదుగా, మురళి చేతులు మీదుగా విన్నమల నాగరాజుకి 40,600 రూపాయలు,ఈదురు సుజాతమ్మ కి 32,300 రూపాయల, ఎస్కె ఖాదర్ బాషా కి 50,886 రూపాయలు, ఎస్.కె షఫీ కి 61,679 రూపాయలు చెక్కులను పంపిణి చేయడం జరిగింది.గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ కు ముఖ్యంగా చెక్కులు రావడానికి సహాయం చేసిన చిట్టమూరు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గణపతి కిషోర్ నాయుడు కు మరియు చిట్టమూరు మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కె రషీద్ కు, మొలకల పూడి గోపాల్ రెడ్డి కి కొగిలి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలియజేసారు.

# రైతులపై అధికార వేధింపులు .. రైతులపై తహసీల్దార్ దాస్టికం

- భూముల అడ్డగోలు మార్పులపై ప్రశ్నించిన రైతులను పోలీస్ స్టేషన్కు పంపిన తహసీల్దార్
- ఆ సంభాషనను రికార్డ్ చేసారని బాధిత రైతుపై తహసీల్దార్ అసంతృప్తి
- తహసీల్దార్ తీరుపై మండిపడుతున్న రైతు విభాగాల నేతలు



ప్రజాభూమిప్రతినిధి - కెవిబిపురం

తమకు అధికారులు అన్యాయం చేసారని తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన భాదిత రైతులను పోలీసులకు అప్పగించి, తహసీల్దారే వేధింపు చర్యలకు పాల్పడడం చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెలితే మండలంలోని తిమ్మసముద్రం గ్రామానికి చెందిన రమణయ్య నాయు డు,చెంచ్చు కృష్ణారెడ్డి,వెంకటముని అనే రైతులు స్థానికంగా పట్టా భూమికలిగి ఉన్నారు. ఆ భూములపై సర్వహక్కులు కలిగి ఉన్నారు. అదే భూమి లో సుమారు 30 యేళ్ళుగా సాగు చేసుకుంటున్నారు. అయితే గత నెల వరకూ రైతుల పేరు మీదనే ఉన్న భూములు . ఈ నెల 2 తేది తరువాత స్థానిక టీడీపీ నేతల పేరుతొ మారిపోయాయి. దీనిని తెలుసుకున్న రైతులు అధికారులకు మొరపెట్టుకున్నా ప్రయోజనం లేక పోవడంతో, భాదితులు మీడియాని ఆశ్రయించారు. ఇదే విషయాలను మీడియా గత శనివారం వెలుగులోకి తీసుకొచ్చింది. దీంతొ అధికారుల తప్పిదం బట్ట బయలైంది. ఇదే విషయమై మంగళవారం తహసీల్దార్ కార్యాలానికి వెళ్లిన బాధితులు తహసీల్దార్ రోశయ్య, వీఆర్ మనోహర్లను నిలధీశారు. దీంతొ అధికారులు తొలుతా నీళ్ళు నమిలినా, తరువాత మేకపోతు గాంభీర్యం కనభరుస్తూ, రమణయ్య నాయుడును వార్తలు మీడియా కు ఎందుకు వెల్లావ్,వార్తలు ఎందుకు రాశావు అని గద్దిస్తూ,ఏదైన ఉంటే ఆర్డీఓ దగ్గర తేల్చుకోవాలని గద్దించారు. అంతటితొ ఆగకుండా అక్కడ జరుగున్న సంభాషణను ఫోన్లో రికార్డ్ చేస్తున్నారన్న నెపంతో భాదిత రైతు వెంకటముని కుమారుడైన మునిరత్నం ఫోన్ను తహసిల్దార్ లాక్కునారు. ఇదే ఫిర్యాధుతొ వారిని తహసీల్దార్ పోలీసులకు అప్పగిం చారు.తహసీల్దార్ ఆదేశాలతొ బాధిత రైతులను పోలీసులు పోలీస్ స్టేష న్కు తరలించి సాయంత్రం వరకు అక్కడే ఉంచారు.తహసీల్దార్ తమ భూములను రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి, అడ్డగోలుగా మార్చారని ప్రశ్నించడంతోనే తమను పోలీస్ స్టేషన్కు తరలించారని మండిపడ్డారు. తమ భూములను టీడీపీ నేతలకు అప్పగించడమే కాకుండా,తమను బెధిరిం పులకు గురిచేయడం పట్ల జిల్లా కలెక్టర్ దృష్టి పెటి తమకు న్యాయం చేయాలని ప్రాదేయ పడుతున్నారు.

**చాలా అనుమానాలు ఉన్నాయ్...**

అధికారుల తప్పిదంతో పసుపునేతల చేతుల్లోకి వెల్లిన పట్టా భూముల కథలొ అన్నీ అనుమానాలే చోటు చేసుకున్నాయి. రైతులకు తెలియకుం డా, వారి ప్రమేయం లేకుండా భూములు చేతులు మారడం వెనుక అధి కారుల హస్తం ఉన్నప్పటికీ వారిని తప్పులకు పోత్సహించిన వారు ఎవ రు అనేది ప్రధాన అనుమానం అయితే, రైతులకు సంభందం లేకుండా ముటేషన్ ను అధికారులే ఉందుకు కట్టారు. అలా కట్టిన తరువాత పాసుపుసాకాలు, రిజిస్ట్రేషన్ కలిగి ఉన్న రైతు వాంగ్మూలం ఎందుకు తీసుకోలేదు. సర్వే రిపోర్ట్, రైతు వాంగ్మూలంను ఎందుకు తహసీల్దార్ పరిగణలోకి తీసుకోలేదు. ఇలాంటి ముఖ్యమైన ఆధారాలు లేకున్నా రోజుల వ్యవధిలోనే, ఒకే డేట్లో, ఒకే సమయంలొ భూములు ఎలా నేతల చేతుల్లోకి మారాయి అన్న సందేహాలు ఇప్పుడు ప్రదానంగా మారాయి.ఇది ఇలా ఉంటే గ్రామ స్థాయి అధికారి చేసిన తప్పులను సరిచేయాల్సిన మండల అధికారి వాటిని కప్పిపుచ్చడం దారుమని సంభందిత భాదితులు మండల అధి కారుల తీరుపై మండిపడుతున్నారు.

**భాధితులు ఏమంటున్నారు అంటే..**

తమ భూములను స్థానిక వీఆర్ ఓ, తహసీల్దార్ నేతకు అప్పగించారు. అడిగితే ఒకరిపైన ఒకరు చెప్పుకుని, పక్కదారి పట్టిన తమ భూములను మార్చేందుకు ఉన్న సమయాన్ని వృదా చేస్తున్నారు. ప్రణాళిక ప్రకారమే ఇది మొత్తం జరుగుతుంది. ప్రశ్నిస్తే వెల్లి ఆర్డీఓ దగ్గర తేల్చుకోవాలని చెబుతున్నారు. తమకు జరిగిన అన్యాయం పట్ల జిల్లా కలెక్టర్ మరియూ ఆర్డీఓలు విచారణ జరపాలి. తమ భూములను అడ్డగోలుగా నేతలకు అప్పగించిన అధికారులపై చర్యలు తీసుకుని, తమ భూములను తమ కు అప్పగించాలి అని భాదిత రైతులు కోరుతున్నారు.

## కాపుగున్నేరి పిఎసిఎస్ చైర్మన్ ప్రమాణస్వీకారం

### - రైతుల అభ్యున్నతికి కట్టుబడి ఉండాలి : ఎమ్మెల్యే బొజ్జల సూచన



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :

కాపుగున్నేరి పిఎసిఎస్ చైర్మన్ బత్తి రెడ్డి, సభ్యులు రవీంద్రర్, నాగరాజు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి,భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల మాట్లాడుతూ రైతులకు ఉపయోగపడే ప్రతి పనిని చైర్మన్, సభ్యులు ముందుండి చేయాలని సూచించారు. కాపుగున్నేరి పిఎసిఎస్ రైతుల అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం చైర్మన్ బత్తి రెడ్డి, సభ్యులు రవీంద్రర్, నాగరాజు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డిని ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు.

## ముస్లిం మైనారిటీ ఆత్మీయ సదస్సు లో పాల్గొన్న సత్యవేడు నియోజవర్గ వైఎస్ఆర్సిపి ముస్లిం మైనారిటీ సోదరులు



ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు ఆర్సీ ఇంచార్జి

ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని ముస్లిం మైనారిటీ ఆత్మీయ సదస్సులో సత్యవేడు నియోజవర్గ వైఎస్ఆర్సిపి ముస్లిం మైనారిటీ సోదరులు పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భువన కరుణాకర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి ముస్లిం మైనారిటీ స్టేట్ ప్రెసిడెంట్ వి ఖాదర్ భాషా, తిరుపతి సమన్వయకర్త అభినయ రెడ్డి, సత్యవేడు నియోజకవర్గం సమన్వయకర్త నూకతోటి రాజేష్, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, వైయస్సార్ పార్టీ సెక్రటరీ షేక్ సిరాజ్ భాషా, తిరుపతి జిల్లా జోనల్ ఇంచార్జ్ షఫీ అహ్మద్ ఖాదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైయస్సార్సీపి రాష్ట్ర ముస్లిం మైనారిటీ సభ్యుడు షేక్ అబ్దుల్ మాట్లాడుతూ మైనారిటీ సోదరులందరు ఒక్కతాటి పై నిలబడి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. వైసిపి ప్రభుతం వలన మైనారిటీ సోదరులందరు చాలా అభివృద్ధి చెందడం జరిగినదన్నారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని మైనారిటీ సోదరులు మత పెద్దలు పాల్గొన్నారు.

# శ్రీవారిపై అసత్య ప్రచారాలు చేయొద్దు...

### - భూమన కరుణాకర్ రెడ్డి వ్యాఖ్యలపై దివాకర్ రెడ్డి ఫైర్



ప్రజాభూమి - తిరుపతి :

టిటిడి మాజీ చైర్మన్ భువన కరుణాకర్ రెడ్డి రోజురోజుకు దిగజారిపోతూ తిరుమల పట్ల, శ్రీవారి పవిత్రత పట్ల నీచంగా మాట్లాడడం హేయమైన చర్య అని తుడా చైర్మన్, టిటిడి ఎక్స్ అఫీషియల్ బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు. తిరుమల చైర్మన్ క్యాంపు కార్యాలయంలో ఇతర బోర్డు సభ్యులతో కలిసి మీడియాతో మాట్లాడిన దివాకర్ రెడ్డి, శ్రీ మహావిష్ణు విగ్రహానికి, శనేశ్వరుని విగ్రహానికి తేడా తెలియకుండా టిటిడి చైర్మన్‌గా రెండు పర్యాయాలు ఎలా పని చేశారో అర్థం కావడంలేదు అంటూ భూమున కరుణాకర్ రెడ్డిని నిలదీశారు. తన ఉనికికోసం, మీడియాలో కనిపించాలన్న ఆత్రంతో శ్రీవారిపైన అసత్య ప్రచారాలు చేస్తున్నారు. ప్రపంచం మొత్తం తిరుమల వైపు చూస్తూ ఉండగా కనీస అవగాహన లేకుండా ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దారుణం అని మండిపడ్డారు. మా పాలక మండలి ఏర్పడ్డాక దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులు ప్రశాంత వాతావరణంలో స్వామివారిని దర్శించుకుని, నాణ్యమైన ప్రసాదాలు స్వీకరించి సంతోషంగా తిరుగు ప్రయాణం అవుతున్నారు. ఇది ఓర్వలేని కరుణాకర్ రెడ్డి బురదజల్లే ప్రయత్నం మాత్రమే అని ఆరోపించారు. శ్రీవారిపైన అసత్య ప్రచారాలు చేస్తే చూస్తూ ఊరుకోము అని స్పష్టం చేశారు.

## నారావారిపల్లి గ్రామంలో ఫుడ్ బాస్కెట్ కార్యక్రమం డిపిఎం షణ్ముగం..!



ప్రజాభూమిప్రతినిధి - చంద్రగిరి

నారావారిపల్లి హాస్పిటల్‌లో మంగళవారం ఫుడ్ బాస్కెట్ సమావేశ%శీ% నిర్వహించారు. ఈ సమావేశానికి డిపిఎం షణ్ముగం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మన ఆరోగ్యం కాపాడుకోవాలంటే మరియు భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలంటే ప్రకృతి వ్యవసాయం(నేచురల్ ఫార్మింగ్) తప్పనిసరి అని అన్నారు. ఎక్కడి నుంచో కాకుండా మన గ్రామాల్లోనే ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పండించిన ధాన్యాలు, పప్పులు, మిల్లెట్స్ అందుబాటులో ఉన్నాయని, వాటిని కేడర్స్ ద్వారా సేకరించి ప్రజలకు అందజేయాలని సూచించారు. ప్రతి ఇంటికి ఎన్ ఎఫ్ఉత్పత్తులు చేరాలి, ప్రతి వ్యక్తి ఎన్ ఎఫ్ ఉత్పత్తులు వినియోగించాలి అన్నదే మన లక్ష్యం కావాలని చెప్పారు. అలాగే హెల్త్ అండ్ న్యూట్రిషన్ పరంగా ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు ఎంతో మేలుచేస్తాయని, ఇవి ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా, రానున్న కాలంలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని వివరించారు. అనంతరంఅదనపు డిపిఎం పట్టాభి రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తూ, ప్రతి ఒక్కరూ ఎన్ ఎఫ్ ఉత్పత్తులు వినియోగించాలని సూచిస్తున్నారని గుర్తుచేశారు. నారావారిపల్లి వంటి గ్రామాలు ఈ విషయంలో ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఫుడ్ బాస్కెట్ రూపంలో ప్రజలకు ఎన్ ఎఫ్ ఉత్పత్తులుఅందించబడు తున్నాయంటే, ఇది గ్రామస్థుల ఆరోగ్యానికి ఒక సరికొత్త దిశ అనిఅన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా, ఫుడ్ బాస్కెట్‌లలో పలు రకాల శిరిధాన్యాలు (మిల్లెట్స్), పప్పులు, ధాన్యాలు ఉంచి ప్రజలకు పంపిణీ చేశారు. ఇది గ్రామ ప్రజలకు ఆరోగ్యకరమైన జీవనానికి ప్రకృతి ఉత్పత్తులు అవసరమనే విషయాన్ని ఈ సందర్భంలో అందరూ అంగీకరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎఫ్ ఎం టి శ్రీదేవి,మహిళా సంఘాలు, యువత, రైతులు, ఆర్ వై ఎస్ ఎస్ సిబ్బంది పాల్గొని ఫుడ్ బాస్కెట్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మనసును జయించేవాడే మాధవుడు

### - గురువులే మాధవుల ప్రతిరూపమని యోగిని చంద్రకాళి ప్రసాద మాతాజీ ఉపన్యాసం



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :

శుక బ్రహ్మ ఆశ్రమం ఆధ్వర్యంలో శ్రీకాళహస్తిలో నిర్వహించిన ఆధ్యాత్మిక ప్రవచనాల చివరి రోజు మంగళవారం కాశీ వన క్షేత్రం పీఠాధిపతి యోగిని చంద్రకాళి ప్రసాద మాతాజీ అనఘ బాషణం చేశారు. ఈ సందర్భంగా మాతాజీ మాట్లాడుతూ, గురువు దైవంతో సమానమని, గురు సారధ్యంలో సాధన చేస్తూ ఆధ్యాత్మిక చింతనతో సన్మార్గంలో సాగితేనే మోక్షమార్గాన్ని పొందవచ్చని సూచించారు మనసుకు దాసుడే మానవుడు, మనసును జయించేవాడే మాధవుడు. మనస్సును జయించిన మహాత్ములే గురువులు, గురువులే మాధవుల ప్రతిరూపం అని మాతాజీ స్పష్టం చేశారు. గురువు ఎడల భక్తి భయంతో ఉండి, భక్తి యోగం సాధన ద్వారా ముక్తి యోగం పొందాలని పిలుపునిచ్చారు. ప్రవచనాల ముగింపులో శుక బ్రహ్మ ఆశ్రమ పీఠాధిపతి విద్యాస్వరూపానందగిరి స్వామి, మాతాజీని ఘనంగా సత్కరించారు. అలాగే శ్రీకాళహస్తి దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు మాతాజీకి జ్ఞాపిక బహూకరించి ఆశీస్సులు పొందారు. పలువురు భక్తులు కూడా మాతాజీని సత్కరించి దీవెనలు పొందారు.

## తుడా చైర్మెన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డినీ అభినందించిన రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్



ప్రజాభూమిప్రతినిధి - తిరుపతినగరం

తిరుపతి తుడా చైర్మెన్ టిటిడి బోర్డు ఎక్స్ అఫిషియో సభ్యులు డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి సేవలను గుర్తించి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రత్యేక అభినందనలు తెలుపుతూ శాలువాతో సత్కరించారు. రెండు రోజులు తిరుపతి కేంద్రంగా జరిగిన జాతీయ మహిళా సాధికారత సదస్సుకు విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ను తిరుపతి తుడా చైర్మెన్ టిటిడి బోర్డు సభ్యులు డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఘన స్వాగతం పలుకుతూ ఘనంగా సన్మానించారు. వారి వెంట ఉండి జాతీయ మహిళా సాధికారత సదస్సు విజయవంతం చేయడమే కాకుండా మహిళా ప్రజా ప్రతినిధులను గౌరవించి ప్రతి ఒక్కరినీ పేరుపేరునా ఆప్యాయంగా పలకరించి వారికి సకల సౌకర్యాలు కల్పించారని వారు చేస్తున్న సేవలను వారిపై గల ప్రజాదరణ గొప్పదని వారు నిరంతరం ప్రజల కోసం ప్రగతి కోసం పనిచేసిన చేస్తున్న ఏకైక నాయకుడుగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నాయకుడని కొనియాడుతూ అభినందనల వర్షం కురిపించారు. లోక్సభ స్పీకర్ ఓం బిర్లా అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజులు సైతం తిరుపతి తుడా చైర్మెన్ టిటిడి బోర్డు సభ్యులు డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డిని అభినదించారు. దేశ వ్యాప్తంగా వచ్చిన మహిళా ప్రజా ప్రతినిధులు తుడా చైర్మెన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డినీ సోదర సమానులని వారితో కలిసి పోటోలు తీసుకొని వారి ఆదిత్యం ఆహ్వానానికి మురిసిపోయి అభినందనల వర్షం కురిపించారు. తిరుపతి కేంద్రంగా రెండు రోజుల పాటు జరిగిన జాతీయ మహిళా సాధికారత సదస్సుకు వచ్చిన అతిరధ మహారధులకు తిరుపతి తుడా తరుపున టిటిడి బోర్డు తరపున ప్రత్యేక చర్యలు చేపట్టారు ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుతూ హృదయపూర్వక స్వాగత సుమాంజులులు తెలిపారు.

**రాష్ట్ర గవర్నర్‌తో కలసి శ్రీవారి సేవలో పాల్గొన్న తుడా చైర్మన్**

రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ మంగళవారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయం వద్ద టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు , టిటిడి ఈఓ అనిల్ కుమార్ సింగల్ , అదనపు ఈఓ వెంకయ్య చౌదరి , తుడా చైర్మెన్, టీటీడీ బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లను చేశారు.. దర్శనానంతరం స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

## చలో తిరుపతి సభలో పాల్గొన్న శ్రీకాళహస్తి మైనారిటీ నేతలు...

### - మైనారిటీల అభ్యున్నతి కోసం మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పిలుపు



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ముస్లిం మైనారిటీల అభ్యున్నతి కోసం జరుగుతున్న చలో తిరుపతి సభకు శ్రీకాళహస్తి నియోజకవర్గ మైనారిటీ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా హాజరయ్యారు. ఈ సభ బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు విస్తృతంగా హాజరైన నేతలు శ్రీకాళహస్తి నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు పఠాన్ ఫరీద్, తిరుపతి జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు షేక్ జూమ్లేష, మాజీ కౌన్సిలర్ షేక్ మహబూబ్ బాషా, సయ్యద్ ఆరీఫ్, షేక్ గౌస్ బాషా, షేక్ అస్లం, షేక్ షరీఫ్, ఎం.డి. ఫిరోజ్, షేక్ సాదిక్, షేక్ యాకుబ్ తదితరులు పాల్గొనారు

# ప్రజాభూమి

తూర్పుగోదావరి 12

బుధవారం , 17 సెప్టెంబర్, 2025


## మంత్రి సుభాష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ రాహుల్ మీనా



ప్రజాభూమి,రామచంద్రపురం

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ను డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా నూతన ఎస్పీ రాహుల్ మీనా మంగళవారం సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు పరస్పరం అభినందనలు తెలియ జేసుకున్నారు. తొలుత ఎస్పీ రాహుల్ మీనా మంత్రికి పూల మొక్కను అందించగా ప్రతిస్పందనగా మంత్రి సుభాష్ ఎస్పీ ను దుస్సాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని శాంతి భద్రతలు, ఇతర అంశాలపై తీసుకోవాల్సిన చర్యలపై ఇరువురు కొద్దిసేపు చర్చించారు.

## మహిళల కిక్ బాక్సింగ్ విజేతలకు స్వర్ణ పథకాలు

ప్రజాభూమి,రామచంద్రపురం




విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీలోని బాక్సింగ్ హాల్లో ఈనెల 14 వ తేదీన జరిగిన ఖేలో ఇండియా కిక్ బాక్సింగ్ పోటీల్లో రామచంద్ర పురానికి చెందిన కారుమూరి లేఖ నిహారిక కిక్ లైట్,పాయింట్ ఫైట్, క్రియేటివ్ ఫామ్ వెపన్, విభాగాలలో మూడు స్వర్ణ పథకాలను ,డి. హేమన్య క్రియేటివ్ ఫామ్ విభాగంలో స్వర్ణ పథకాన్ని పాయింట్ ఫైట్ విభాగంలో రజత పథకాన్ని సాధించారు. వీరికి విశాఖపట్నం వెస్ట్ ఎమ్మెల్యే పి.వీ గణబాబు చేతుల మీదుగా పథకాలను విజేతలకు అందజేశారు. ఈ పోటీలను స్టేట్ కిక్ బాక్సింగ్ ప్రెసిడెంట్ జి. ఆనందబాలు నిర్వహించగా విశాఖ ప్రెసిడెంట్ జోగారావు సెక్రటరీ సి. హెచ్.సంతోష్ కుమార్ రాజమండ్రి కిక్ బాక్సింగ్ సెక్రటరీ ఎన్. గిరి వెంకటరమణ ఈ పోటీలకు రెఫరీలు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి నట్లు కోనసీమ జిల్లా కిక్ బాక్సింగ్ ప్రెసిడెంట్ బల్లిపాటి కెంపురత్నం కోచ్ యండమూరి అంజనీ కుమార్ తెలిపారు.

## నేత్రదానంతో ఆదర్శంగా నిలిచిన మృతురాలు కుటుంబం

ప్రజాభూమి,రామచంద్రపురం



రామచంద్రపురం మండలం తాడిపల్లికి చెందిన మాధవరపు మంగయ్యమ్మ(65) సోమవారం రాత్రి 12 గంటలకు హఠాన్మరణం చెందారు. తెలుగుదేశం పార్టీ నాయకుడు మాధవరపు ఆదినారాయణ భార్య మంగయ్యమ్మ మరణంతో గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో ఆయన కుటుంబం తీసుకున్న ఆదర్శనీయమైన నిర్ణయం ఇద్దరు అందుల జీవితాల్లో వెలుగులు నింపింది. మరణించిన మంగయ్యమ్మ నేత్రాలను మంగళవారం బాదం బాలకృష్ణ ఐ బ్యాంక్ కు దానం చేయడానికి ఆమె కుమారుడు మాధవరపు శ్రీరామమూర్తి, కుమార్తె కొర్ల శేషారత్నం ముందుకు వచ్చారు. కుటుంబ సభ్యురాలిని కోల్పోయిన దుఃఖంలో కూడా నేత్రదానం చేయడం ద్వారా అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఈ నిర్ణయంతో పలువురికి ఆదర్శంగా నిలిచిన ఆ కుటుంబాన్ని గ్రామస్తులు ఈసందర్భంగా అభినందించారు.

## నేటి నుంచి స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ గ్రామసభలు




**గొల్లపాలెం మెడికల్ ఆఫీసర్ సౌజన్య.**

ప్రజాభూమి,కాజులూరు.

ఈనెల 17 తేదీ నుండి వచ్చేనెల 02. తేదీ వరూ గొల్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల గ్రామాల్లో ఆరోగ్యాకరమైన మహిళలు బలమైన కుటుంబాల కోసం శిబిరలు ఏర్పాటు చేసి వైద్యసేవలు అందించనున్నట్లు కార్యక్రమం గొల్లపాలెం పిహెచ్ సి మెడికల్ ఆఫీసర్ ఎన్. సౌజన్య తెలియజేశారు. ఈమేలకు ఆమె మంగళవారం పిహెచ్ సి లో ఈవిషయాన్ని స్థానిక విలేఖర్లకుతెలిపారు. ఈసంర్భంగా డాక్టర్ సౌజన్య మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గొల్లపాలెం పరిధిలోని అన్ని హెచ్ డబ్ల్యు సి గ్రామాల్లో వైద్య శిబిరలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేసారు ఈకార్యక్రమంలో మొదటిరోజు బుదవారం కాజులూరు మండలం ఆర్యావటం సచివాలయం నందు జరుగుతుందని ఈ వైద్య శిబిరంలలో ఎన్ సి డి స్క్రీనింగ్ కేన్సర్ స్క్రీనింగ్, ఎమ్ సి హెచ్ సేవలు ఇమ్యూనిజషన్, అనేమియా స్క్రీనింగ్, దీంతోపాటు మెన్స్ట్రుయల్ పోషణ అవగాహన, కార్యక్రమంలో టి.బి స్క్రీనింగ్రక్తదానం అవగాహ తదితరు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈఅవకాశాన్ని ప్రజలు మహిళలు ఉపయోగిచుకోవాలని సౌజన్య కోరారు.

## ద్రాక్షారామంలో బిజెపి సేవా పక్వాడ్



**ప్రజా భూమి, రామచంద్రపురం.**

రామచంద్రపురం మండలం ద్రాక్షారామ గ్రామంలో మండల బిజెపి అధ్యక్షులు ఆకేటి శ్రీకృష్ణ ఆధ్వర్యంలో హసన్ బాద సర్పంచ్, మండల బిజెపి సేవా పక్వాడ కన్వీనర్ నాగిరెడ్డి సతీష్ రావు, కో కన్వీనర్ ఇంధన సత్యనారాయణ,జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు వాడ్రేవు వెంకటరావు తదితర బిజెపి నాయకులు ద్రాక్షారామ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ విద్యార్థులక బుదవారం ప్రధాని మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న సేవా పక్వాడ కార్యక్రమాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బిజెపి మండల సేవా పక్వాడ కన్వీనర్ నాగిరెడ్డి సతీష్ రావు మాట్లాడుతూ మోడీ జన్మదిన వేడుకలు వారి ఆదేశానుసారం సేవా కార్యక్రమాల ద్వారా రామచంద్రపురం రూరల్ గ్రామాలలోనిర్వహించనున్నామని, కావున ప్రతీ ఒక్కరూ స్వచ్ఛత అభియాన్, మొక్కలు నాటడం,ప్లాస్టిక్ వాడకం నివారించడం, పర్యావరణ పరిరక్షణ,రక్తదానం,ఆరోగ్యం శిబిరాలాలో పాల్గొనడం వంటి సేవా కార్యక్రమాలలో పాల్గొని తద్వారా మోడీకి దేశానికి మద్దతుగా నిలవాలని కోరారు. ప్రతీ గ్రామంలోనూ మోడీ కూటమి ప్రభుత్వం "స్వస్థ్ నారీ సశక్త్ పరివార్" ఆరోగ్యకరమైన మహిళలు బలమైన కుటుంబాలు పేరుతో ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తుందని కాబట్టి ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు నన్నయలో డా.రెడ్డీస్ రిక్రూట్మెంట్ డ్రైవ్: వి సి ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ

ప్రజా భూమి ప్రతినిధి రాజానగరం



2024-25 విద్యా సంవత్సరంలో బి.ఎస్సీ/ఎం.ఎస్సీ లలో కెమిస్ట్రీ లేదా బయోటెక్నాలజీ చేసిన విద్యార్థులకు ఆదికవి నన్నయ యూనివర్సిటీలో నేడు (17వ తేదీన) డా.రెడ్డీస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ తెలిపారు. మంగళవారం దీనికి సంబంధించిన వివరాలు ఆమె తెలియజేస్తూ డా.రెడ్డీస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ జరుగుతుందని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలోని అర్హత గల విద్యార్థులంతా దీనిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. 2024-25 విద్యా సంవత్సరంలో బి.ఎస్సీ/ఎం.ఎస్సీ లలో కెమిస్ట్రీ లేదా బయోటెక్నాలజీ పూర్తి చేసి, 10వ తరగతి నుండి పీజీ వరకు 60శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు అర్హులన్నారు. బిఎస్సీ వారికి వార్షిక వేతనం 2.10 లక్షలు, ఎ.ఎస్సీ వారికి 2.60 లక్షలు వేతనం ఇస్తారని తెలిపారు. అలాగే ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు అవకాశం కల్పిస్తారని అన్నారు. రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారని చెప్పారు. అర్హత, ఆసక్తి ఉన్న విద్యార్థులు యూనివర్సిటీ ప్లేస్మెంట్ ఆఫీసర్ ఆచార్య బి. జగన్మోహన్ రెడ్డి ని సంప్రదించాలని తెలియజేశారు.

## విద్యార్థుల సౌకర్యార్థం బస్సు సమయాల్లో మార్పులు చేయండి

### అవసరమైతే బస్సుల సంఖ్య పెంచండ ఆర్టీసీ అధికారులకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు సూచన

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




దూర ప్రాంతాల నుంచి నగరంలోని వివిధ కళాశాలలకు వచ్చే విద్యార్థుల సౌకర్యం కోసం ఆయా రూట్లలో వచ్చే బస్సుల సమయాల్లో మార్పులు చేయాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆర్టీసీ అధికారులకు మంగళవారం సూచించారు. ఇటీవల ఒక కార్యక్రమానికి వెళ్లిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మార్గం మధ్యలో ఆగిన ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న విద్యార్థినులకు ఉచిత బస్సు సౌకర్యం ఎలా ఉందని అడిగి తెలుసుకునే ప్రయత్నం చేశారు. అయితే విద్యార్థినులు సమయానికి బస్సులు అందుబాటులోకి రాకపోవడం వల్ల వారు పడుతున్న ఇబ్బందులను ఆయనకు వివరించారు. ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకున్న ఆయన మంగళవారం సాయంత్రం కళాశాల నుంచి రాజమహేంద్రవరం చుట్టు పక్కల గ్రామాల్లోని వారి గమ్యాలకు చేరుకునే విద్యార్థులను వద్దకు ఆర్టీసీ డిపో మేనేజర్ అలాగే ఇతర అధికారులతో కలిసి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సీతానగరం, గోకవరం తదితర చుట్టు పక్కల నుంచి వచ్చే విద్యార్థినులు ఉదయం, సాయంత్రం బస్సు సమయాలను ఒక అర్ధగంట మార్పులు చేయాలని కోరారు. వారి అభ్యర్థనపై స్పందించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ రిమోట్ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు ఎక్కువగా ఉన్న రూట్లలో రోడ్లు సక్రమంగా లేని కారణంగా సమయాల్లో మార్పు చేసి ఒక అర్ధగంట ముందుగా నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. అవకాశాన్ని బట్టి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా స్టూడెంట్స్ స్పెషల్ బస్సులను ప్రవేశపెట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

## కోర్టు కాంప్లెక్స్‌లో ఎండిన చెట్ల తొలగింపు కోసం బహిరంగ వేలం

### కోర్టు సముదాయాలలో శానిటరీ నాప్‌కిన్ డిస్పెన్సర్లు అండ్ ఇన్సినరేటర్ల సంస్థాపన

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




రాజమహేంద్రవరంలోని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ కోర్ట్ కాంప్లెక్స్ ఆవరణలో ఉన్న రెండు ఎండిన వేప చెట్లను తొలగించేందుకు హైకోర్టు ఇచ్చిన అనుమతి మేరకు, సెప్టెంబర్ 25 తేదీ సాయంత్రం 4.30 గంటలకు బహిరంగ వేలం నిర్వహించబడుతుందన్నారు. ఆసక్తి గల వారు చెట్లను పరిశీలించి ధృవీకరించేందుకు కార్యాలయ పనివేళల్లో ఏ పని దినమైనా రాజమహేంద్రవరం ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ కోర్టు కార్యాలయాన్ని సందర్శించవచ్చుని తెలిపారు. వేలానికి సంబంధించిన నిబంధనలు మరియు షరతులు లోబడి నిర్వహించడం జరుగుతుందనీ జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత తెలియ చేయడం జరిగింది. సుప్రీంకోర్టు మరియు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాల మేరకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని 15 కోర్టు సముదాయాల కేంద్రాలలో మహిళలు, వికలాంగులు (పి డబ్ల్యూ డి) మరియు లింగమార్పిడి వ్యక్తుల కోసం వాష్‌రూమ్‌లలో శానిటరీ నాప్‌కిన్ యంత్రాలు (డిస్పెన్సర్‌లు) మరియు వాడిన నాప్‌కిన్‌లను ధ్వంసం చేసే పరికరాలు (ఇన్సినరేటర్‌లు) ఏర్పాటు, నిర్వహణ చేయవలసిఉన్నది. ఇందుకు అవసరమైన 119 యూనిట్ల సరఫరా, సంస్థాపన కోసం అనుభవజ్ఞులైన ఏజెన్సీల నుండి కొటేషన్లు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. సీల్డ్ కవర్ లో సెప్టెంబర్ 30 లోగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి, తూర్పు గోదావరి జిల్లా, రాజమహేంద్రవరం వారికి అందచేయవలసి ఉంటుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత తెలిపారు. సీల్డ్ కవర్ పై సంబంధించిన అంశాల వివరాలు నిర్దిష్టంగా పేర్కొనడం జరగాలన్నారు. ఎటువంటి ముందస్తు నోటీస్ లేకుండా ఈ టెండర్లు రద్దు చేసే, మార్పులు చేర్పులు చేసే అవకాశం తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి వారికి గలదు.

## ట్రాక్టర్ కిందపడి వ్యక్తికి గాయాలు



ప్రజా భూమి ముద్దనూరు

మండల పరిధిలోని మాదన్న గారి పల్లె లోట్రాక్టర్ కిందపడి వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే కాపాడు మండలం అన్నవరం గ్రామానికి చెందిన డ్రైవర్ గంగయ్య సోంపల్లి నుండిఎరువు లోడుతో ట్రాక్టర్ తోలుకొని వెళ్తుండగా మాదన్న గారి పల్లె సమీపములకు రాగానే ట్రాక్టర్ అదుపుతప్పడంతో ట్రాక్టర్ కిందపడి ఒక కాలు విరగడంతో సమీపంలో ఉన్న వ్యక్తులు గమనించి 108 కు ఫోన్ చేయగా హుటాయుటన సంఘటనా స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది ఈఎంటి శ్రీనివాసులు, పైలట్ సుబ్రహ్మణ్యం ప్రథమ చికిత్స చేస్తూ ప్రొద్దుటూరు ప్రభుత్వాస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

## శాశ్వత లోక్ అదాలత్ ద్వారా ప్రజా ఉపయోగ సేవలు ద్వారా విద్యుత్ సరఫరా, త్రాగునీరు సరఫరా, పారిశుద్ధ్యం సమస్యలు పరిష్కరించుకోవచ్చు

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్ లక్ష్మి



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నందు "శాశ్వత లోక్ అదాలత్ %-% ప్రజా ఉపయోగ సేవలు " (పెర్మనెంట్ లోక్ అదాలత్ ఫర్ పబ్లిక్ యూటీలిటీ సర్వీసెస్ ) పి ఎల్ ఏ పి యు ఎస్ ఉన్నత స్థాయి సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు సంబంధించిన వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేటు సంస్థల అధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్. శ్రీ లక్ష్మి మాట్లాడుతూ , విద్యుత్ సరఫరా, త్రాగు నీటి సరఫరా, పారిశుధ్య, వైద్య, తపాలా, టెలిఫోన్, బ్యాంకింగ్ వంటి సేవలకు సంబంధించిన సమస్యలను పి ఎల్ ఏ వి యు ఎస్ నందు పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ తరహా వివాదాలలో కోర్టు ఫీజు లేకుండా రాజీ మార్గం ద్వారా సత్వర పరిష్కారం పొందవచ్చని ఆమె అన్నారు. సంబంధిత సంస్థల వారు ఈ విధమైన వివాదాలను ' ప్లాపస్' ద్వారా దాదాపు కోటి రూపాయల వరకు పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఉమ్మడి జిల్లాకు సంబంధించిన వివాదాలన్ని రాజమహేంద్రవరంలోని తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయస్థానంలో ఉన్న 'ప్లాపస్' లో పరిష్కరింపబడతాయని తెలిపారు.

## పళ్ళాలమ్మ వారి దేవస్థానం ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకార కార్యక్రమం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న యువనాయకుడు బండారు సంజీవ్



ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.

కొత్తపేట - కొత్తపేట మండలం వానపల్లి గ్రామంలో గల శ్రీ పళ్ళాలమ్మ వారి దేవస్థానం ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారం కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కొత్తపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువనాయకులు ఎమ్మెల్యే తనయుడు బండారు సంజీవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోనే ప్రసిద్ధి గాంచిన వానపల్లి శ్రీ పల్లాలమ్మ వారి దేవస్థానంకు నూతనంగా నియమితులైన ధర్మకర్తల మండల సభ్యులు దేవాలయాల అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పించడానికి చురుకుగా పనిచేయాలని సూచించారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ మద్దింశెట్టి ఆదినారాయణ, ధర్మకర్తల మండలి సభ్యులకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

## నేటి నుండి(17) క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్

ప్రజా భూమి ప్రతినిధి రాజానగరం



ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు 17వ తేదీ నుండి 19వ తేదీ వరకు క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ ను నిర్వహిస్తున్నామని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ తెలిపారు. మంగళవారం దీనికి సంబంధించిన బ్రోచర్ ను వీసీ ఆవిష్కరించి వివరాలు తెలియజేశారు. పి.ఎం.ఉషా సహకారంతో యూనివర్సిటీలోని ఇ.సి.ఇ. ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ఎస్.డి.వి.వి.ఎల్ సంస్థ వారు క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ అందిస్తారని అన్నారు. మాస్టర్ ఆప్టిట్యూడ్, ఇంటర్వ్యూలు, టెక్నికల్ స్కిల్స్, కెరీర్ గైడెన్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఇండస్ట్రీ కి అనువుగా సిద్ధం చేయడం వంటి అంశాలపై శిక్షణ అందిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ప్లేస్మెంట్ సెల్ అండ్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో ప్లేస్మెంట్ ఆఫీసర్ ఆచార్య బి.జగన్మోహన్ రెడ్డి నిర్వహిస్తారని తెలిపారు. విభాగ అధ్యాపకులు పాల్గొన్నారు.

## నృత్య కళారత్న అవార్డును కైవసం చేసుకున్న డాన్స్ మాస్టర్ బాబు బాలాజీ



ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి

అనంతపురంలోని లలిత కళాపరిషత్ లో రంగస్థలం సకల వృత్తి కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన శ్రీ లలిత నాట్య కళా నికేతన్ వ్యవస్థాపకులు, డాన్స్ మాస్టర్ బాబు బాలాజీ చేస్తున్న కూచిపూడి విభాగంలో ఎన్నో సేవలను చేశారు. ఈ సందర్భంగా బాబు బాలాజీ వారి చేస్తున్న సేవలను పురస్కరించుకొని కార్యనిర్వాహకులు పెద్ద ప్రోగు ఆనంద్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ అధినేత నాగేంద్ర గౌడ్ చేతుల మీదుగా నృత్య కళా రత్న అవార్డుతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం బాబు బాలాజీ మాట్లాడుతూ, నాట్యం అనేది నాకు దేవుడు ఇచ్చిన వరము అని తెలిపారు. ఆ నాట్యాన్ని పదిమందికి నేర్పించడం,నాకు తృప్తి,సంతోషాన్ని ఇస్తోందని తెలిపారు. నన్ను ఈ పరంగా అవార్డుతో సన్మానించడం మరుపురాని రోజు అని వారు తెలిపారు.

## ఆకట్టుకున్న మానస నృత్య కళాకేంద్రం ప్రదర్శన

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి

అనంతపురం పట్టణంలోని లలిత కళా పరిషత్ వేదిక నందు జానపద మహా బృంద నృత్యం ఉద్యమంలో శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన మానస నృత్య కళా కేంద్రం వారి శిష్య బృందం ప్రదర్శించిన నాట్యం అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా గురువు మానస మాట్లాడుతూ, దాదాపుగా 2000 మంది శిష్య బృందంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ధర్మవరం పట్టణం కి చెందినటువంటి మానస నృత్య కళాకేంద్రం వారి శిష్య బృందం మరియు చందు డాన్స్ అకాడమీ వారి శిష్య బృందం పాల్గొనడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ వారు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ వారు,మిరాకిల్ బుక్ ఆఫ్ రికార్డ్ వారు విచ్చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం నందు నృత్యం చేసినటువంటి చిన్నారులు అందరికీ కూడా తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్,వండర్ బుక్ ఆఫ్ రికార్డ్, మిరాకిల్ బుక్ ఆఫ్ రికార్డ్ మరియు రంగస్థల సకలవృత్తి కళాకారుల సంక్షేమ సంఘం వారి సర్టిఫికెట్ అందజేయడం జరిగిందన్నారు. అలాగే గురువు ఆర్.మానస, చందు కు అతిధుల చేతుల మీదుగా సత్కరించటం జరిగినది అని తెలిపారు. ఈ కార్యక్రమం నందు మన ధర్మవరం పట్టణానికి చెందినటువంటి వారు మొత్తం 25 మంది చిన్నారులు పాల్గొనడం జరిగిందన్నారు. ఇటువంటి కార్యక్రమంలో మేము పాల్గొనడం ఎంతో సంతోషాన్ని తృప్తిని ఇచ్చిందని తెలిపారు.




Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh.and Published from H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. Editor : K.PURUSHOTHAMA KUMAR.RNI NO:APTEL/2023/90641, Cell :9110780469/ 9502116677